మానస్ గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

22-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 50, పేజీలు : 12 వెల : 6.50


## థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుపై ఒడిశా, బెంగాల్ సిఎంల భేటీ

5లో

## పార్లమెంటు ఉభయసభల్లో వాయిదాల పర్వం

## ఉగాది శుభాకాంక్షలు

శ్రీ శోభకృత్ ఉగాది పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



# 'గోరుముద్ద'లో పౌష్టికాహారం

### రాగిజావ పంపిణీని ప్రారంభించిన సిఎం జగన్

### రాష్ట్ర వ్యాప్తంగా 44,392 ఎయిడెడ్ స్కూళ్లలోని 37,63,698 లక్షల విద్యార్థులకు లబ్ధి

### ఈ కార్యక్రమానికి యేటా రూ.1824 కోట్ల వ్యయం



గోరుముద్దలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని బటన్ నొక్కి ప్రారంభిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల్లో అతి చిన్న వయస్సు నుంచి వచ్చే పలు ఆరోగ్య సమస్యలకు పౌష్టికాహారలోపమే కారణమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో రక్తహీనత, దృష్టిలోపం వంటి అంశాలపై అధ్యయనం చేసినప్పుడు వారిలో అవసరమైన పోషక విలువలు లేవని స్పష్టమైందన్నారు. తమ ప్రభుత్వం బాల్యం నుంచి విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఒక మేనమామగా విద్యార్థులకు తాను గోరుముద్ద ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నానన్నారు. పాఠశాల విద్యార్థులు పౌష్టికాహార లోపంతో బాధపడకూడదని భావించామన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం రాగి జావ అందిస్తోందన్నారు. 'జగనన్న గోరుముద్ద' పథకంలో భాగంగా రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని సీఎం జగన్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 44,392 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది. ఏటా గోరుముద్ద అనే మధ్యాహ్నం భోజనంలో రాగి జావ ఇవ్వడం వలన ప్రభుత్వంపై రూ.86 కోట్లు అదనపు భారం పడుతుంది. రాగి జావ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తం మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లుతో, పాఠశాలలవ విద్యార్థులతో మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిల్లలకు సదుపాయాలు కల్పించడం సహా మేధో వికాసం పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాగిజా సరఫరా ద్వారా వారికి పోషకాహార లోపం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం జగన్ తెలిపారు. వారంలో మూడు రోజులపాటు రాగిజావ అందిస్తామన్నారు. గోరుముద్ద పథకాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. రాగిజావ పంపిణీకోసం యేటారూ.80కోట్లు ఖర్చు ≫2

# మళ్లీ వ్యాప్తిస్తున్న కరోనా

## రికవరీలు పెరుగుతున్నా ఆగని వైరస్ ఉధృతి

**జెనీవా, మార్చి 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు ప్రజలను మరింతగా కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.26 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.20 లక్షల మంది చనిపోయారు. మరో 40,193 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 65.56 కోట్లకు పెరిగాయి. మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2.02 కోట్లమంది చనిపోయారు. మరో 6475 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లోనే కొనసాగుతున్నారు. రికవరీలు 24.29 కోట్లకుపైగా ఉంటే మరో 23.73 లక్షలమంది వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.54 కోట్లమందికి కరోనా సోకి 16.18 ≫2

# ప్రశ్నించే గొంతులను అణచకండి

## అసంతపురం సభలో బివి.రాఘవులు



మంగళవారం అనంతపురంలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిపిఎం నేత బివి.రాఘవులు

**అనంతపురం, మార్చి 21 ప్రభాతవార్త బ్యూరో:** మెజార్టీ సాంస్కృతిక వాదం దేశ సమగ్రతకు, మనుగడకు ప్రమాదకరమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పేర్కొన్నారు. సింగమనేని నారాయణ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం స్థానిక లలితకళాపరిషత్ హాలులో 'సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో సవాళ్లు-ప్రశ్నించే గొంతుకల అణచివేత' అన్న అంశంపై సింగమనేని నారాయణ స్మారక కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. కమిటీ కన్వీనర్ ఎస్ఎం బాషా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముందు సింగమనేని నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం నేత బివి.రాఘవులు ప్రసంగించారు. భారతదేశం భిన్నమైన సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమైందని తెలిపారు. ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ భారత రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకునేది ప్రజాజాతీయ వాదం అవుతుందని పేర్కొన్నారు. అయితే దేశంలో ప్రస్తుతం భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. మెజార్టీ ప్రజలసంస్కృతి, సంప్రదాయాలను అందరిపైనా రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ఇది ఆందోళనకరమైన అంశమన్నారు. ఒక మత విధా నాలకు అనుగుణంగా తక్కిన అన్ని మతాల వారు అనుసరించాలన్న విధానం సరైంది కాదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ఇదే రకంగా మతోన్మాద విధానాలను అమలు చేసేందుకు ప్రజల మధ్య విభజన తీసుకొస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలను ప్రశ్నించే, వ్యతిరేకించే వారిపై నియంత్ర ≫2

# స్కిల్ స్కాం

# బాబు జైలుకు ఖాయం

## ఒప్పందమే జరగలేదన్న సీమెన్స్: మంత్రి అమర్నాథ్



మంగళవారం మీడియాతో మాట్లాతున్న మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:** యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే ముసుగులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 371 కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారని ఇది దేశంలోనే అతిపెద్ద కుంభకోణం అని ఈ కేసులో చంద్రబాబు నాయుడు, లోకేష్ జైలుకు వెళ్లడం ఖాయమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు నైపుణ్యాభివృద్ధిని కల్పిస్తామన్న సాకు చూపి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని చంద్రబాబు తన జేబులో వేసుకున్నాడని వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాలలో పెద్దఎత్తున పరిశ్రమలు ఉన్నాయని ఆయా పరిశ్రమలలో పనిచేసే యువతకు అవసరమైన నైపుణ్యాన్ని కల్పించనున్నామని అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు మాయ మాటలు చెప్పి సీమెన్స్ అనే సంస్థతో ఒప్పందంకుదుర్చుకున్నట్టు ప్రకటించారని అన్నారు. ఇందుకోసం 6క్లస్టర్‌లను 560కోట్ల రూపాయల చొప్పున సుమారు 3,300 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని చంద్రబాబు ప్రకటించారని అమర్నాథ్ చెప్పారు. ఇందులో 10శాతం అంటే సుమారు 370 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భర్తిస్తే మిగిలిన 90శాతం మొత్తాన్ని సీమెన్స్ సంస్థ ఏర్పాటు చేస్తుందని చంద్రబాబు కేబినెట్లో ప్రకటించి ఈస్కామ్‌ని ముందుకు తీసుకెళ్లా ≫2

# అమరావతి ప్రాంతంలో ఆర్5 జోన్ ఏర్పాటు

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానిగా ఉన్న అమరావతి ప్రాంతంలో ఆర్5జోన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్‌జారీ చేసింది. మంగళగిరి మండలం పరిధిలోని కృష్ణాయపాలెం, నిడమర్రు, కురగల్లు , తుళ్ళూరు మండలంలోని మందదం, ఐనవోలు గ్రామాల పరిధిలో దాదాపు 900 ఎకరాలను ఆర్-5 జోన్ పరిధిలోకి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ఆర్-5 జోన్ ఏర్పాటుపై అక్టోబరులోనే ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ప్రభుత్వ నిర్ణయం సరికాదని, జీవోను వ్యతిరేకిస్తూ అప్పట్లో రాజధాని రైతులు కోర్టుకు వెళ్ళారు. కనీసం రైతుల అభిప్రాయాలు తీసుకోలేదని కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. కోర్టు ఆదేశాలతో అధికారులు రాజధాని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు, ప్రభుత్వ నిర్ణయాన్ని రాజధాని ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన రైతులు వ్యతిరేకించారు. రైతుల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వం ఆర్-5 జోన్ ఏర్పాటుపై గెజిట్ విడుదల చేసింది. పేద వర్గాల ఇళ్ళ కోసం భూములు కేటాయిస్తున్నట్లే గెజిట్‌లో ప్రభుత్వం స్పష్టీకరించింది.

### రాయలసీమలో మూడు

# పాలిటెక్నిక్ కళాశాలలు

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మరో మూడు పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రూ. 100 కోట్లుతో మూడు పాలిటెక్నికల్ కాలేజీలను నంద్యాలజిల్లా బేతంచెర్ల, అనంతపురం జిల్లా గుంతకల్, వైఎస్సాఆర్ కడప జిల్లా మైదుకూరులో ఏర్పాటు చేస్తారు, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, కెమికల్, మెటలర్జికల్ విభాగాల్లో డిప్లామా కోర్సుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండదన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ మరింత మెరుగుపడి విద్య పూర్తవగానే ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. మంజూరైన మూడు కాలేజీలో ఒక దాన్ని రూ.30కోట్లుతో తన నియోజకవర్గం లోని డోన్ పరిధిలోని బేతంచెర్లలో ఏర్పాటు చేస్తుండటం పట్ల సీఎం వైఎస్ జగన్‌కు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఒక ప్రకటనలో కృతజ్ఞతుల తెలిపారు. మూడు కాలేజీలను వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

### సిసోడియా బెయిలు పిటిషన్‌పై

# విచారణ వాయిదా

**హైదరాబాద్, మార్చి 21. ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు విచారణను వాయిదా వేసింది. సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సిసోడియా తంపున వాదించిన ఆయన న్యాయవాది తన క్లయింట్ ఈ కేసులో సిబిఐ, ఈడీ వర్గాలకు పూర్తి గా సహకరిసున్నారని, సిబిఐతో పాటు ఈడీ నిర్వహించిన దాడుల్లో ఇప్పటివరకు సిసోడియాకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్షాలు లభించలేదని తెలిపారు. సిసోడి ≫2









మంగళవారం న్యూఢిల్లీలో జూనియర్ ఆర్చెరీ టీమ్‌ను సన్మానిస్తున్న కేంద్రమంత్రి అర్జున్ ముండా

# మళ్లీ వ్యాప్తిస్తున్న కరోనా

≫ లక్షల మందిచనిపోయారు. మరో 7410 మందిపరిస్థితివిషమించింది. రికవరీలు 12.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.49కోట్లమందికికరోనాసోకి 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,521 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.95కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.87 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తూనే ఉన్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,184 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 లక్షలకుపైగా నమోదుకాగామరో 4,63,047 మందిపరిస్థితి మరింత విషమంగా తయారయింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి వైరస్‌సోకి 2,58,623 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నప్పటికీ మరో 4,66,976 మందిఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతుండటం గమనార్హం. ఇక 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే 1.39 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,500 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగామరో 1,26,720 మందిపరిస్థితి మరింత విషమంగా ఉన్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖ నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.

## సిసోడియా బెయిలు పిటిషన్‌పై విచారణ వాయిదా

≫ యాను ఇప్పటికే రోజుల తరబడి కస్టడీలో వుంచుకుని విచారణ జరిపారని, కస్టడీ పొడిగింపు కూడా అవసరం లేదని ఆయన వాదించారు. సిసోడియా భార్య అనారోగ్యం తో బాధపడుతున్నారని, కుమారుడు విదేశాల్లో వున్నందున ఆయనకు వెంటనే బెయిలు మంజూరు చేయాలని న్యాయవాది కోర్టును కోరారు. లిక్కర్ పాలసీలో మార్పు లు, చేర్పులు చేయడం ఒక మంత్రిగా సిసోడియా తన విధులను నిర్వహించారని, ఇందులో తప్పు పట్టాల్సిన అవసరం ఏముందని, ఈ విషయం అప్పట్లో ఢిల్లీ లెఫ్టి నంట్ గవర్నర్ సక్సేనాకు కూడా తెలుసునని న్యాయవాది తెలిపారు. దీనిపై సిబిఐ తరపున వాదించిన న్యాయవాది సిసోడియాకు బెయిలు ఇస్తే సాక్షాలు తారుమారు అయ్యే ప్రమాదం వుందని, వాటిని ధ్వంసం చేసే అవకాశాలు కూడా వున్నాయని తెలిపారు. ఈ కేసులో 60 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయాల్సి వుందని, ఇందుకు సిబిఐ కసరత్తులు చేస్తోందని, ఈ సమయంలో సిసోడియా బయటకు వస్తే విచారణ సమయంలో రాజీ పడాల్సి వుంటుందని న్యాయవాది తెలిపారు. ఈ కేసులో సి సోడియా పాత్ర కచ్చితంగా వుందని, ఇందుకు ఆయన తరచూ ఫోన్‌లను మార్చడమే సాక్షమని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న రౌస్ అవెన్యూ కోర్టు దీనిపై లిఃత పూర్వకమైన సమాధానాలు ఇవ్వాలని సిబిఐని ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను కోర్టు ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

# స్కిల్ స్కాం: బాబు జైలుకు ఖాయం

≫ రని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు. ఈ కుంభకోణంలో సింగపూర్‌కు చెందిన స్కిల్లర్ ఇన్ వెబ్ సొల్యూషన్స్ వంటి ఆరు షెల్ కంపెనీలను చూపించి 371.25 కోట్ల రూపాయలను ఆయా కంపెనీలకు చంద్రబాబునాయుడు అండ్ కో తరలించారని చెప్పారు. ఇందులో స్కిల్లర్ కంపెనీ పేర 185 కోట్ల రూపాయలు బదిలాయించారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నుంచి డబ్బులు నేరుగా ఈ కంపెనీలకు చేర్పించిన చంద్రబాబు నాయుడు దీనికి సంబంధించి లావాదేవీల వ్యవహారం చంద్రబాబు సృష్టించిన ఒక సెల్ కంపెనీ చేసిన మెసేజ్ ద్వారా వెలుగు చూసిందని దీంతో తీగలాగితే దొంగ కదలినట్టు చంద్రబాబు నాయుడు బాగోతం బట్టబయలు అయిందని ఆయన అన్నారు. ప్రభుత్వంలో ఉన్నాం కదా తమకేమీ జరగని చంద్రబాబు భావించారని కానీ దర్యాప్తు సంస్థలు బాబు వ్యవహారాన్ని ఒకటి ఒకటిగా బయటికి తీస్తున్నాయని మంత్రి అమర్నాథ్ తెలిపారు. ఈ కేసులో ఇప ్పటికే 10 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. బాబు ప్రభుత్వంలో సీమెన్స్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుందా అన్న విషయమై దర్యాప్తు సంస్థలు ఆరా తీయగా అటువంటి ఒప్పందం ఏమి తాము కుదుర్చుకోలేదని సీమెన్స్ యాజమాన్యం 2021 మార్చిలోనే లిఖిత పూర్వకంగా తెలియజేసిందని మంత్రి వివరించారు. దీనికి సంబంధించి చంద్రబాబు ప్రభుత్వంతో సీమెన్స్ సంస్థలోని ఒక అధికారి ఈ ఒప్పంద పత్రాలపై సంతకం చేసినట్లు చంద్రబాబు ప్రభుత్వం పత్రాలపై సంతకం చేసినట్టు మంత్రి అమర్నాథ్ చెప్పారు. ఏలేరు నుంచి హైటెక్ సిటీ టు అమరావతి వరకు చంద్రబాబు హస్తం ఉందని తేలిందని ఆయన అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబునాయుడు ఆ పని చేయకుండా యువతకు అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు బుక్కాడని అమర్నాథ్ అన్నారు. యువతకు ఉన్న అవకాశాలను కాలరాయటమే కాకుండా వారి భవిష్యత్తును ప్రశ్నార్ధకంగా మార్చాడని దీన్ని రాష్ట్రంలోని ప్రజలు ముఖ్యంగా యువకులు గమనించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. కాగా జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత స్కిల్ డెవలప్‌మెంట్‌లో యువతకు శిక్షణ ఇచ్చేందుకు 192 హబ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటికే 90వేల మందికి శిక్షణ ఇప్పించామని ఇందులో 72.5 శాతం మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించామని మంత్రి తెలియజేశారు. దీనిని 90శాతం వరకు తీసుకువెళ్ళడానికి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అని చెప్పారు.

**ఓటమిని సమీక్షిస్తాం** ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలను సమీక్షిస్తామని మంత్రి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. తమ ప్రభుత్వం ఈ సెక్టరును ఎందుకు మెప్పించలేక పోయిందన్న కారణాలపై కూడా చర్చిస్తామని చెప్పారు. భారత్ కెనా ్య దేశాల మధ్య పలుసార్లు క్రికెట్ మ్యాచ్ లు జరిగాయి. వీటిలో తరచూ భారత్ జట్టు విజయం సాధించింది. ఎప్పుడో ఒకసారి కెన్యా చేతిలో భారత్ ఒకసారి కెన్యా చేతిలో భారత్ ఓడిపోతే భారత్‌జట్టు బలమైనది కాదని చెప్పలేము అలాగే మరున విజయాలను తమ ఖాతాలో వేసుకుంటున్న వైసీపీ ఈ ఒక ఎన్నికల్లో ఓడినంత మాత్రాన బలహీన పడిందనుకోవడం అవివేకమని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. 2024లో జరిగే సాధారణ ఎన్నికల్లో వైయస్సార్ ఆర్సీపీ విజయఢంకా మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# 'గోరుముద్ద'లో పౌష్టికాహారం

≫ అవుతుందని, వీటిలో సత్యసాయి ట్రస్ట్ రూ.42కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రూ.44 కోట్లు భరిస్తాయని సీఎం జగన్ వివరించారు. పథకంలో భాగస్వాములవుతున్నందుకు సత్యసాయి ట్రస్టును సీఎం జగన్ అభినందించారు. మధ్యాహ్న భోజనం పథకంలో ఇప్పటికు సమూలమైన మార్పులు చేసామని తెలిపారు. జగనన్నగోరుముద్ద ద్వారా ప్రతిరోజు మెనూ మార్చి బలవర్ధకమైన, మెరుగైన రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఐరన్, కాల్షియం వంటి పోషకాల లోపాన్ని నివారించేందుకు, వారానికి మూడు రోజులు మంగళ, గురు, శని బెల్లంతో కూడిన రాగిజావను విద్యార్థులకు అందించనున్నదన్నారు. జగనన్న ప్రభుత్వం అంటే విదా ్యర్థుల భవిష్యత్తును గురించి ఆలోచిస్తుందన్నారు. ఇక మిగిలిన మూడు రోజులు గోరుముద్దలో అందించే చిక్కి ఎలాగు ఉందన్నారు. జగనన్న గోరుముద్దలో భాగంగా ఇప్పటికే వారానికి 15 వెరైటీలు, ఐదు రోజులు పాటు గుడ్డు, 3రోజుల చిక్కి, ఇకపై 3 రోజులు రాగి జావ అందిస్తామన్నారు. ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరం కావడం గమనించాలన్నారు. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్లక్ష్యం చేయడమే కాకుండా నిర్వీర్యం చేసిందన్నారు. నాసిరకం ఆహారం, ఉడికి, ఉడకని అన్నం రుచీపచీ లేని కూరలుతో మధ్యాహ్నభోజనం పథకాన్ని నీరుగార్చిందన్నారు. పిల్లలకు ఏ మాత్రం రుచించని విధంగా ప్రతి రోజూ సాంబారు అన్నంతో కూడిన ఒకే రకమైన మధ్యాహ్న భోజనం ఇచ్చేవారన్నారు. మధ్యాహ్నం బోజనం కోసం గత ప్రభుత్వం ఏడాదికి సగటున రూ.450కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కేవలం 32 లక్షల మందికి మధ్యాహ్న భోజనం పెట్టిందన్నారు. వంట సహాయకులకు గౌరవ భృతి నెలకు కేవలం రూ.1000 మాత్రమే ఇచ్చేదన్నారు. ఆయాల జీతాలు, సరుకుల బిల్లులు సైతం 8 నుంచి 9 నెలలు పెండింగ్‌లో ఉంచే వారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పరిస్థితి మారిందన్నారు. ప్రతి రోజు మెనూ మార్చి రుచికరమైన, ఆరోగ్యకరమైన., నాణ్యమైన పౌష్టిక విలువలతో కూడిన మెరుగుపర్చిన మధ్యాహ్నం భోజనం అందిస్తున్నామన్నారు. జగనన్న గోరుముద్దలో భాగంగా ఇప్పటికే వారానికి 15 వెరైటీలు, ఐదురోజులు పాటు గుడ్డు, 3 రోజుల చిక్కీ, నేటి నుండి వారంలో 3 రోజులు రాగి జావ కుడా ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఖర్చుకు దాదాపు 4 రెట్లు అధికంగా జగనన్న గోరుముద్ద కార్యక్రమం కింద మన ప్రభుత్వం ఏడాదికి రూ.1,824 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఈ విదంగా 38లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన దానికి మూడు రేట్లు అధికంగా వంట సహాయకులకు నెలకు రూ.3000 గౌరవ భృతిని, క్రమం తప్పకుండా గోరు ముద్ద బిల్లులు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అమ్మఒడి కింద రూ.19,617 కోట్లు మొత్తాన్ని వ్యయం చేసిందని తెలిపారు. అమ్మఒడి కింద తల్లులకు ఇస్తున్న రూ.15000లో రూ.1000 పాఠశాల నిర్వహణకు రూ.1000 టాయిలెట్ నిర్వహణకు తీసుకుంటున్నట్లు తెలిపారు. జీఎస్‌డీపీలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఉన్నామన్నారు. పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నామన్నారు. డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారులకే నగదు అందిస్తున్నామనా న్నరు. రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు. విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్, మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు. ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366కోట్లు పంపిణీ చేసామన్నారు. వైఎస్సా ఆర్ ప్రీప్రైమరీ(పూర్వప్రాథమిక). ప్రైమరీ (ప్రాథమిక) స్కూల్స్‌ద్వారా చిన్నతనం నుంచే విద్యార్థుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సీఎం జగన్ అన్నారు. పీపీ-1, పీపీ-2, ప్రిపరేటరీ, 1వ తరగతి, 2వ తరగతి ఫౌండేషన్ స్కూళ్ళు, స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో, దీనికి అనుకుని ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేస్తున్నారు. ఆ విధంగా ఫౌండేషన్ స్కూళ్ళను ప్రారంభిస్తున్నామన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నామన్నారు, పాఠశాలల తెరిచే నాటికి అందరికి విద్యాకానుకను అందించాలన్నారు. విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆదర్శవంతమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కమిషనర్ ప్రవీణ్ ప్రకాశ్, విద్యాశాఖకమిషనర్ ఎస్ సురేష్‌లు, వర్చువల్ విధానంలో సత్యసాయి ట్రస్టు నిర్వాహకులు రత్నాకర్ పాల్గొన్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి ఎల్.మురగన్‌తో భేటీ అయిన గుయానా వ్యవసాయమంత్రి జుల్ఫీకర్ ముస్తాఫా

# ప్రశ్నించే గొంతులను అణచకండి

≫ త్వాన్ని ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ విధానాలు ఇదే రకంగా అమలు చేసేందుకు ప్రయత్నిస్తూపోతే దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లక తప్పదని హెచ్చరించారు. ప్రపంచ చరిత్ర ఇదే చెబుతోందని గుర్తు చేశారు. యుగస్లావియా, సోవియట్ యూనియన్ తదితర దేశాలు ఇదే రకంగా దెబ్బతిన్నాయని తెలిపారు. మనువాద విధానాలు మైనార్టీ మతాలపై దాడే కాకుండా హిందూ మతంలోని మహిళల స్వేచ్చా హక్కులపై దాడి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. బిజెపి ఇప్పటికే గర్బ సంస్కార్ పేరుతో పెద్ద ఎత్తున ప్రచారాన్ని సాగిస్తోందన్నారు. మహిళ గర్భంతో ఉన్న సమయంలో పురాణాలు, ఇతిహాసాలు వినిపిస్తే సాంస్కరవంతులైన పిల్లలు పుడతారని ప్రచారం చేస్తోందన్నారు. అలాగేతే వైద్యులు గర్భంతో నున్న మహిళలకు వైద్య విజ్ఞానాన్ని అందిస్తే పుట్టకతోవిజ్ఞానవంతులుగా పుడతారా అని ప్రశ్నించారు. ఇలాంటి అశాస్త్రీయమైన విధానాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇంతగా సంస్కృతి గురించి మాట్లాడే బిజెపి ఈ ఏడాది ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో సాంస్కృతిక రంగానికి కేటాయించిన బడ్జెట్ కేవలం 0.57 శాతం మాత్రమేనని చెప్పారు. అదే చైనాలో నాలుగు శాతం, యుఎస్‌ఎలో ఏడు శాతం కేటాయించడం జరిగిందన్నారు. దీనిపై పార్లమెంట్ సభ్యులు ప్రశ్నిస్తే విద్యా, వైద్యానికి కేటాయింపులు జరపాల్సి ఉన్నందున దీనికి తగ్గించాల్సి వచ్చిందని బిజెపి చెబుతోందన్నారు. ఆ రంగాల కేటాయింపులు చూసినా నామ మాత్రంగానే నిధుల కేటాయింపులున్నాయని చెప్పారు. ఏది ఏమైనా ప్రజల మధ్య ఐక్యతను పెంచేటువంటి ప్రజా జాతీయవాదం చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, కేంద్ర స ఆహితీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్‌కొండయ్య, పిపి హరినాథ్‌రెడ్డి, సింగమనేని స్మారక కమిటీ సభ్యులు డాక్టర్‌ప్రగతి, డాక్టర్ ప్రసూన, సావిత్రి, సత్యబోసు, నల్లప్ప, వి.రాం భూపాల్, రెడ్ సంస్థ భానుజ, ఎల్‌కెపి కార్యదర్శి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/03/23

| DAY - SINGAM SERIES Dr No:179 | DAY - KUIL SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 284139 | 1st Prize Rs.100000/- 346824 |
| 2nd Prize Rs.7000/- 90444 | 2nd Prize Rs.7000/- 80018 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17501 19359 22014 26965 29692 | 06654 09376 24940 34036 44665 |
| 35186 36164 56579 88976 96702 | 60428 68658 75284 79147 95699 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0212 0473 2159 3264 3834 4813 5232 | 0144 0348 1042 1850 3836 4687 6120 |
| 6606 7029 8060 | 6398 6807 8049 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0521 0966 1824 3620 4406 5111 5731 | 0206 1327 2174 2352 2448 4663 5335 |
| 5922 6607 9449 | 8313 9339 9919 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0172 1341 2477 3565 5950 7176 9497 | 0011 1405 2855 4433 6051 7866 9161 |
| 0304 1399 2479 3774 5965 7307 9522 | 0101 1413 2981 4462 6450 8272 9248 |
| 0403 1547 2591 3788 6103 7465 9553 | 0179 1487 3067 4476 6567 8283 9276 |
| 0461 1549 2627 3799 6113 7525 9688 | 0289 1534 3078 4486 6584 8339 9361 |
| 0481 1594 2684 3850 6143 7595 9729 | 0296 1614 3110 4527 6730 8398 9367 |
| 0558 1867 2752 4000 6176 7604 9802 | 0317 1627 3203 4543 6938 8416 9438 |
| 0578 2000 2763 4002 6377 7840 9862 | 0395 1691 3423 4630 7245 8479 9619 |
| 0662 2025 2923 4049 6393 7857 9943 | 0413 1726 3488 4915 7379 8480 9659 |
| 0686 2060 2999 4560 6449 7894 9948 | 0465 1853 3555 4919 7385 8542 9838 |
| 0791 2099 3156 4699 6706 8024 9977 | 0657 1949 3593 4927 7612 8626 9874 |
| 1053 2165 3174 5136 6781 8156 | 0803 2055 3633 5452 7645 8663 |
| 1106 2194 3227 5203 6831 8692 | 0885 2326 3732 5560 7691 8710 |
| 1291 2226 3381 5513 6844 8806 | 1053 2330 3850 5823 7803 8845 |
| 1314 2368 3461 5681 6961 9431 | 1301 2454 3853 5905 7830 8888 |
| 1332 2437 3479 5906 6974 9452 | 1344 2816 3924 5995 7848 8985 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/03/23

| DAY - ROSA SERIES Dr No:179 | DAY - DEAR SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 469296 | 1st Prize Rs.100000/- 118357 |
| 2nd Prize Rs.7000/- 37752 | 2nd Prize Rs.7000/- 11796 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03024 09336 32710 34677 45932 | 05037 06572 20007 39388 56416 |
| 48328 61110 76262 90084 99380 | 60548 74270 77709 84273 92376 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0976 2277 2348 4400 5057 5329 6772 | 0673 0958 1433 2095 5096 5463 5858 |
| 7997 8602 9617 | 6486 7201 9696 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0975 1447 1677 3180 3565 3861 4669 | 0219 0734 0918 1045 2742 2973 4249 |
| 6877 7167 7507 | 4325 9397 9799 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 1390 3406 4711 6397 8060 9270 | 0121 1468 3351 4730 5774 6466 8762 |
| 0182 1451 3434 4723 6404 8180 9331 | 0209 1915 3377 4820 5813 6835 8896 |
| 0241 1860 3477 4797 6431 8456 9398 | 0215 1998 3436 4843 5819 7007 9070 |
| 0285 1865 3493 4840 6482 8460 9533 | 0346 2013 3538 4884 5857 7037 9361 |
| 0403 1904 3654 4960 6514 8546 9576 | 0393 2206 3694 4895 5871 7174 9451 |
| 0485 1922 3657 5007 6812 8621 9590 | 0406 2483 3738 4921 5900 7566 9677 |
| 0522 2239 3888 5049 6855 8700 9678 | 0457 2580 3771 5113 5961 7636 9734 |
| 0572 2377 3896 5136 6909 8754 9702 | 0503 2737 3775 5142 5989 7735 9913 |
| 0760 2454 3919 5566 7170 8784 9911 | 0682 2784 3805 5157 6092 7890 9974 |
| 0841 2455 3941 5571 7294 8899 9956 | 1061 2839 4001 5458 6133 7994 9979 |
| 0974 2533 4199 5756 7437 8907 | 1095 2842 4025 5475 6219 8013 |
| 1197 2593 4282 5827 7442 8999 | 1233 3021 4048 5515 6239 8371 |
| 1219 2614 4358 6125 7784 9014 | 1242 3137 4174 5651 6305 8408 |
| 1223 2942 4548 6242 7803 9019 | 1390 3176 4310 5670 6322 8550 |
| 1246 3315 4641 6377 7913 9059 | 1421 3227 4342 5689 6448 8726 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/03/23

| DAY - THANGAM SERIES Dr No:179 | DAY - VAIRAM SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.100000/- 191682 | 1st Prize Rs.50000/- 844173 |
| 2nd Prize Rs.7000/- 84315 | 2nd Prize Rs.7000/- 57709 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14210 17481 17828 28364 38337 | 10358 19087 22373 35510 37917 |
| 41589 54534 56008 83727 84425 | 39560 44080 85068 85195 90056 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1117 1128 2445 3233 3598 3946 4240 | 0741 0840 1048 1489 3208 4166 5189 |
| 7012 9406 9949 | 6312 7475 8586 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0333 2016 3036 3544 4141 4259 7058 | 0440 1670 4290 4526 4655 5050 5150 |
| 7975 8236 8450 | 7800 8060 9663 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 1863 2864 4190 5288 6521 9374 | 0031 0836 2256 3967 5374 6806 8889 |
| 0160 2014 3028 4232 5498 6850 9382 | 0035 0911 2291 3981 5751 6926 8892 |
| 0218 2106 3053 4274 5557 6882 9525 | 0038 0919 2298 4007 5796 6948 9129 |
| 0232 2116 3136 4283 5582 7198 9651 | 0057 1158 2449 4135 5811 7006 9133 |
| 0281 2130 3142 4408 5660 7306 9758 | 0088 1288 2478 4184 5842 7105 9155 |
| 0534 2132 3235 4426 5745 7556 9764 | 0148 1311 2789 4322 6040 7357 9324 |
| 0769 2139 3254 4452 6081 7670 9775 | 0159 1403 3191 4325 6043 7388 9438 |
| 0874 2153 3339 4459 6105 7967 9865 | 0192 1404 3287 4551 6161 7398 9553 |
| 1106 2234 3414 4474 6129 8186 9981 | 0196 1424 3324 4674 6258 7407 9887 |
| 1139 2388 3497 4574 6163 8370 9998 | 0276 1442 3520 4692 6416 7705 9978 |
| 1230 2476 3498 4585 6302 8616 | 0424 1847 3631 4866 6471 7897 |
| 1429 2563 3753 4709 6382 8671 | 0567 1859 3670 5032 6521 7927 |
| 1603 2613 3814 4803 6471 8686 | 0640 1882 3812 5166 6658 8246 |
| 1668 2710 3992 4929 6500 8970 | 0696 1908 3890 5223 6680 8352 |
| 1802 2739 4027 5209 6509 9244 | 0708 2146 3930 5314 6719 8365 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:179 | DAY - MANI SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 175162 | 1st Prize Rs.50000/- 353486 |
| 2nd Prize Rs.7000/- 79483 | 2nd Prize Rs.7000/- 28156 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00416 08715 16538 35567 60168 | 08667 22520 32734 43501 46973 |
| 65500 88282 96770 97142 97660 | 57863 59565 61254 79116 84776 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0409 3396 4534 5614 5825 6082 6851 | 0010 0382 2000 2385 3207 3413 3767 |
| 7980 8514 9763 | 4050 8088 8134 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0649 2269 3816 3868 4560 4857 5554 | 0020 0233 1015 1255 2473 2615 4577 |
| 5675 8836 9048 | 6272 8427 8854 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 2131 3900 5202 6290 8105 9177 | 0144 1881 3199 4938 5757 6834 8706 |
| 0126 2386 4046 5306 6372 8151 9181 | 0314 1913 3342 4965 5886 6864 8746 |
| 0160 2413 4096 5340 6374 8210 9212 | 0399 1921 3356 4981 5967 7284 8822 |
| 0577 2484 4177 5352 6393 8221 9280 | 0474 2004 3519 5022 6123 7350 9344 |
| 0695 2923 4210 5428 6428 8236 9300 | 0500 2141 4012 5144 6127 7461 9352 |
| 0844 3054 4266 5455 6598 8373 9375 | 0613 2252 4037 5164 6149 7552 9425 |
| 1106 3262 4462 5499 6726 8407 9689 | 0854 2731 4176 5195 6190 7558 9456 |
| 1214 3335 4820 5599 6878 8629 9804 | 0942 2808 4178 5200 6205 7678 9612 |
| 1353 3566 4936 5811 6881 8670 9847 | 1151 2867 4246 5230 6215 7823 9908 |
| 1458 3642 5013 6060 6940 8704 9971 | 1256 2872 4250 5273 6305 7915 9961 |
| 1460 3650 5037 6101 7027 8900 | 1304 2905 4522 5433 6521 8067 |
| 1507 3713 5098 6152 7481 8930 | 1331 2990 4672 5536 6551 8257 |
| 1762 3814 5101 6193 7570 8936 | 1457 3050 4772 5562 6664 8324 |
| 1938 3882 5114 6232 8013 8985 | 1665 3108 4816 5596 6672 8552 |
| 2072 3892 5179 6245 8083 9131 | 1873 3197 4893 5654 6759 8566 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/03/23

| DAY - KUMARAN SERIES Dr No:179 | DAY - VISHNU SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.50000/- 542934 | 1st Prize Rs.50000/- 483697 |
| 2nd Prize Rs.7000/- 69129 | 2nd Prize Rs.7000/- 32324 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23559 29664 30535 31422 31456 | 00009 16233 27137 27811 57837 |
| 51809 68216 70374 91916 93973 | 71895 75917 78569 81651 99291 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0849 1366 3372 4202 4599 7521 7580 | 2062 2869 4383 6265 6858 7494 7862 |
| 7681 8916 9916 | 8335 8651 9898 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0515 0662 1543 1780 3394 3853 4192 | 0476 0923 1926 2553 2610 3018 3134 |
| 5405 5777 9219 | 4171 5819 7342 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0136 1564 3025 4658 6667 7561 8985 | 0119 2318 3825 4835 5985 7609 9135 |
| 0143 1609 3120 4832 6701 7637 9121 | 0161 2355 4025 4887 5994 7813 9263 |
| 0331 1765 3135 4877 6721 7969 9170 | 0164 2399 4131 4917 6158 8003 9310 |
| 0396 1835 3187 5147 6759 8109 9286 | 0280 2540 4165 4969 6309 8265 9315 |
| 0541 2069 3254 5351 6943 8246 9448 | 0430 2609 4356 5063 6483 8269 9370 |
| 0968 2097 3320 5474 7027 8279 9519 | 0649 2660 4495 5088 6753 8300 9491 |
| 0980 2148 3501 5522 7041 8304 9603 | 0713 2710 4519 5243 6769 8388 9536 |
| 1050 2434 3584 5564 7051 8455 9656 | 0733 2808 4538 5251 6870 8462 9538 |
| 1089 2512 3636 5606 7089 8494 9768 | 0813 2893 4543 5466 6924 8573 9548 |
| 1104 2659 3703 5761 7185 8530 9864 | 1044 3187 4632 5520 7040 8635 9869 |
| 1138 2682 3889 5842 7267 8610 | 1133 3295 4677 5797 7332 8782 |
| 1345 2725 3977 5942 7382 8820 | 1178 3304 4685 5799 7408 8908 |
| 1462 2795 4013 6488 7410 8838 | 1411 3586 4779 5806 7482 9000 |
| 1485 2860 4038 6536 7492 8914 | 1512 3659 4782 5901 7549 9056 |
| 1515 2940 4203 6584 7511 8934 | 2225 3746 4788 5970 7593 9108 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/03/23

| SWARNALAXMI SERIES Dr No:179 | DAY - LION SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 281429 | 1st Prize Rs.50000/- 523826 |
| 2nd Prize Rs.7000/- 53682 | 2nd Prize Rs.7000/- 15946 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15369 18759 23541 34904 59974 | 13579 24759 38892 45705 53691 |
| 64570 75398 84253 96364 99567 | 63490 74382 84794 92357 96906 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0619 1013 1137 1397 1594 3142 3404 | 0497 0727 1421 3113 4386 5143 5165 |
| 4005 7057 8673 | 7492 7567 7943 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1232 1776 2802 5994 6045 6478 6632 | 0121 2256 2524 5222 6203 6373 6777 |
| 8921 9313 9805 | 6902 7692 9751 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1615 3629 5075 6735 7922 9084 | 0000 2135 3710 4933 5775 7169 9092 |
| 0109 1644 3862 5076 6806 7954 9139 | 0081 2161 3905 5058 5980 7230 9289 |
| 0436 1646 3898 5244 6944 8071 9264 | 0204 2203 3997 5160 6084 7474 9332 |
| 0473 1678 4018 5321 7041 8080 9279 | 0223 2209 4017 5228 6160 7813 9663 |
| 0499 1763 4043 5474 7126 8133 9543 | 0234 2216 4023 5253 6226 7840 9687 |
| 0535 1990 4086 5538 7135 8199 9848 | 0307 2274 4033 5408 6320 7847 9715 |
| 0576 2786 4101 5857 7209 8203 9905 | 0659 2279 4042 5412 6491 7888 9739 |
| 0645 2809 4129 5879 7287 8245 9984 | 0729 2343 4048 5419 6525 8257 9782 |
| 0943 2930 4385 6030 7448 8248 9991 | 1327 2722 4119 5439 6542 8515 9788 |
| 0998 3046 4413 6031 7461 8267 9997 | 1551 2770 4126 5473 6544 8607 9865 |
| 1065 3226 4584 6243 7591 8424 | 1576 2796 4265 5522 6612 8758 |
| 1250 3261 4607 6305 7656 8568 | 1656 2918 4538 5549 6706 8769 |
| 1279 3419 4700 6400 7830 8736 | 1684 3055 4708 5556 6810 8799 |
| 1455 3426 4783 6489 7839 8862 | 1694 3070 4784 5664 6898 8847 |
| 1564 3466 4952 6685 7850 9006 | 2024 3616 4892 5666 6989 8959 |



ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్

## రాష్ట్ర ప్రజలకు గవర్నర్ ఉగాది శుభాకాంక్షలు

**విజయవాడ, మార్చి21 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలందరికి శోభకృత నామ ఉగాది శుభాకాంక్షలను ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. శుభకృత ప్రతి ఇంట శుభాలను పండించాలని ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఆ మేరకు ఏపీ రాజ్‌భవన్‌నుంచి గవర్నర్ ఒక ప్రకటన విడుదల చేసారు. ఉగాది ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలను చిగురింపచేసి, అంతా ఆనందంగా ఉండాలన్నారు. సమభావం సమైక్యతతో ప్రజలంతా ఉండాలన్నారుఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు శాంతి,శ్రేయస్సు, సామరస్యం సంతోషాన్ని కలిగించాలన్నారు. వానలు సమృద్ధిగాకురిసి వ్యవసాయం వృద్ధిచెందాలన్నారు. రైతులతో పాటుగా సకల వృత్తుల ప్రజలు ఆనందంగా ఉండాలన్నారు. సంప్రదాయబద్ధంగా ప్రతి ఒక్కరు ఉగాది పండుగను జరుపుకోవాలన్నారు.



## సిఎం జగన్ ఉగాది శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు వారి సంప్రదాయ,ఆచారాలకు అర్థం పట్టే సంవత్సరాది ఉగాది అందరకి సంతోషాలను పంచివ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆకాంక్షించారు. ఆయన రాష్ట్ర ప్రజలకు శోభకృత నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది కూడా సమృద్ధిగా వానలు కురవాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో. పట్టణాల్లో ప్రతి ఇలా్లు కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శుభకృత నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలన్నారు. ప్రజలంతా శుభకృతలో సంతోషంగా ఉండాలని ఆశించారు. అందరికి నిండుగా సంక్షేమం అందాలన్నారు.

## వారం - వర్జ్యం

22-3-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తె ఉత్తరాభాద్ర
పాడ్యమి రా.09-40; ఉత్తరాభాద్ర సా.04-46
వర్జ్యం తె.04-24 ల 05-57
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాలు నిర్వహిస్తారు.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** సంతోషంగా గడుపుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**సింహం:** వాహన ప్రాప్తి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** గృహ సౌఖ్యం. ఒత్తిడికి లోనవుతారు. శుభ వార్తలు వింటారు.

**తుల:** సామాన్య ధన లాభాలుంటాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**ధనస్సు:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**మకరం:** ఉన్నతాధికారులకు బాగుంటుంది. విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త.

**కుంభం:** ఆకస్మిక సంఘటనలు జరిగే అవకాశం. సామాన్య విజయం.

**మీనం:** ప్రశాంతంగా గడుస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జనాన్ని జాగృతం చేసేదే కవిత్వం

ఆంధ్రసారస్వత సమితి అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్

మల్లెతీగ, నవ్యాంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

పలువురికి పురస్కారాలు, కవిసమ్మేళనం



మల్లెతీగ,నవ్యాంధ్ర రచయితల సంఘం ఉగాది పురస్కార గ్రహీతలతో గజల్ శ్రీనివాస్ తదితరులు

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** కవిత్వం సమస్త విషయాలను మానంగా సృజిస్తూ జనాన్ని జాగృతం చేస్తోందని ప్రఖ్యాత గజల్ గాయకుడు,ఆంధ్ర సారస్వత సమితి అధ్యక్షుడు మాస్ట్రో గజల్ శ్రీనివాస్ అన్నారు.తెలుగుభాషను పరిపూర్ణంగా జాపోషణ పట్ల వడం వలన ప్రపంచ భాషలన్నింటిని సునాయాసంగా అభ్యసించవచ్చన్నారు.విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో మల్లెతీగ సాహిత్య సంస్థ,నవ్యాంధ్ర రచయితల సంఘం సంయుక్తంగా ప్రపంచ కవితా దినోత్సవం, ఉగాది ఉత్సవాలు,పురస్కారాల ప్రదానం, కవి సమ్మేళనం రోజంతా కార్యక్రమంగా జరిగాయి.ఈ సందర్భంగా కలిమిశ్రీ అధ్యక్షతన జరిగిన సభలో గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సాహిత్యంలో కవిత్వం వర్ధిల్లినట్లుగా మరే ప్రక్రియ వర్ధిల్లదన్నారు.పద్యం, వచనం, పాట కవిత్వం మూలాల నుంచే వస్తాయన్నారు. మన నిత్య సంభాషణంలో కవిత్వం ఉంటుందన్నారు. కవిత్వం నిశ్శబ్దంగా ఉంటునే అఖండ చైతన్యం తీసుకుని వస్తోందన్నారు. మాతృ భాషకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అమ్మ భాష తెలుగు ప్రభుత్వానికి అధికార భాష కావాల్సి మనకు మమాకార భాషకావాలన్నారు. మన బడి అమ్మబడి లాంటిదన్నారు.అక్షర జ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరమన్నారు.పాఠశాల స్థాయిలో డిజిటలైజేషన్ అంటే అది సీఎం జగన్ గొప్పదనమన్నారు.ఊరికి ఒక గ్రంథాలయం ఉంటే, అది ఎంతో చైతన్యం తీసుకుని వస్తుందన్నారు. గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయడం సీఎం జగన్ చేపట్టిన సంస్కరణ అన్నారు. పుస్తకం గ్రంథాలయానికే పరిమితం కాకూడదన్నారు. బయట ప్రపంచంలోకి పుస్తకం రావాలన్నారు.కవిత్వం మానవ చైతన్య గీతమన్నారు.ఏపీ జిల్లా గ్రంథాలయ సమితి అధ్యక్షులు మండపాటి శేషగిరిరావు మాట్లాడుతూ సీఎం జగన్ గ్రంథాలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు.రాష్ట్రంలో ఇంచుమించు 11వేల గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు.పూర్వపు గ్రంథపాలకులు గజల్ నివాస్ సూచనలతో గ్రంథాలయ వ్యవస్థలో మంచి ప్రచారపాటను తీసుకుని వస్తున్నామన్నారు.గ్రంథాలయాల విశిష్టతను వివరిస్తూ చక్కటి లఘుచిత్రం నిర్మిస్తామన్నారు.గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకుని రావడానికి సీఎం జగన్ నిధుల వ్యయానికి వెనుకంజ వేయడం లేదన్నారు. గ్రంథాలయ ప్రాధాన్యతపై రాష్ట్ర స్థాయిలో కవితా రచన పోటీని నిర్వహిస్తామని,ఓ కవితా సంకలనం వేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సరికొండ నరసింహరాజు రాసిను వర్ణాలు లేని వాక్యాలు" కవితా సంపుటిని మండపాటి శేషగిరిరావు ఆవిష్కరించారు.ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య ఆప్త వాక్యం చెప్పారు.శ్రీదేవి కరుమూరి అమ్మన్ క్షేత్రీకం అధికారి కరుమూరిదాసు, గాంధీదేశం సామాజిక సంక్షేమ సంస్థ వ్యవస్థాపకులు ఆర్ఆర్ గాంధీనాగరాజన్,విజయకుమార్,శిఖాకష్ లు కార్యక్రమంలో ఉగాది విశిష్టతను వివరిస్తూ ప్రసంగించారు. అనుసరణగా గానుగపెంట హనుమంతరావు, మందరపు హైమవతి,అమూల్యచంద్ర,డాక్టర్ ఘంటా విజయకుమార్,సరికొండ నరసింహరాజు, శిఖా ఆకాష్,తంగిరాల సోనీలకు ఉగాది పురస్కారాలను డాక్టర్ గజల్ శ్రీనివాస్,మండపాటి శేషగిరిరావులు ఉగాది పురస్కారాలు అందజేశారు.అనంతరం ఉగాది కవి సమ్మేళనం జరిగింది.పంతుల వెంకటేశ్వరరావు, దాకారపు బాబూరావు, అనిల్డ్యాని,బంగ్రాజు కంఠ, మంజు యనమదల, కోసూరి రవికుమార్, వైష్ణవిశ్రీ, కె.అంజనేయకుమార్, విజయగోళీ,పి.మోహన్ప్రసాద్, పోగుల విజయశ్రీ,బండికల్లు జమదగ్ని,భాను తేజశ్రీ, కాకరపర్తి సుబ్రహ్మణ్యం, భారతీ,పొన్నాడ, సత్యప్రకాశరావు,తాతికోల పద్మావతి, కారంచేటి విజయకుమార్, కోటా లీలాకృష్ణ, ఆళ్ళనాగేశ్వరరావు, కుమారి సుష్మ,మల్లవరపు ప్రభాకర్, విజయదుర్గ, పి.చిదంబరం, జి.జనార్ధనరెడ్డి, రేపల్లె రాజకృష్ణ, బి.దుర్గారావు,రఘురామాచార్యులు,అబ్దుల్ హకీమ్ జాని, కందికొండ రవికిరణ్, మేకా మాధవరావు, రామ కృష్ణారెడ్డి తదితరులు కవితాగానం చేశారు. కలిమిశ్రీ, యేమినేని వెంకటరమణ, డాక్టర్ తుమ్మలూరి రాజేంద్రప్రసాద్, కర్రా సురేష్బాబు, చొప్పా రాఘు వేంద్రశేఖర్లు వీరిని సముచిత రీతిన సత్కరించారు.

## రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉగాది శుభాకాంక్షలు



మంత్రి బూడి ముత్యాల నాయుడు

**మాడుగుల, మార్చి 21 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఉపముఖ్యమంత్రి పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి బూడి ముత్యాలనాయుడు తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శోభకృత్ నామ సంవత్సరంలో అందరికీ అన్ని శుభాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని, రైతులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. మంగళవారం ఆయన తారువ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో సకల వృత్తులవారు మరింతగా ఆనందంగా ఉండాలని, పల్లెలతో పాటు పట్టణాలలో ప్రతీ ఇల్లు కళకళలాడాలని, మన సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శోభకృత్ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆశించారు.



ఎల్లవరంలో చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల జెడ్డంగి గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు, వాతంగికి చెందిన ఒక కుటుంబానికి కలిపి రూ.3.40 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రాగా వాటిని చెక్కుల రూపంలో మంగళవారం అడ్డతీగల మండలం ఎల్లవరంలో ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పంపిణీ చేసారు. జెడ్డంగి గ్రామానికి చెందిన నాగం సూర్యచంద్ర బిందులత, పోకల త్రిమూర్తులు ఇరువురు 2021 సెప్టెంబరులో జరిగిన గణేశ్వరుని విగ్రహాలను మడేరు వాగులో నిమజ్జనం చేయడానికి వెళ్లి వాగులో అకస్మాత్తుగా కొట్టుపోయి మరణించడం జరిగింది. ఇరువురు తల్లిదండ్రులు అయిన నాగం ఐరాజు సత్యనారాయణ, వెంకటలక్ష్మి, పోకల వీరబాబు, అంజలిల ఒక్కో కుటుంబానికి రూ. 1.50 లక్షలు వంతున చెక్కులు పంపిణీ చేసారు. వాతంగి గ్రామానికి చెందిన జుర్రా చిన్నబాబు వైద్యసేవలు నిమిత్తం సిఎం రిలీఫ్ పండ్ నుండి రూ.40 వేలు చెక్కును ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం అందటానికి కృషి చేసిన ఎమ్మెల్సీ అనంత సత్యభాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ప్రజాప్రతినిధులకు మూడు కుటుంబాలవారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, మండల సచివాలయాల కన్వీనర్, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్పిటిసి వడుగుల జ్యోతి, వాతంగి సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, జుర్రా జాన్బాబు, అంకం రవికుమార్, ఆవాల ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా 'గోరు ముద్ద'

ప్రపంచ చరిత్రలో ఏ రాష్ట్రమైనా ఇలాంటి పథకాలు అమలు చేసారా?: ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి



శ్రీకాళహస్తిలో గోరుముద్ద పథకం ప్రారంభం సమయంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,మార్చి 21 ప్రభాతవార్త:** నిరుపేద విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. మంగళవారం ఇక్కడి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశ పెట్టినో గోరుముద్ద' పథకాన్ని ప్రారంభించారు.ప్రపంచ చరిత్రలో ఏ రాష్ట్రమైనా ఇలాంటి పథకాలను అమలు చేసారా? అని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి ప్రశ్నించారు.ఈ సందర్భంగాఎంఎల్ఏ విద్యార్థులు, ఉపాధ్యాయులు పార్టీ కార్యకర్తలకు తెలుగుసంవత్సరాది ఉగాది శుభా కాంక్షలు తెలిపారు.

**ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు:** రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికి అలాగే విద్యార్థులకు మంచి జరగాలనే లక్ష్యంతో విద్యా విధానాన్ని సంస్కరిస్తున్నారన్నారు. తాము చదువుకునే రోజుల్లో ఆంగ్లం నేర్చుకోవాలంటే అవకాశం ఉండేది కాదు. కేవలం ప్రైవేటుకార్పొరేట్ పాఠశాలల్లోనే అవకాశం ఉండేదన్నారు.అందుకే తనకు ఆంగ్లం సరిగ్గా రావటం లేదన్నారు. అయితే జగనన్న నిరుపేద విద్యార్థులకు ఆంగ్ల చదువు అందించుటకు ప్రభుత్వ పాఠశాలలను ప్రవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రూపొందించారన్నారు. పాఠశాలల రూపురేఖలను మార్చుటకో నాడు-నేడు' పథకంను ప్రవేశ పెట్టి నిధులుమంజూరు చేసారన్నారు. అలాగే మమ్మి డాడీ చదువుల మీద మోజును పరిగణలోకి తీసుకున్న ఆయన ఆంగ్ల బోధనను అధికారికం చేసారన్నారు.ఇలా ప్రతి ఒక నిరుపేద విద్యార్థి ఐఏయస్, ఐపియస్, కావాలనే లక్ష్యంతో విద్యావ్యవస్థ రూపు రేఖలు మార్చారన్నారు.

**పౌష్టికాహారం అందించేలనే గోరుముద్దలో రాగి జావ:** నేటి వాతావరణం దృష్ట్యా విద్యార్థుల్లో పౌష్టికాహారం లోపం ఉందని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పాఠశాలల్లో అందిస్తున్న గోరుముద్ద పథకంలో 'రాగిజావ' అందించుటకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారన్నారు.నేడు ఎటుచూసినా కల్తీ రాజ్యం ఏలుతున్న తరుణంలో విద్యార్థులు బాగా చదవాలంటే వారికి పౌష్టికాహారం అవసరమని గుర్తించారన్నారు.విద్యార్థులకు కాల్షియం,ఐరన్లోపాలు రాకుండా ఉండటానికి ఈ పథకాన్ని రూపకల్పన చేసా రని ఆయనచేపట్టిన మంచిపనికి పుట్టపర్తిసత్యసాయి ఛారిటబుల్ ట్రస్టు భాగస్వామి అయ్యిందని వివరిం చారు.

**అందుకే మళ్ళీ, మళ్ళీ జగన్ మామకే ఓటు వేయమనండి:** నిరుపేద విద్యార్థులు అంటే మీ చదువులపై ఆరోగ్యంపై ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి ఎంతో శ్రద్ధ ఉంది. కాబట్టి అమ్మవడి పథకంలో అమ్మల ఖాతాల్లోకి సొమ్ములు చెల్లిస్తున్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంటికి వెళ్ళి ఇన్ని మంచిపథకాలు అందిస్తున్న 'జగన్ మామయ్యకే' మళ్ళీ మళ్ళీ ఓటు వేయాలని అమ్మలకు వివరించాలని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు.ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదవి రాణించాలని ఆయన ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏతో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, మైనారిటి నాయకుడు, వక్ఫ్బోర్డు చైర్మెన్ షేక్ సిరాజ్బాషా తదితరులు పాల్గొన్నారు.



## యువగళం పాదయాత్రలో పాల్గొన్న గంటా, బండారు

**విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణలు పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం సత్యసాయి జిల్లా కదిరికి చేరుకున్న నేపథ్యంలో మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, బొంపా కృష్ణ తదితరులు పాల్గొని లోకేష్కి పుష్పగుచ్ఛం ఇచ్చి సంఘీభావం తెలిపారు.



మంగళవారం దుర్గమ్మ ఆలయంలో నిర్వహించిన చండీహోమంలో పాల్గొన్న భక్తులు

## వెంకన్న ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్తిరుమంజనం



**తిరుమల,మార్చి 21 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం తెలుగు నూతన 'శోభకృత్ నామ సంవత్సర'ఉగాది పర్వదిన ఆస్థానం పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం మహాయజ్ఞంలా జరిగింది. ఉదయం 5గంటల నుంచి 11గంటల వరకు టిటిడి అధికారులు,అర్చకులు, సిబ్బంది సుగంధద్రవ్యాలతో శుద్ధి చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి, ప్రత్యేక పూజ,నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి , బోర్డు సభ్యులు మూరంశెట్టి రాములు, మారుతీప్రసాద్, మధుసూదన్యాదవ్, విజిఒ బాలిరెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ ఏవిఎస్ఒ అల్లంసురేంద్ర పాల్గొన్నారు.

**నేడు ఉగాది ఆస్థానం:** బుధవారం ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం,ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు.

# ఏకపక్షంగా విఆర్వో అనిల్పై కేసు తగదు

భార్యను పోలీస్స్టేషన్లో నిర్భందించడం దుర్మార్గమైన చర్య

పోలీసువారికి గ్రామ రెవెన్యూ అధికారులెవరూ సహకరించం..

రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, మార్చి 21, ప్రభాతవార్త :** గుడివాడ రైల్వేస్టేషన్ వద్ద జరిగిన సంఘటనలో జరిగిన వాటిని ఎంక్వయిరీ చేయకుండానే ఏకపక్షంగా విఆర్వో అనిల్పై కేసుపెట్టడాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై కృష్ణాజిల్లా కలెక్టర్, ఎస్పీ జిల్లా అధికారులతో మాట్లాడి సమన్వయం చేసుకొని ఇద్దరు ఉద్యోగుల మద్య ఘర్షణ జరిగినప్పుడు దానిని పరిష్కరించవలసిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉన్నదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు పేర్కొన్నారు. అంగన్వాడీ వర్కరైన విఆర్వో అనిల్ భార్యను రైల్వేస్టేషన్లో దింపడానికి వెళ్ళినపుడు, మహిళా కానిస్టేబుల్ అంగన్వాడీ వారు విజయవాడలో ధర్నా చేయడానికి వెళ్తున్నారని ఆమెను ఆపగా, భార్యను ఇంటికి పంపి నేను విధులుకు వెళ్లిపోతానని విఆరోవ అనిల్ మహిళా కానిస్టేబుల్తో చెప్పినా వాగ్వివాదం జరిపి, అనిల్ బైక్ తీస్తుండగా కానిస్టేబుల్ తాళం లాక్కోవాలని ప్రయత్నించిన తరుణంలో తాళం కాపాడుకోవడానికి తాళంమీద చేయివేస్తే కానిస్టేబుల్ విఆర్వో చేయి కొరకడంతో ఇరువురి మద్య జరిగిన వివాదంలో అనిల్ చేయి చేసుకున్నాడని మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు చేయడంతో పోలీసువారు కేసు ఫైల్ చేయడం జరిగింది. కానీ వాస్తవాలు తెలుసుకోకుండా ఇలా కేసు ఫైల్ చేయడం, విఆర్వో అనిల్ చేయి కొరికిందని ఫిర్యాదు చేసినా కేసు పెట్టకపోవడంశోచనీయమని, ఈ చర్యను ఖండిస్తున్నామన్నారు. రెవెన్యూ, పోలీసు పెద్దలు వారిరువురి మధ్య రాజీచేసి ఉద్యోగుల పట్ల తప్పుడు సంకేతం వెళ్లకుండా వెంటనే ఈ విషయంపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులము గదా మా యిష్టమనే అభిప్రాయంతో ఉంటే, మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారు సంఘం కఠినమన నిర్ణయాలు తీసుకుంటామని, అవసరమైతే సంఘీబావంగా ఎవరమూ పోలీసువారికి సహకరించమని, ఏ కేసుల్లో కూడా మధ్యవర్తుల రిపోర్టులు, ఇతర కార్యక్రమాలకు సహాయ నిరాకరణ చేస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు స్పష్టం చేశారు.

## ఇంద్రకీలాద్రిపై నేడు ఉగాది వేడుకలు

ఉదయం 9 గంటలకు దుర్గమ్మ దర్శనం ప్రారంభం

**ఇంద్రకీలాద్రి, మార్చి 21, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో బుధవారం నూతన సంవత్సరాది వేడుకలను నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన ఉదయం 3 గంటలకు శ్రీ అమ్మవారికి సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం శ్రీ అమ్మవారితో పాటు ఉపాలయాలలోని దేవతా మూర్తులకు స్నపనాభిషేకం నిర్వహించనున్నట్లు ఇఒ డి భ్రమరాంబ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుండి భక్తులను దుర్గమ్మ దర్శనానికి అనుమతిస్తామన్నారు. అలాగే ఉదయం 9.30కు వసంత నవరాత్రుల కలశస్థాపన, పుష్పార్చనలను చిన్నరాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి మందిరం వద్ద నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు పంచాంగ శ్రవణం సాయంత్రం 6 గంటలకు శ్రీ మల్లిఖార్జున మహామండపం నుండి శ్రీ స్వామి అమ్మవార్లకు వెండి రథోత్సవం నిర్వహిస్తామన్నారు.

**దుర్గమ్మ సేవలో శాసనసభ స్పీకర్ :** దుర్గమ్మను మంగళవారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఇఒ డి భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబులు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆయనకు ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు.



స్పీకర్ తమ్మినేని సీతారాంకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు అందజేస్తున్న ఇఒ, చైర్మన్, అర్చకస్వాములు




## గుంటూరు ఇసిహెచ్ఎస్ పాలిక్లినిక్లో కొత్త ఫార్మసీ,వెయిటింగ్ ఏరియా

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు ఈసీహెచ్ఎస్ పాలిక్లినిక్లో కొత్త ఫార్మసీ,వెయిటింగ్ ఏరియా ప్రారంభమయ్యాయి. తెలంగాణ, ఆంధ్ర సబ్ఏరియా కమాండింగ్ వెటరన్ అధికారులు పలు ప్రదేశాలను సందర్శించారు. గుంటూరులోని ఈసీహెచ్ఎస్ పాలిక్లినిక్ను సందర్శించారు. జనరల్ తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా కమాండింగ్ అఫిషియేటిర్ జనరల్ ఆఫీసర్ బ్రిగ్ కె.సోమశేఖర్ సందర్శించిన వారిలో ఉన్నారు. గుంటూరు నుంచి వీరచక్ర అవార్డు గ్రహీత హవల్దార్ టి.పోతురాజు(రిటైర్డ్) ఆఫీసిటింగ్ జీవోసీతో కలిసి కొత్త పార్మసీ(డిస్పెన్సరీ),వెయిటింగ్ ఏరియాను ప్రారంభించారు.ఈసీహెచ్ఎస్ పాలిక్లినిక్ బ్రిగేడియర్ వివిరెడ్డి, డైరెక్టర్ రాజ్య, సైనిక్డెర్డు(ఏపీ),గుంటూరు జిల్లా సంక్షేమ సంస్థ సిబ్బంది ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారంతా సైనిక సంక్షేమాంశాలు, నూతన ఫించను పథకం స్పర్ష్ గురించి వివ రించారు.సెప్ శ్రీనివాస్కు విధులు, ఇతరంశాల నిర్వహణకు నూతన స్కూ టర్ను అధికారులు అందజేశారు.

**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

1. ECHS invites applications to engage following Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis in 15 x ECHS Polyclinics, under the AOR of Station Headquarters, Secunderabad for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at various locations as given below:-

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies (ECHS Polyclinics) |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Reserved for Retired Defence Officers) | 75,000/- | 04 | Gulbarga, Karimnagar, Eluru, Secunderabad-II |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 03 | Secunderabad-I, Golconda, Giddalur |
| Medical Officer | MBBS | 75,000/- | 07 | Anantapur, Kadapa, Kurnool, Gulbarga, Khammam, Mahbubnagar, Secunderabad-I |
| Dental Officer | BDS | 75,000/- | 02 | Secunderabad-I |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 09 | Chittoor, Kadapa, Gulbarga, Anantapur, Eluru, Kurnool, Mahbubnagar, Secunderabad-II, Giddalur |
| Pharmacist | B Pharmacy **OR** 10+2 with Science stream (Physics, Chemistry & Biology) and Diploma in Pharmacy | 28,100/- | 04 | Golconda, Mahbubnagar, Secunderabad-I, Secunderabad-II |
| Lab Technician | B Sc Medical Lab Tech (MLT) **OR** 10+2 with Science and Diploma in Medical Lab Tech (MLT) | 28,100/- | 01 | Kadapa |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | *19,700/- #16,800/- | 03 | *Gulbarga # Golconda, # Karimnagar |
| Female Attendant | Literate | 16,800/- | 02 | Khammam, Golconda |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces | 16,800/- | 05 | Khammam, Secunderabad-II, Gulbarga, Secunderabad-I, Vijayawada |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 01 | Golconda |
| Peon | 8th Class or GD Trade for Armed Forces | 16,800/- | 01 | Secunderabad-I |
| Safaiwala | Literate | 16,800/- | 03 | Guntur, Kurnool, Vijayawada |

**(2) For Terms & Conditions, Application Form & Remuneration.** For detailed qualifications, work experience, age limits and other eligibility criteria, kindly see **www.echs.gov.in**>Polices>SOPs>General SOP/CO ECHS COMPENDIUM 2022. Application Form can be collected from nearest Station Headquarters or ECHS Polyclinic. For additional details, contact on Tel. No. **7382361574** & email ID : **echsstnhqsecbad@gmail.com**. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per requisite format alongwith self attested photocopies of all supporting documents (Certificates and marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/any other course, work experience, Council Registration and Discharge book & PPO) will be submitted to **Station Headquarters ECHS Cell, c/o Bison URC Complex, Nag Mandir Road, Trimulgherry Post, Secunderabad 500015 Telangana State by 04 Apr 2023 (1800hours).** Any application received after **04 Apr 2023 (1800 hours)** will not be accepted. No online applications will be accepted. **(4) Interview Date, Timing & Venue.** Candidates must reach **Headquarters Telangana & Andhra Sub Area, Secunderabad at 07:00hrs on the day of the interview. Date of interview will be intimated to all selected candidates through email. (5)** Only candidates meeting the Qualitative Requirements should apply. **(6)** Candidates must bring all the original certificates, marks sheets of 10th, 10+2 & graduation/post-graduation/ diploma/any other course, work experience, proof of identity (Aadhar, Passport etc) and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. **(7)** No TA/DA is admissible.

వార్త

నియంతృత్వంతో సహా, ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.

-క్యూమాన్

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?

శక్తిమించిన సహకారం కానీ, సహాయం కానీ చేయడం సమంజసంకాదంటారు. మోయలేని భారం తలకెత్తుకుంటే మొదటికే మోసం వస్తుందనే విషయం అందరికి తెలిసిందే. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. అభినందించవచ్చు. కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పులు తెచ్చి ఖర్చుపెడితే అది వ్యక్తికి కానీ, సంస్థకుకానీ ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులెత్తకతప్పదు. ఇదేమీ కొత్త విషయం కాదు. తెలుగు రాష్ట్రాలతోసహా దేశంలో అనేక రాష్ట్రాలు చేపడుతున్న కార్యక్రమాలు, వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తే ఆర్థికనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబడికన్నా ఖర్చుపెరిగి పోతున్నది. ఆదాయ వ్యయాల మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేందుకు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇష్టాను సారంగా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారు. ఇలా ఎంతకాలం కొనసాగిస్తారు? అప్పు పుట్టని పరిస్థితి వస్తే ఏం చేస్తారు? ఇప్పటికే పాలకులు వేస్తున్న పన్నులతో సన్నజనమే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడుతున్నారు. కొన్నిరాష్ట్రా ల పరిస్థితి పూర్తిగాఅప్పుల మీదనే ఆధారపడుతున్నాయి. అభివృద్ధి, నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలనుకున్నప్పుడు నిధుల కొరత ఉండడం సహజమే. అందుకు అప్పులు చేయడంలో తప్పు ఉండకపోవచ్చు. మనది సంక్షేమ ప్రభుత్వం కనుక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న లక్షలాది మంది బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్ని రకాల సహాయసహకారాలు అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజా స్వామ్యవాదులెవరూ దీన్ని వ్యతిరేకించరు. కానీ వారి పేరు మీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి అనర్హులకు వందలాది కోట్లు అప్పగించడం ఎంతవరకు సమంజసం? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి అప్పు తెచ్చు కుంటున్న డబ్బును దుర్వినియోగం చేయడం ఏమాత్రం న్యాయం కాదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గ్రామీ ణాభివృద్ధికి దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో లెక్కలకు అందదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకొని వారిని ఆ దుర్భర జీవితాల నుంచి దాటించాలని అంకెలతో సహా గ్రామీణాభివృద్ధిశాఖ చెప్పుకుంటున్నది. ఇందుకు విరుద్ధంగా పెరుగుతున్న తెల్లరేషన్ కార్డుల సంఖ్యను చూస్తే విస్తుపోవాల్సి వస్తున్నది. యేటా కొన్ని రాష్ట్రాలు లక్షలాది కార్డులు అదనంగా ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా మరెందరో నిరుపేదలు కార్డుల కోసం యేళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. తెల్లరేషన్ కార్డులను పరిశీలిస్తే దారిద్ర్య రేఖకు దిగువనున్నవారి సంఖ్య డెబ్బై,ఎనభై శాతం ఉన్నట్లుగా అర్థమ వుతుంది. ఇది గ్రామీణాభివృద్ధి శాఖ చెప్తున్న లెక్కలను బట్టిచూస్తే నలభైశాతానికి మించరని స్పష్ట మవుతున్నది. ఇది గ్రామీణాభివృద్ధిశాఖ చెప్తున్న లెక్కలు కానీ, పౌర సరఫరాలశాఖ లెక్కలు కానీ రెండూ ప్రభుత్వ రికార్డుల ప్రకారమే వెల్లడిస్తున్నాయి. ఇందులో ఏది సత్యం, ఏది అసత్యం? అన్న విషయం పాలకులకు తెలియందికాదు. సబ్సిడీ బియ్యం భోంచేయడానికి తెల్ల కార్డుల రూపంలో లక్షలాది మంది అనర్హులు పుట్టుకొస్తు న్నారు. రాజకీయ కారణాలతో ప్రధానంగా ఓట్ల కోసం అనర్హులను ఏరివేయ లేకపోతున్నారన్నది వాస్తవం. గతంలో ఒకటి, రెండు సార్లు కొన్ని రాష్ట్రాల్లో ఏరివేసే ప్రక్రియ ప్రారంభమైనా అధికార పార్టీలో ఉన్న నేతలే మోకాలొడ్డారు. దళారుల విషయం ప్రత్యేకించి చెప్పా ల్సిన పనిలేదు. అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. వీరి ఆట కట్టించలేని దౌర్భాగ్యపరిస్థితి. బియ్యం పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఎన్నివేల కోట్ల రూపాయలు భోంచేశారో లెక్కలకే అందదు. ఒక్క కార్డులోనే కాదు ప్రతి కార్యక్రమంలోనూ అనర్హులు, దళారుల జోక్యం పెరిగిపోతున్నది. గతంలో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణంలో కానీ, చివరకు ఆనాడు ప్రతిష్టాకరంగా చేపట్టిన జల యజ్ఞంలో కూడా అవినీతి ఏ స్థాయిలో చోటుచేసుకున్నదో బహిరంగ రహస్యమే. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లకు జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించింది. సిఐడిని రంగంలోకి దించింది. నివేదిక కూడా అందించారన్నారు. ఆ తర్వాత ఏమైందో తెలియదు. ఇక ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఖర్చులు పెంచుకుంటున్నాయి. ఇష్టానుసారంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఛైర్మన్లను, డైరెక్టర్లను నియమిస్తున్నారు. అందుకు నెలనెలా జీతభత్యాలు రూపేణ ఎంతవ్యయం చేయవలసి వస్తుందో పట్టించుకోవడంలేదు. పొదుపు అనేది ఏనాడో మరిచిపోయారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా' అన్నట్లుగా ఉంది. పైకిఎన్ని చెప్పుకున్నా మరెంత గంభీరంగా ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ఏనాడో ప్రారంభమయ్యాయి. కరోనా రక్కసి ఆర్థిక వ్యవస్థను మరింత చిన్నాభిన్నం చేసింది. ఇప్పటికైనా పాలకులు ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వాలకు ఆదాయాన్ని తెచ్చిపెట్టే ముఖ్యమైన శాఖల్లో సమర్థులు, నిజాయితీ పరులైన అధికారులను నియమించి కట్టుదిట్టం చేస్తే రెవెన్యూ రాబడులు మరింత పెరిగే అవకాశాలున్నాయని ఆర్థికనిపు ణులే అభిప్రాయపడుతున్నారు. అప్పులు చేయడంకంటే అనవసరపు ఖర్చు తగ్గించుకొని నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల రూపాయలు రుణం తెచ్చినా మరెన్నివేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారంమోపినా ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే అవకాశాలు లేవు.

అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది.



మార్టిన్ లూథర్ కింగ్

సంతోషాన్ని ఇచ్చేది సంపద కాదు. ప్రశాంతమైన మనసు మాత్రమే.



జె.కార్లైల్

## ప్రజావాక్కు



### రైతన్నలను ఆదుకోవాలి!

**ఈదురు** గాలులతో కూడిన వర్షాలు పిలవని పేరంటంగా వచ్చి వరి, మిర్చి,పసుపు, మొక్కజొన్న,అరటి,మామిడి, జీడిమామిడి,ఇతర అపరా పంటలన్నీ సర్వనాశనమైపోయాయి. పెట్టుబడులు భారీగా పెరిగి కనీసమద్దతు ధర లేకపోయినా ప్రకృతి వైపరీత్యాలలో కూడా భూమిని నమ్ముకుని జాతికి తిండి పెట్టే రైతన్నలకు ఈ అకాలవర్షాలు కోలుకోలేని దెబ్బతీసాయి. అప్పు చేసి సాగుచేసే రైతున్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటువంటి దుర్భరపరిస్థితులు తెరమీదకు వస్తున్నాయి. అటువంటి వారిని మానసికంగా ఓదార్చి వ్యవసాయదారులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసిరైతన్నలు పెదదారి పట్టకముందే సాధ్యమైనంత త్వరగా నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలి. అప్పుడే వారికి భరోసా కలుగుతుంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### అంధ సహాయకులు

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసింది. అంధ నిరుద్యోగులు కూడా పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్ష సెంటర్లలో పరీక్ష రాస్తున్న సమయంలో సహాయకులుగా ఉండే వారిని పరీక్ష సెంటర్లలో విద్యాసంస్థల యజమానులు ముందుగానే సహాయకులను సిద్ధం చేయాలి. వారిని అంధులకు సహాయకులుగా ఉండడానికి పరీక్షల సమయంలో తగిన సహాయం చేయడానికి విద్యాశాఖ ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వలి. అందుకుగాను వారికి ఎన్‌సిసి లేదా ఎన్‌ఎస్‌ఎస్ సర్టిఫికేట్ఇవ్వాలి. అంధులకు సేవచేయడం కూడా ఒక సామాజిక బాధ్యతగా సహాయకులు గుర్తించాలి.సహాయకులకు ప్రభుత్వం ఆ రోజు డిఎడిఎలు వసతి కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### స్టెమీ విధానాన్ని అమలు చేయాలి

**రాష్ట్రంలో** ఏ కుగ్రామంలోనైనా రోగులకు గుండెపోటు వచ్చిన తొలిగంటలోనే అత్యాధునిక చికిత్స అందించి ప్రాణాలు నిలిపే విధంగా స్టెమీ విధానాన్ని అమలు చేయాలని, ఇందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టును శ్రీకాకుళం జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం.గత అయిదేళ్లలో జాతీయ వైద్యవిధాన పరిషత్ తాజా గణాంకాల ప్రకారం గోల్డెన్ అవర్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య అంతకు ముందు కంటే 22 శాతం పెరిగింది.ఈ దిశగా ఆధునిక దేశాలలో అమలవుతున్న స్టెమీ వైద్య ప్రణాళికలను మనరాష్ట్రంలో కూడా ప్రారంభించి అమలు చేయగలిగితే ప్రాణాలను నిలబెట్టినవారవుతారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### లోపించిన హుందాతనం!

**రాష్ట్ర** శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో అధికార పక్షానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.దాదాపు 108శాసనసభ నియోజకవర్గాలకు విస్తరించిన ముగ్గురు పట్టభద్రుల నియోజకవర్గాల్లో అధికార పక్షానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఓటర్లు తీర్పు ఇచ్చారు. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో కూడా అనేక అవకతవకలు అక్రమాలకు తెరలేపిన అధికారపక్షం స్వల్ప ఆధిక్యంతో బయటపడింది. అయితే ప్రభుత్వ సలహాదారు ఈ తీర్పు ఇచ్చింది మా ఓటర్లు కాదంటూ మీడియా ముందుకు రావడం హాస్యాస్పదంగా ఉంది.పోటీ చేశారు. దొంగ ఓట్లు చేర్పించారు. డబ్బుపంచారు.అధికార దుర్వినియోగానికిపాల్పడ్డారు. ఓటమి పాలయ్యారు. ప్రజాకంటక నిర్ణయాలతో ప్రజల్లో పాలకుల పట్ల వ్యతిరేకత పెల్లుబుకుతోంది. అదే ఓట్ల రూపంలో ప్రతిబింబించింది. అయినా దాదాపు ముప్పైశాతం ఓటర్లు అధికార పక్షానికి ఓటు వేశారంటే వారికి కనువిప్పు కావాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఉల్లిరైతులను ఆదుకోవాలి

**గత** సంవత్సర కాలంగా ఉల్లి ధరలు అనూహ్యంగా పడిపోయి లాభాల మాట దేవుడెరుగు కనీసం గిట్టుబాటు ధర లభించక మహారాష్ట్ర రైతులు దిక్కుతోచకఉన్నారు. మనరాష్ట్రంలోని టమాటా రైతుల పరిస్థితి కూడా అంతే. కారణం ఒక్కోసారి డిమాండ్‌ను మించి అధిక దిగుబడులు. వాటిని ఎక్కువ కాలం నిల్వ చేయలేకపోవడం,తగిన ప్రాసెసింగ్‌యూనిట్లు లేకపోవడం వంటివి.కనుక కేంద్ర ప్రభుత్వం కూడా ఈ సమస్యపై చొరవ తీసుకొని రైతులు పండించిన పంటలో కొంత భాగాన్ని పొరుగు నున్నదేశాలకు ముఖ్యంగా బంగ్లాదేశ్,పాకిస్థాన్ వంటి దేశాలకు ఎగుమతి చేసే చర్యలు తీసుకోవాలి. ఆ దేశాల్లో ఉల్లి కొరత ఏర్పడి కిలో వంద, నూటయాభై రూపాయలకిపైగా ధరలు పెరిగాయట. అధిక లాభాలకోసం కొంతభాగం బంగ్లా దేశ్‌కు ఎగుమతి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం సమ్మతిస్తుంది. ఆ విధంగా ఉల్లిని కూడా ఎగుమతికి అనుమతించాలి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### ఎన్నికల సంఘం చర్య తీసుకోవాలి

**రాష్ట్ర** శాసనమండలి రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల నియోజక వర్గానికి జరిగిన ఎన్నికల్లో గెలపొందిన అభ్యర్థికి డిక్లరేషన్ పత్రం ఇవ్వడంలో అధికారులు జాప్యంచేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. పైగా గెలుపొందిన అభ్యర్థిని పోలీసులు అరెస్టుచేయడం, దురుసుగా ప్రవర్తించడం సరికాదు. ఎన్నికల సంఘం దీనిపై విచారణ జరిపి నిబంధనలకు వ్యతిరేకంగా పని చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు,విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ముంచుకొస్తున్న నీటి సంక్షోభం!

*2050 నాటికిజైపూర్ నగరం పెద్ద నీటి ఎద్దడి నగరంగా మారబోతున్నది. నీటి కొరత అన్ని రంగాలను సంక్షోభంలో నెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఆర్థిక వ్యవస్థలపైన, ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఈ నేపథ్యంలో భారతదేశంతోపాటు ఇతర దేశాలన్నీ ప్రత్యామ్నా య నీటివనరులపై దృష్టిసారించాలి. నీటివనరులు మానవ తప్పి దాలతో తరిగిపోతుంటే,తాగునీటికే కటకటలాడుతున్న పరిస్థితులు ఏర్పడుతుంటే భవిష్యత్తును ఊహించుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవడమే రాబోయే వైపరీత్యానికి విరుగుడు. నీటి వాడకంలో పొదుపు అవసరం.అయితే మనలో మార్పురానంతకాలం ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే.*



సుంకవల్లి సత్తిరాజు

సకల జీవరాశులు ప్రకృతిపై ఆధారపడి జీవిస్తున్న నేపథ్యంలో ప్రకృతి ప్రసాదించిన వనరులను సద్వినియోగం చేసుకోవాలి. భూగర్భంలో భూమిపైన అనేక వనరులు ఇబ్బడిముబ్బడి ఉన్నాయి. ఈ ప్రపంచంలో ఏది వృధాగా సృష్టించబడలేదు. వివేకంతో ఆలోచించి మనచుట్టూఉన్న నిజమైన సంపదను సద్వినియోగం చేసుకోవాలి. ఈ ప్రపంచంలో జీవరాశులు మనుగడ సాగించడానికి గాలి, నీరు, ఆహారం అతి ముఖ్యమైనవి. ప్రపంచంలో ధనం కంటే విలువైనది జలం. జలాన్ని ధనంతో పోల్చడం హాస్యాస్పదం. ఎంత ధనమున్నాతరిగిపోతున్న జలనిధులను తిరిగి పొందే అవకాశం లేదు. నీటికున్న ప్రాధాన్యత అలాంటిది. 2023 సంవత్సరంలో ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్యసమితి నీరు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో ఏర్పడుతున్న సంక్షోభాన్ని అధిగమించడానికి, ప్రజల్లో నీటి వినియోగం పట్ల అవగాహన పెంచడానికి అనేక ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నది. మన విశ్వం ఒక పెద్ద విస్ఫోటనం వలన ఏర్పడిందని, దాని ఫలితంగానే పంచభూతాలు ఆవిర్భవించాయని, నేల, నీరు గ్రహరాశులు, నక్షత్రాలు ఈ మహా విస్ఫోటనం వలనే ఏర్పడినట్లు శాస్త్రవేత్తలు చెబుతుంటారు. బిగ్ బ్యాంగ్ థియరీని దీనికొక ఉదాహరణగా పేర్కొంటారు. విశ్వం పుట్టుక ఎలా ఉన్నప్పటికీ ఈ సృష్టిలో సకల జీవరాశుల మనుగడ మాత్రం నీటిపై ఆధారపడి ఉన్నది. జలం లేనిదే జనం లేరు. ప్రాణికోటి మనుగడకు జలం అత్యంత అవశ్యకం. మానవ శరీరం సుమారు 70 శాతం నీటితో నిండి ఉంటుంది. అలాంటి ప్రాధాన్యత గల ప్రాణాధారమైన నీరే కరవైతే, మానవాళి మనుగడ లేనేలేదు. ఇప్పటికే ఈ సుందరమైన భుగ్రహం మానవ తప్పిదాలతో విధ్వంసమైపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి. వాతావరణ మార్పులతో కాలుష్యకారకాలతో మానవ జీవనం అల్లకల్లోల సాగరంలా మారిపోయింది. ప్రకృతి బీభత్సాలతో మానవ మనుగడ అత్యంత సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో ప్రాణాధారమైన నీరు కూడా సకల దుర్గాంధాలతో నిండిపోవడం, భవిష్యత్తులో నీరే కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించడం మానవ తప్పిదమే. 800కోట్లకు చేరువలో ఉన్న ప్రపంచ జనాభా భవిష్యత్తులో మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పెరిగిన జనాభాతోపాటు వారి అవసరాలకు సరిపడా వనరులనుపెంచలేం. జనాభా పెరుగుదల ఫలితంగా ప్రకృతిని విధ్వంసం చేయవలసి వస్తున్నది. సహజవనరులు తరిగిపోతున్నాయి. నీటి అవసరాలు పెరిగిపోతున్నాయి. 2040 నాటికి నీటికోసం దారుణమైన పోరాటాలు జరిగే అవకాశం ఉంది. నీటి లభ్యత మృగ్యమై మరికొద్ది దశాబ్దాల్లో మానవ మనుగడ కడుదుర్లభంగా మారే అవకాశాలున్నాయి. 2050 నాటికి నీటి లభ్యత లేక స్నానాలు మాని, రసాయన లేపనాలతో జీవించవలసి వస్తుందని 'కెమికల్ బాత్' ప్రత్యామ్నాయంగా రాబోతుందని మన క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం ఏనాడో హెచ్చరించారు. మొత్తం జలసంపదలో ఒకవంతు మాత్రమే నేలపైన, మూడొంతులు సముద్రాల్లో నిండి ఉండడం వలన సముద్ర జలం ఉప్పుతో కూడుకుని వ్యర్థంగా మారిన దశలో మనకు లభ్యమయ్యే 2.5శాతం నీటి వనరులతోనే అవసరాలు తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నీటికొరత, నీటి కాలుష్యం, పారిశుధ్యం లోపాలవలన అనేక అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పటికీ మన దేశంలో 60మిలియన్ల మందికి పైగా ప్రజలు సరైన నీరు లేక బాధపడుతున్నారు. అందుబాటులో ఉన్న నీరు కలుషితాలతో నిండి వ్యాధులను వ్యాపింపేయడం పుండుపై కారం చల్లడమే. ఇప్పటికీ భారతదేశంలో 50 శాతానికి పైగా ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి బతుకుతున్నారు. వ్యవసాయానికి సరిపడా నీరు అందించలేక పంటల విస్తీర్ణం తగ్గి దేశ ఆర్థిక పరిస్థితి మందగించడం కూడా సహజమే. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కోవలసివస్తుంది. నాణ్యతా పరమైన



నేడు ప్రపంచ జలదినోత్సవం

తాగునీటి వినియోగంలో మనదేశం తగిన శ్రద్ధవహించాలి. అంతర్జాతీయ సంస్థలు జరిపిన సర్వే గణాంకాలను బట్టి నీటి నాణ్యతా ప్రమాణాల్లో భారత్ తగిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉంది. కలుషితమైన నీటి వినియోగం మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. భారతదేశంలో ప్రజలకు సరఫరా కాబడే నీటిలో 70శాతం ప్రమాదకరమైన కలుషితాలతో నిండిఉన్నట్లు ఒక అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో 3.1 శాతం మరణాలకు నీటి నాణ్యతాలోపమే కారణమని పేర్కొనడం గమనార్హం. పురుగుమందుల అవశేషాలతో భారీ లోహాలతో తాగునీరు ప్రమాదకర స్థాయికి చేరింది. పరిమితమైన జల వనరుల వలన ప్రపంచంలోని పేద దేశాలు భవిష్యత్తులో నీటి సమస్యతో సతమతమయ్యే సూచనలు కానవస్తున్నాయి. 1992వ సంవత్సరంలో ఐ.రా.స బ్రెజిల్‌లోని 'రియో డి జెనీరో'లో నిర్వహించిన ఒక సదస్సులో నీటి అవశ్యకత గురించి ఒక తీర్మానం ఆమోదించింది. 1993 మార్చి 22వ తేదీన ప్రప్రథమంగా ప్రపంచ జలదినోత్సవం (వరల్డ్ వాటర్ డే) జరిగింది. అప్పటి నుండి ప్రతీ సంవత్సరం మార్చి 22వ తేదీని ప్రపంచ దేశాలన్నీ జలదినోత్సవంగా పాటిస్తున్నాయి. 2030 నాటికి అందరికీ పరిశుభ్రమైన నీరు అందించడమే ధ్యేయంగా ప్రారంభమైన ప్రపంచ జలదినోత్సవాలు నీటి విలువను గుర్తిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన జలాన్ని అందించడం, నీటి వినియోగాన్ని తగ్గించుకోవడం, వృధాగా కడలిలో కలుస్తున్న నీటిని ప్రాజెక్టులకు నిర్మించడం ద్వారా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. వ్యవసాయంలో శాస్త్రీయ దృక్పథం పెంచుకుని, బిందుసేద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలి. ప్రజలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్‌లో ప్రజలంతా సంఘటితమై వ్యవసాయ క్షేత్రాల్లో కుంటలను తవ్వి భూగర్భ సంపదను పెంచడం అందరికీ ఆదర్శప్రాయం కావాలి. కనుమరుగవుతున్న నాగానది సంరక్షణలో భాగంగా తమిళప్రజలు బావులుతవ్వి వర్షపునీటిని వృధాగాపోకుండాచేసి, భూగర్భజలాలను పెంచి నాగా నదిని పునర్జీవింపచేయడం ప్రశంసనీయం. ప్రతిఒక్కరూ రాబోయేతరాలను దృష్టిలో ఉంచుకుని నీటి అవశ్యకత గురించి వివరించాలి. నీటిని పొదుపుగా వాడుకోవాలి. ఇంకుడు గుంతలు, వాటర్ హార్వెస్టింగ్ వంటి పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్‌ల గణాంకాల ప్రకారం సురక్షితం కాని నీటి వలన ప్రపంచంలో ఐదు సంవత్సరాలోపు బాలలు మిలియన్ల సంఖ్యలో మృత్యువాతపడుతున్నారు. ప్రతీ ముగ్గురిలో ఒకరికి మంచినీరు లభించడం లేదు. అందరికి సురక్షిత నీరు లభించాలని ఐ.రా.స ప్రయత్నం. రాబోయే దశాబ్దంలో నీటి సమస్యలు రెట్టింపు అయ్యే అవకాశాలే అధికం. ప్రపంచంలో 14 శాతం మంది పట్టణ ప్రాంత ప్రజలు రాబోయే ఐదు సంవత్సరాల్లో తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కోబోతున్నారని ఐ.రా.స హెచ్చరిక గమనార్హం. భారత్,చైనా లాంటి అధిక జనాభా గల దేశాలు తాగునీరు, సాగునీటి అవసరాల కోసం భూగర్భజలాలపై ఆధారపడడం వలన భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభం ఏర్పడే అవకాశాలున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలకు రాబోవు పది సంవత్సరాల వరకు నీటి ఎద్దడి పెద్దసమస్య కాకపోవచ్చు. నీటి నిర్వహణ, పర్యవేక్షణలో అగ్రదేశాలు, కొన్ని ఇతర ధనికదేశాలు పాటిస్తున్న విధానాలు ప్రశంసనార్హం. ప్రతీరోజు భారత్‌లో ప్రతి వ్యక్తి సగటున 45 లీటర్ల నీటిని వృధా చేయడం జరుగుతున్నది. సరైన నిర్వహణ పర్యవేక్షణ, అవగాహన లేకపోవడంతో విలువైన జలసంపద వృధా చేయడం జరుగుతున్నది. వాతావరణంలో అవాంఛనీయ మార్పుల వలన ఉష్ణోగ్రతలు పెరగడం సరైన నీటి ప్రణాళికలు లేకపోవడం, నీటి వృధా జనాభా పెరుగుదల, నీటి పర్యవేక్షణలో విఫలం వంటి పలు కారణాలు నీటి సమస్యను పెంచుతున్నాయి. 2050 నాటికిజైపూర్ నగరం పెద్ద నీటి ఎద్దడి నగరంగా మారబోతున్నది. నీటి కొరత అన్ని రంగాలను సంక్షోభంలో నెట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఆర్థిక వ్యవస్థలపైన, ఆరోగ్యంపైన తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఈ నేపథ్యంలో భారతదేశంతోపాటు ఇతర దేశాలన్నీ ప్రత్యామ్నాయ నీటివనరులపై దృష్టిసారించాలి. నీటివనరులు మానవ తప్పిదాలతో తరిగిపోతుంటే,తాగునీటికే కటకటలాడుతున్న పరిస్థితులు ఏర్పడుతుంటే భవిష్యత్తును ఊహించుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవడమే రాబోయే వైపరీత్యానికి విరుగుడు. నీటి వాడకంలో పొదుపు అవసరం. అయితే మనలో మార్పురానంతకాలం ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే. ●

# అమెరికాను నిలువరించడమే చైనా వ్యూహం

కనుమ ఎల్లారెడ్డి

రష్యా,చైనాలు కూడబలుక్కున్నాయి. వ్యూహాత్మక భాగస్వామ్యం అంటూ చైనా బీరాలు పోతోంది. అసలు వ్యూహాత్మకం అంటే ఏమిటి? కలిసి దాడి చేయటమా? లేక అమెరికాను నిలువరించడానికా! అర్థం కాని విషయం. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రష్యాకు వెళ్లడంతో యుద్ధం ఆగిపోతుందా! యుద్ధం ఆగిపోతే అదొక చరిత్ర అవుతుంది. ఈ దిశలో చైనా ప్రయత్నం చేస్తుందా! అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. రెండూ కూడా అగ్రదేశాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలో చర్చించడానికే జిన్‌పింగ్ పర్యటన లక్ష్యంగా ఉంది. పైకి సహకారం అంటుందే తప్ప అసలు విషయం వేరే. ఇదిలావుండగా చైనా అధ్యక్షుడు రష్యాలో పర్యటించడం భారత్‌కు అయిష్టంగానే ఉంది. భారత్‌తో కూడా తాము కలిసి ఉంటామనే విషయాన్ని రష్యా చెప్పినా, చైనా ఎట్టి పరిస్థితిలోనూ భారత్ పేరు ఎత్తదు. ఎందుకంటే రష్యా, భారత్‌లది విశ్వంలోనే బలమైన, అద్భుతమైన స్నేహబంధం ఉందని చైనాకు తెలుసు. రష్యాకు జిన్‌పింగ్ రావడం రాజకీయ ఎత్తుగడే. ఉక్రెయిన్‌కు అమెరికా భారీ సహాయం చేస్తుండడంతో దానికి విరుగుడుగా చైనా, రష్యాకు ఏమైనా యుద్ధ సంబంధ ఆయుధాలు, క్షిపణలు సమకూర్చవచ్చుని తెలుస్తోంది. లేకపోతే అమెరికాను నిలువరించడానికి ఏమైనా రహస్య చర్చలు జరుపుతారా! అనేది తెలియాల్సి ఉంది. ఇటీవల రెండు దేశాలకు చెందిన డ్రోన్లు ఒకరి గగనతలంపైకి రావడంతో వెంటనే రెండు దేశాలు హెచ్చరించుకోవడం తెలిసిందే. రష్యా, చైనా రెండు దేశాలు కలుసుకున్నంత మాత్రానా ఒరిగేది ఏమీ లేదు. అంతర్జాతీయ రాజకీయాలలో ఏ దేశం,



ఎప్పుడైనా, ఎవరితోనైనా పర్యటించవచ్చు. సంభాషించవచ్చు. అయితే చేసుకున్న ఒప్పందాలు, వాటి తీరు ఒక పద్ధతిలో ఉండాలి. చైనా ప్రధానంగా రష్యాతో కలిసి అగ్రదేశాన్ని కట్టడి చేయాలనే మిషతోనే ఉంది. అయితే అది సఫలం కాకపోవచ్చు. రష్యాలో జిన్‌పింగ్ పర్యటించడం అమెరికా నిశితంగా గమనిస్తోంది. వాస్తవానికి చైనాది సహకార ధోరణి ఎంత మాత్రం కాదు. ఇది రష్యాకు బాగా తెలుసు. ఇప్పుడున్న పరిణామాలు ఏమిటంటే ఉక్రెయిన్‌కు అమెరికా మద్దతు ఇస్తుంది. కనుక రష్యాకు కూడా కొన్ని బలమైన ఆయుధాలు, క్షిపణులు ఇవ్వవచ్చేమోనని పరిశీలకుల అభిప్రాయం. అదేజరిగితే యుద్ధం ఉధృతం అవుతుంది. సహకార ధోరణి అని చైనా అంటున్నప్పుడు యుద్ధం ఆపడానికి తీవ్ర కృషి చేయాలి. అప్పుడు రష్యా కూడా తన వాదన వినిపిస్తుంది. రెండు దేశాల మధ్య ఉన్న ప్రధాన అవరోధం ఉక్రెయిన్ నాటోలో చేరడం రష్యాకు ఏ మాత్రం ఇష్టం లేదు. అందుకు చైనా రాయబారం ఎంత వరకు సఫలం అవుతుందో చూడాలి. చైనా చెప్పే సూత్రాలు రష్యా ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించదు. కేవలం చైనాతో కరచాలనం తప్పితే, చైనా మాటలు ఏ పరిస్థితుల్లోను రష్యా అంగీకరించదు. భారత్ చెప్పినట్లు రెండు దేశాలకు ఆమోదమైన శాంతి పరిష్కారం చైనా చూపితే పర్వావలేదు. లేదంటే యుద్ధంఆగదు. రష్యాకు చైనాకు ఒక లోపాయికారీ ఒప్పందం జరిగి రష్యా నుంచి చమురు కొనుగోలు చేయాలనే తలంపుతో చైనా ఉంది. అంతేకాని యుద్ధ పరిష్కారం కోసం కాదు. చైనా ఎప్పుడూ లాభదాయకమైన ఒప్పందం కోరుకుంటుందే కాని తమ దేశ మనుగడకు సరిపోనివి అది ఎంచుకోదు. మొత్తం మీద చైనా అధ్యక్షుడు రష్యాలో పర్యటించడం అగ్రదేశాన్ని నిలువరించడానికే. చైనా దగ్గర ఏ శాంతి ప్రణాళిక లేదు. రష్యాలో చైనా పర్యటనే ఆ దేశ ఆర్థిక అవసరానికే. పనిలో పనిగా అగ్రరాజ్యంపై అవాకులు,చెవాకులు పేల్చి తిరుగుముఖం పడుతుంది. ●

# అగ్ని ప్రమాదాలకు బాధ్యులెవరు?

ఎం.సురేష్‌బాబు

సికింద్రాబాద్‌లోని స్వప్న లోక్‌కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్వప్నలోక్ కాంప్లెక్స్‌లోని 4,5,6,7,8వ అంతస్తుల్లో మొన్న గురువారం రాత్రి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. పది ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పుతున్నా దట్టమైన పొగలు కమ్ముకోవడంతో మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. స్వప్న కాంప్లెక్స్‌లోపల ఆరుగురు యువకులు మంటల్లో చిక్కుకొని మరణించారు. భవనంపై నుంచి కొందరు వ్యక్తులు తమ ఫోన్లలో లైట్ చూపిస్తూ తమను కాపాడాలని కోరినా ఫలితం లేకుండాపోయింది. గత నెలలో నల్లగుట్టలోని దక్కన్ స్పోర్ట్స్ షాప్‌లో అగ్నిప్రమదం సంభవించింది. గత సంవత్సరం సికింద్రాబాద్ క్లబ్లో జరిగిన అగ్ని ప్రమాదానికి క్లబ్ పూర్తిగా కాలిబూడిదైంది. రూబీ హోటల్లో జరిగిన అగ్నిప్రమాదంలో మొత్తం 8మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం వెనుక అసలు కారణాలను అగ్నిమాపక శాఖ వివరించింది. సెల్లార్‌లో ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్‌లో ముందు ఫైర్ వచ్చిందని, అందులోని బ్యాటరీలు పేలిపోవడం వల్ల మంటలు వ్యాపించా యని తెలిపింది. మూడు గంటల పాటు మంటలు ఆర్పేందుకు శ్రమించారు. మొత్తం 8 మంది చనిపోయారు. బోయిగూడ గుజిరీ గోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో బీహార్ రాష్ట్రానికి చెందిన పదకొండు మంది మృత్యువాత పడ్డారు. దేశంలో పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా పారిశ్రామిక భద్రతా విధానాన్ని తీసుకురాకుండా అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులకు మెరు గైన వసతి కేంద్రాలు ఏర్పాటు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు శ్రద్ధ వహించకపోవడంతో కార్మికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. మృతుల కుటుంబాలకు ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా, కాంపెన్సేషన్ దొరకడం లేదు. పరిశ్రమల భద్రత కోసం అలాగే పది మంది కంటే ఎక్కువ కార్మికులు పనిచేసే చోట బలమైన రెగ్యులేటరీ వ్యవస్థను రూపొందించాలి. ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థ ఎందుకూ పనికిరాకుండాపోయింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకునేలా విధానాలు రూపొందించాలి. ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం, థర్డ్‌పార్టీ తనిఖీలు ఉండడం లేదు. ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే రూ.50లక్షల పరిహారం ఇచ్చేలా చూడాలి. అలాగే జనావా సాలలో పరిశ్రమలు, గోదాములు, రద్దీప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే పరిశ్రమల పట్ల ప్రభుత్వం కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పారిశ్రామిక ప్రమాదాలు, గోదాములు, గుజరీ, తుక్కు వ్యాపార సముదాయాల్లో నివారణ చర్యలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించక ఏళ్లు గడుస్తుంది. ప్రమాదాలు జరిగిన తర్వాత పనికిమాలిన సెక్షన్లు విధించడంతో యజమానులు బయటకు వస్తున్నారు తప్ప కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రతినెల పరిశ్రమల్లో భద్రత, ప్రమాదాలు, కాలుష్యనివారణ అంశాలపై విస్తృతంగా చర్చించి నివారణోపాలు వెతకాలి. కొత్తగా ఇండస్ట్రియల్ సేఫ్టీ పాలసీ తీసుకువచ్చి, పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్నీ పటిష్టం చేయాలి. దాదాపు డెబ్బై శాతం వాణిజ్య సముదాయాలు, షాపులు, గోదాములలో ఫైర్ ఎక్సటెంగ్విషర్లు ఉండడం లేదు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు, ఇండస్ట్రియల్ పార్కులను హై రిస్క్‌జోన్లను గుర్తించాలి. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి పరిశ్రమలున్నాయన్న వివరాలు ఇండస్ట్రీయల్ అట్లాసులో పొందుపరచాలి. పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునేవారు కూడా కేటగిరి ప్రకారం ఎక్కడ ఏర్పాటు చేసుకోవాలో నిర్ణయించుకునేలా వివరాలుండాలి. పరిశ్ర మలు కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండు సార్లు ఇచ్చేలా చూడాలి. స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిని ఇండస్ట్రీయల్, గోదాముల సేఫ్టీసంఘంలో బాధ్యులుగా చేర్చాలి. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై ప్రదర్శించాలి. థర్డ్‌పార్టీ తనిఖీలు కూడా వీటిపై ఉండాలి. ఇప్పుడు జరిగిన దుర్ఘటనలో నిరోధకాలు ఉంటే ఆ ప్రమాదం జరిగేదికాదు. ఎవ్వరూ పర్యవేక్షణ చేయకపోవడం వల్లనే ఈ సమస్య వచ్చింది. పాశ్చాత్య దేశాల్లో కాంప్లియన్స్ నివేదిక ఇవ్వకపోతే భారీ జరిమానాలు వేస్తారు. కానీ మన దగ్గర అలాంటి పరిస్థితి లేదు. మనం కూడా ఇలాంటి విషయాల్లో కఠినంగా ఉండాలి. పారిశ్రామిక ప్రమాదాలకు బాధ్యులైన వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. పరిశ్రమల్లో ప్రత్యేక తనిఖీలు దేశంలోని పరిశ్రమల్లో సురక్షిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇందుకోసం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్, బాయిలర్స్ విభాగం ఇన్‌స్పెక్టర్,కాలుష్య నియంత్రణ మండలి ఆర్వో, డిప్యూటీ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ జిల్లా అగ్నిమాపక అధికారి సభ్యులుగా జిల్లా స్థాయి కమిటీని రూపొందించాలి. బాయిలర్స్ విభాగంలో పరిశ్రమల శాఖలో అగ్నిమాపక శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలి. పరిశ్రమల్లో వందరోజుల కొకసారి స్పెషల్ డ్రైవ్ పూర్తి చేసి ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం, ప్రజల కొరకు పోర్టల్‌లో ఉండాలి. విష ప్రమాదకర రసాయనాల తయారీ పరిశ్రమలు, ప్రమాదకర విషపదార్థాలు నిల్వచేసే పరిశ్రమలు, పేలుడు స్వభావం ఉన్న పదార్థాలను నిల్వచేసి, వాటిని తయారు చేసే పరిశ్రమలు విభాగాలుగా వర్గీకరించి పరిశ్రమల్లో, పనిచేసేచోటులో ప్రమాద నివారణకు చర్యలు చేపట్టేలా జిల్లాస్థాయి కమిటీలు రూపొందించుకొని విధిగా తనిఖీ చేయాలి. ●

# రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం లక్ష్యం

## నింగికి గురిపెట్టిన భారత్ బాహుబలి రాకెట్
## షార్ సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ప్రయోగానికి సిద్ధం
## 36 వన్‌వెబ్ ఉపగ్రహాల అమరిక పూర్తి

**శ్రీహరికోట (తడ), మార్చి 21 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం లక్ష్యంగా రెండవ వన్‌వెబ్ ఉపగ్రహాల శ్రేణి ప్రయోగానికి సిద్ధమైంది. గత ఏడాది అక్టోబర్ 23న శ్రీహరికోట నుంచి



యూకెకి చెందిన ప్రైవేటు సంస్థ వన్ వెబ్‌కు చెందిన 36 ఉపగ్రహాలను అంతరిక్షంలో క్షేమంగా చేర్చారు. శ్రీహరికోట నుంచి బాహు బలి రాకెట్‌గా పేరుపొందిన జిఎస్ ఎల్‌వి మార్క్3 అనబడే ఎల్‌విఎం3 రాకెట్ ఈ గగన విజయానికి కారణమైంది. ఇదే తరహా రాకెట్ మళ్లీ ఇస్రో రూపొందించి అదే వన్‌వెబ్ సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను ఈ నెల 26న శ్రీహరి కోట లోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు. ఈ రెండు ప్రయోగాల అనంతరం ఇస్రోకు వన్‌వెబ్ ద్వారా రూ.వెయ్యి కోట్ల వాణిజ్య ఆదాయం సమకూరనుంది. భవిష్యత్‌లో మన భారీ రాకెట్లు మరిన్ని విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించడానికి, తద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జించడానికి ఈ ప్రయోగ విజయం ఉపయోగపడనుంది. ఇప్పటికే షార్‌లో విదేశీ ఉపగ్రహాల శ్రేణిని మన రాకెట్‌లో అనుసంధానం చేశారు. ఎల్‌విఎం3 లోని మూడు దశలను విజయవంతంగా అనుసంధానం చేసి ప్రయోగ వేదికకు తరలించారు. ఇందులో మొదటి దశ రెండు అతిపెద్ద స్ట్రాపాన్ బూస్టర్లు కాగా, రెండవ దశలో ద్రవ ఇంధ నం నింపుతారు. మూడవ దశ అతిశీతల ఇంధనంతో కూడిన క్రయోజెనిక్ దశను ఏర్పాటు చేశారు. పైభాగంలో అతిపెద్ద హీట్‌షీల్డ్ మధ్య 36 ఉపగ్రహాలను భద్రంగా అమర్చారు. ప్రస్తుతం రాకెట్‌కు సంబంధించి తుది పరీక్షలను జరుపుతున్నారు. బుధవారం మరిన్ని తనిఖీల అనంతరం ఈ నెల 23న లాంచ్ రిహార్సల్స్ జరుపుతారు. 24న లాంచ్ ఆథరైజేషన్ బోర్డ్, మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశాలు పూర్తి చేస్తారు.

25న ఉదయం 9 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తారు. 24 గంటల కౌంట్‌డౌన్‌లో ముఖ్యంగా రెండో దశ ద్రవ ఇందనాన్ని నింపి అన్ని వ్యవస్థలను సరిచూసుకుంటారు. 26న ఉదయం 9 గంటలకు ఈ రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు, వన్‌వెబ్ సంస్థ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఇప్పటికే షార్‌ను చేరుకొని రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో నిమగ్నమయ్యారు.



# థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుపై ఒడిశా బెంగాల్ సిఎంల భేటీ

## ఒడిశాలో మమతా బెనర్జీ మూడు రోజుల పర్యటన

**న్యూఢిల్లీ, మార్చి 21:** బిజెపి, కాంగ్రెస్సేతర మూడోకూటమి ఏర్పాటుపై కీలక ప్రతిపక్షాలు చకచకా పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే యుపి సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ కోల్‌కత్తాపర్యటించి మమతా బెనర్జీని కలిసి చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఒడిశాలో మూడురోజుల పర్యటనకు వస్తున్న బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఒడిశా ముఖ్యమంత్రి బిజుజనతాదళ్ అధినేత నవీన్‌పట్నాయక్‌తో మూడో కూటమిపరంగా విస్తృత చర్చలుజరపనున్నారు. అలాగే ఈ నెలాఖరులోనే మమతా బెనర్జీ ఢిల్లీకి కూడా వెళతారని అంచనా. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే మమతా ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్, బిజెపియేతర కూటమి ఏర్పాటుచేసి 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి దూకుడును కట్టడిచేయాలన్న ప్రధాన లక్ష్యంతోనే మమతా టూర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మమతా బెనర్జీ కనీసం ఎనిమిది మంది ప్రతిపక్ష పార్టీల నాయకులను కలుసుకుని చర్చలు జరపాలని నిర్ణయించారు. వీరంతా గతంలో ప్రధానిమోడీకి కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపై ప్రయోగించి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని లేఖలు రాసిన వారే కావడం విశేషం. వీరిలో బిఆర్‌ఎస్ చీఫ్ కె చంద్రశేఖర్‌రావు, ఎన్‌సిపి చీఫ్ ఫరూక్ అబ్దుల్లా, ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్, శివసేన నేత ఉద్ధవ్‌థాకరే, ఆప్‌నేత అరవింద్‌కేజ్రీవాల్, ఆర్జెడినేత తేజస్వియాదవ్ తదితరులున్నారు. అయితే కాంగ్రెస్, జెడిఎస్; జెడియు, సిపిఎం వంటివి ఈలిస్టులో లేవు. కేరళ సిఎం పినరయి విజయన్ వేరుగా ప్రధానిమోడీకి లేఖలురాసారు. సిపిఎం నాయకుడు ఒకరు మాట్లాడుతూ తమ పార్టీ మూడోఫ్రంట్ ఏర్పాటుపై అంత ఆసక్తిచూపించడంలేదని, దీనివల్ల విపక్ష కూటమి మొత్తంగా చీలి నట్లవుతుందని అన్నారు. అయితే థర్డ్‌ఫ్రంట్ ఏర్పాటుపై టిఎంసిఎంపి సుదీప్ బంధోపాధ్యాయ్ గత వారంలో అదేమీ లేదని కొట్టిపారేసారు. మమతా బెనర్జీ ప్రాంతీయ పార్టీలతో చర్చలు జరుపుతారని, అయితే ఇవన్నీ బిజెపిని ఓడించగలిగిన దమ్మున్నపార్టీలు మాత్రమే నన్నారు. అయితే ప్రాంతీయ పార్టీలన్నీ కలిసి పొత్తులు ఏర్పాటుచేసుకని వాటి పట్టును పెంచుకోగలిగితే బిజెపి కూడా మూడో ఫ్రంట్‌ఏర్పాటును స్వాగతిస్తుందని రాజకీయ నిపుణులు చెపుతున్నారు. ఒడిశా, తెలంగాణ, యుపి, ఇతర నాయకులను కలిసి చర్చలు జరుపుతున్న మమతా బెనర్జీ ప్రయత్నాలు మంచిదేనని అయితే బిజెపికి లాభం కలుగుతుందన్న విశ్లేషనలు కూడా లేకపోలేదు. వీటిలో మమతా బెనర్జీ ప్రధాన లక్ష్యం రాష్ట్రాల్లో ఉన్న పార్టీల కూటమిని ఏర్పాటుచేయడంద్వారా బిజెపిని పూర్తిస్థాయిలో కట్టడిచేయడమేనని రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న సమావేశాలకు టిఎంసి ప్రతినిధులు హాజరుకావడం లేదు. బడ్జెట్ సమావేశాల్లోనే ఖర్గే ఏర్పాటుచేసిన సమావేశాలకు టిఎంసి దుమ్మాకొట్టింది. తరచూ ఈ రెండుపార్టీల ప్రతినిదులు చేస్తున్న విమర్శలుచూస్తే ఈ రెండింటిమధ్య అంతరాలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే పార్టీ అంతర్గత సమావేశంలో మమతా బెనర్జీ ప్రసంగిస్తూ రాహుల్ గాంధీని హీరోగా చూపిస్తూ పార్లమెంటు సమావేశాల్లో బిజెపి ప్రధాన సమస్యలను పక్కదారిపట్టిస్తోందని వెల్లడించారు. అంతే కాకుండా ఆమె శతాధిక వర్గ పార్టీకి బిజెపితో తెరవెనుక ఒప్పందం ఉందని, కాంగ్రెస్ లోక్‌సభా పక్షనేత ఆధిర్‌రంజన్‌చౌదరి తరచూ బెనర్జీపై చేస్తున్న విమర్శలను కూడా ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు.

ఆధిర్‌రంజన్‌చౌదరి ఇటీవలే షాకింగ్ వ్యాఖ్యలుచేసారు. టిఎంసి మోడీతో ఒప్పందంచేసుకుందని, రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీల ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఈ ఒప్పందం జరిగిందని ఆరోపించారు. మోడీ మార్గ దర్శకత్వంలోనే మమతా మాట్లాడుతునానరని చెప్పారు. ఇడి, సిబిఐ దాడులనుంచి తప్పించు కునేందుకు ఆమె కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు.

అయితే కాంగ్రెస్‌పార్టీ మాత్రం ఇవేమీ పట్టించుకోవడంలేదు. కాంగ్రెస్‌ను కాదని ఆవిర్భవించే యాంటిబిజెపి కూటమి భారత్‌లో చెలామణీ కావడం కష్టమేనన్న భావనలో ఉంది.

# కొవిడ్ మూలాలు బహిర్గతం చేసే బిల్లుపై బైడెన్ సంతకం

**వాషింగ్టన్, మార్చి 21:** కొవిడ్ మూలాలకు సంబంధించి వుహాన్ ల్యాబ్‌పై సేకరించిన ఇంటెలిజెన్స్ సమాచారాన్ని బహిర్గతం చేసే బైపార్టీషన్ బిల్లుపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకం చేశారు. దీంతో కొవిడ్ మూలాలకు సంబంధించి అమెరికా ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వర్గాలు సేకరించిన రహస్య సమాచారం బయటపెట్టేందుకు అవకాశం లభించింది. ఇప్పటికే ఈ బిల్లును అమెరికా కాంగ్రెస్‌లోని సెనెట్, రిపబ్లికన్లు, ఆమోదించారు. చైనాలోని వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీపై సేకరించిన సమాచారాన్ని బహిర్గతం చేయాలని ఈ బిల్లు సూచిస్తోంది. అక్కడ జరిగిన పరిశోధనలతో కొవిడ్ వ్యాప్తికి ఉన్నసంబంధాలను ఈ ఇంటెలిజెన్స్ వెల్లడించే అవకాశం ఉంది. కాకపోతే వీటి వివరాలను వెల్లడించే క్రమంలో సున్నితమైన సోర్సులను, ఇంటెలిజెన్స్ సంస్థ అనుసరించిన పద్ధతులను బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు. ఇప్పటికే అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కొవిడ్ మూలాలపై భిన్నాభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. చాలా సంస్థలు ల్యాబ్‌నుంచి లీకైనట్లు చెబుతుంటే, మరికొన్ని మాత్రం జంతువుల నుంచి పాకినట్లు పేర్కొంటున్నాయి. ఇప్పటికే అమెరికాలో కొవిడ్ కారణంగా 11 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో తాజా బిల్లుపై బైడెన్‌సంతకం చేస్తూ,'కొవిడ్ మూలాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని మా ఇంటెలిజెన్స్ సంస్థలు సమీక్షిస్తాయి. వీటిల్లో వుహాన్ ల్యాబ్‌కు సంబంధించినవి కూడా ఉన్నాయి. ఈ బిల్లును అనుసరించి మార కార్యవర్గం వీలైనంత ఎక్కువ సమాచారాన్ని బహిర్గతం చేస్తుంది. జాతీయ భద్రతకు ప్రమాదకరంగా మారే సమాచారం మాత్రమే మా ప్రభుత్వం రహస్యంగా ఉంచుతుంది' అని పేర్కొన్నారు. కరోనా వైరస్ పుట్టిన స్థానం చైనాలో ఓ ల్యాబ్ నుంచే జరిగిందని అమెరికాకు చెందిన ఎనర్జీ డిపార్ట్‌మెంట్ ఓ నివేదికలో పేర్కొంది. గతంలో అమెరికాకు చెందిన వివిధ డిపార్ట్‌మెంట్లు కొవిడ్ పుట్టుకపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేశాయి. ఎనర్జీ డిపార్ట్‌మెంట్ కూడా గతంలో నిర్దిష్టంగా చెప్పలేకపోయింది. కానీ తాజాగా ఇచ్చిన 5 పేజీల నివేదికతో ఎనర్జీ డిపార్ట్‌మెంట్ కూడా చైనా వైపే వేలెత్తి చూపింది. తన నెట్‌వర్క్‌లోని ల్యాబ్‌ల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా దీనిని తయారు చేసింది. గతంలో అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ కూడా చైనాలో ల్యాబ్ నుంచి ప్రమాదవశాత్తు వైరస్ లీకై ఉంటుందని అభిప్రాయపడింది. మరోవైపు అమెరికా కాంగ్రెస్‌లోని రిబబ్లికన్లు కొవిడ్ పుట్టుకపై మరింత సమాచారం తెప్పించేందుకు బైడెన్ కార్యవర్గం మరిన్ని వనరులను మోహరించాలని డిమాండ్ చేస్తున్నాయి.

# అమృతాఫడ్నవీస్‌ను బెదిరించిన వ్యక్తి అరెస్ట్

## 72 గంటలు..750 కిలోమీటర్ల ఛేజింగ్!

**ముంబయి, మార్చి 21:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి అమృతాఫడ్నవీస్‌ను బ్లాక్‌మెయిల్ చేయడానికి యత్నించిన కేసులో ప్రధాన నిందితుడు అనిల్ జైసింఘానీని పోలీసులు అరెస్ట్ చేశారు. సినీఫక్కీలో జైసింఘానీ తప్పించుకునేందుకు యత్నించగా..చివరికి అతడిని వడోదర సమీపంలోని కోలాల్ వద్ద ఆదివారం రాత్రి అరెస్ట్



చేశారు. ' ఆపరేషన్ ఎజ్జె పేరుతో పోలీసులు చేపట్టిన ఛేజింగ్‌కు 72 గంటల సమయం పట్టింది. 750 కిలోమీటర్లమేర అతణ్ని వెంటాడారు. ఈ ఆపరేషన్ సందర్భంగా జైసింఘానీ తన వద్ద ఉన్న ఫోన్లను మారుస్తూ రెండుసార్లు మస్కాకొట్టి తప్పించుకోగలిగాడని సైబర్‌పోలీస్ డిసిపి బాలాసింగ్ రాజ్‌పుత్ పేర్కొన్నారు. మహారాష్ట్రలోనే అతిపెద్ద క్రికెట్ బుకీగా పేరున్న జైసింఘానీపై 15 కేసులున్నాయి. జైసింఘానీ మొబైల్ లొకేషన్‌ను తొలిసారి గుజరాత్‌లో శుక్రవారం గుర్తించారు. మరుసటిరోజు అతడు సూరత్‌లో ఉన్నట్లు గుర్తించారు. చివరికి కొలాల్ సమీపంలో అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. జైసింఘానీ సిమ్‌కార్డుల నుంచి ఫోన్లు చేయడు. ఇంటర్నెట్ ఆధారిత విఓఐపి కాల్స్ మాత్రమే చేస్తాడని పోలీసులు తెలిపారు. జైసింఘానీ కుమార్తె అనిక్ష తన తండ్రిని కేసుల నుంచి బయటపడేయాలని అమృతాను కోరింది. అందుకు రూ.కోటి ఇస్తానని చెప్పింది. అమృత నిరాకరించారు. దాంతో, కొన్ని మార్ఫింగ్ వీడియోలతో అమృతను బెదిరించేందుకు యత్నించింది. తనకు రూ.10 కోట్లు ఇవ్వాలని అనిక్ష డిమాండ్ చేసింది. బ్లాక్‌మెయిల్, బెదిరింపులకు సంబంధించి అనిక్షపై అమృత కేసు పెట్టారు. అనిక్షను గురువారమే పోలీసులు అరెస్ట్ చేశారు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు బుకీగా పని చేసే జైసింఘానీ..తాను కేసుల్లో చిక్కుకోకుండా పోలీసులకు భారీగా లంచాలు ఇస్తాడు. లంచాలు తీసుకున్న వీడియోలు చూపించి పోలీసులను కూడా బెదిరించేవాడని చెబుతున్నారు. ఎన్‌సిపి తరఫున కార్పొరేటర్‌గా కూడా పని చేశాడు. అతడి వద్ద ఖరీదైన పెంపుడు కుక్కలు ఉన్నాయి. పోలీసులు అతని ఇంటికి వెళ్తే..వాటిని వారిపైకి వదిలి భయపెట్టేవాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 917, మృతి ముగ్గురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,96,338

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 917 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,96,338కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,59,182 మంది కోలుకోగా 6350మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,806కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,39,737కి చేరగా,79,90,001 మంది వరకు కోలుకున్నారు. 1,48,428మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,422కి చేరింది.అందులో 67,59,031మంది కోలుకున్నారు.71,595మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,453కి చేరింది.అందులో 40,34,519 మంది కోలుకున్నారు.40,318మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,601కి చేరింది.అందులో 35,57,188 మంది కోలుకున్నారు.

# జపాన్ ప్రధానికి పానీపూరీ రుచి చూపించిన మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 21:** భారత పర్యటనకు వచ్చిన జపాన్ ప్రధాని ఫుమియో కిషిదకు మన దేశ వంటకాలను రుచి చూపించారు ప్రధాని నరేంద్ర మోడీ. భారత్‌లో ఫేమస్ స్ట్రీట్ ఫుడ్ అయిన పానీపూరీని కిషిదకు తినిపించారు. మన పానీపూరీ రుచి జపాన్ ప్రధానికి ఎంతగానో నచ్చిందంటున్నారు. ఇరు దేశాల ప్రధానులు ఢిల్లీలోని బుద్ధ జయంతి పార్క్‌ను సందర్శించినపుడు ఈ ఘటన జరిగింది.



ఇరువురు ప్రధానులు ఉద్యానవనమంతా కలియదిరుగుతూ ముచ్చటించారు. అనంతరం అక్కడి ఫుడ్ స్టాళ్ల వద్దకు వెళ్లి భారతీయ అల్పాహార వంటకాలు, పానీయాలను రుచి చూశారు. ఆ సందర్భంగా కిషిదకు పానీ పూరీ గురించి చెప్పి దాని రుచి చూపించారు. అది ఇష్టపడిన కిషిద ఇంకోటి కావాలని అడిగారు. పానీపూరీతోపాటు ఫ్రైడ్ ఇడ్లీ, మామిడితో చేసిన షర్బత్‌ను కిషిద రుచి చూశారు. అందకు సంబంధించిన వీడియో, ఫోటోలను ప్రధాని తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# దయచేసి బడ్జెట్ ఆపొద్దు మోడీజీ

## ప్రధానికి కేజ్రీవాల్ లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం, కేంద్రం మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ సారి ఢిల్లీ బడ్జెట్‌రెండు వర్గాల మధ్య తాజా ప్రతిష్టంభనకు కారణమైంది. దీనిపై ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాశారు. బడ్జెట్‌ను ఆపొద్దని అందులో కోరారు. 75యేళ్ల స్వతంత్ర భారత



చరిత్రలో ఇలా ఒక రాష్ట్రస్థాయి బడ్జెట్‌ను ఆపడం ఇదే మొదటిసారి. మీరెందుకు ఢిల్లీ ప్రజల పట్ల ఆగ్రహంతో ఉన్నారు. బడ్జెట్‌ను అడ్డుకోవద్దని ఢిల్లీ ప్రజలు రెండు చేతులు జోడించి కోరుతున్నారు అని ఆ లేఖలో పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం లేదని కేజ్రీవాల్ వెల్లడించారు. అందుకు కేంద్రప్రభుత్వ వైఖరే కారణమని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజా లేఖను రాశారు. ప్రస్తుతం ఢిల్లీ బడ్జెట్ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా వద్ద నిలిచిపోయింది. ఆప్ ప్రభుత్వం ప్రకటనలపై చేసిన ఖర్చు, ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయకపోవడం, దేశ రాజధాని నగరంలో అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు తక్కువగా ఉండడం వంటి పలు అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కోరామని కేంద్ర హోం శాఖ వెల్లడించింది. వీటికి సమాధానం ఇస్తూ బడ్జెట్ ప్రతులను మళ్లీ పంపాలని కోరినట్లు చెప్పింది. నాలుగు రోజులుగా సమాధానాల కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించింది. కేంద్రం వద్ద బడ్జెట్ నిలిచిపోయిందని, మంగళవారం దానిని ప్రవేశ పెట్టడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఉండ వని కేజ్రీవాల్ ప్రక టించారు. దాంతో కేంద్రం నుంచి ఈ స్పందన వచ్చింది. ఇదిలా ఉండగా, కేంద్రం లెవనెత్తిన ప్రశ్నలు అసంబద్ధ మైనవని, తమను ఇబ్బంది ఎట్టేందుకే ఈ విధంగా వ్యవహ రిస్తున్నారని ఢిల్లీ ఆర్థిక మంత్రి కైలాశ్ గహ్లోత్ ఆరోపిస్తున్నారు.

# అమెరికా ప్రభుత్వంలో మరో భారత సంతతి మహిళకు కీలక బాధ్యతలు

**వాషింగ్టన్, మార్చి 21:** అమెరికా ప్రభుత్వంలో మరో భారత సంతతి మహిళకి కీలక పదవి దక్కింది. యుఎస్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కమిషన్ డిప్యూటీ చీఫ్‌గా నిషా దేశాయ్ బిస్వాల్‌ను ఎంపిక చేస్తూ బైడెన్ ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు వైట్ హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఒబామా హయాంలోనూ బిస్వాల్ కీలక బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో ఆమె దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాలకు సంబంధించి అసిస్టెంట్ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌గా పనిచేశారు. విదేశాంగ విధానం, అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ఆమె 30 యేళ్లకుపైగా అనుభవం గడించారు. ప్రస్తుతం బిస్వాల్, అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతృత్వంలోని ఇంటర్నేషనల్ స్ట్రాటజీర, గ్లోబల్ ఇనీషియేటివ్స్ కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు.



# విపక్షాలన్నీ ఏకమైనా బిజెపిని ఓడించలేవు

## ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్

**న్యూఢిల్లీ, మార్చి 21:** వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిదే విజయం ఖాయమని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ తన అభిప్రాయం స్పష్టంచేసారు. విపక్షాల ఐక్యత బిజెపిని ఏమీ చేయలేదన్నారు. విపక్షాలు అన్నీ ఏకమైనా వాటిమధ్య సిద్ధాంతపరమైన తేడాలున్నాయని, వాట ఐక్యత కూడా స్థిరంగా ఉండదని కిశోర్ అన్నారు. విపక్షాలైక్యత అంటే కేవలం ఆయా పార్టీలనాయకులు కలవడం మాత్రమేనని అన్నారు. విపక్షాలు బిజెపిని ఓడించాలంటే ముందుగా హిందూత్వ జాతీయ వాదం సంక్షేమాన్ని అర్థంచేసుకోవాల్సి ఉంటుందని ఇది త్రీలెవెల్ పిల్లర్ అన్నారు. వీటిలో కనీసం రెండింటిని విపక్షాలు అధిగమించకపోతే బిజెపిని అవి కనీసం సవాల్‌కూడా చేయలేవని అన్నారు. హిందూత్వ సిద్ధాంతంపై పోరాడాలంటే విపక్షాలు తమ సిద్ధాంతాలను ఏకంచేయాలని ఎవరి సిద్ధాంతం వారిది అనుకుంటే బిజెపిని ఓడించలేవని పికె అన్నారు. గాంధీవాది, అంబేడ్కరైట్స్, సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఏదైనాసరే సిద్ధాంతం అనేది చాలా ముఖ్యమని అయిఏత ఈ సిద్ధాంతాలవల్లనే ప్రజల నమ్మకాన్ని సాధించడం అంత సులువు కాదన్నారు. తనది మహాత్మాగాంధీ భావ జాలమని బీహార్‌లో తాను చేపట్టిన జనసూరజ్ యాత్ర లక్ష్యం కూడా గాంధీ కాంగ్రెస్‌ను మళ్లీ తీసుకువచ్చేందుకు చేసే ప్రయత్నమేనన్నారు. విపక్షాలు ఏకం కావడం, నాయకులు కలవడం గురించే మీడియా మాట్లాడుతుంటుందని పీకే అన్నారు. ఎవరు ఎవరితో కలిసి లంచ్‌చేసారు. ఎవరు ఎవరిని టీకి పిలిచారనేది చూస్తుంటారని, తాను మాత్రం సిద్ధాంతాలపరంగా ఎలాంటి మార్పు ఉందనే కోణంలోనే చూస్తానన్నారు. సిద్ధాంతాలప్రకారం విపక్షాలన్నీ ఏకం కావడం వీలుకాని అంశమని, అందుకే విపక్షాలు బిజెపిని ఓడించే అవకాశమే లేదన్నారు.

# 80 వేలమంది పోలీసులు ఏం చేస్తున్నారు?

## అమృత్‌పాల్ తప్పించుకోవడంపై హైకోర్టు ఆగ్రహం

**చండీగఢ్, మార్చి 21:** ఖలిస్థాన్ సానుభూతిపరుడు,‌వారిస్ పంజాబ్‌ద్దె అధినేత అమృత్‌పాల్‌సింగ్..పంజాబ్ పోలీసుల కళ్లుగప్పి పారిపోవడంపై పంజాబ్,హర్యానా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై స్థాయీ నివేదికను తమకు సమర్పించాలని ఆదేశించింది. '80 వేలమంది పోలీసులున్నారు. వారంతా ఏం చేస్తున్నారు..? అమృత్‌పాల్‌సింగ్ ఎలా తప్పించుకున్నాడు.? అని పంజాబ్ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఇది రాష్ట్ర పోలీసులు, నిఘా వైఫల్యమని పేర్కొంది. అమృత్‌పాల్‌ను పట్టుకునేందుకు పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టామని, అతని సహచరులు 120మందిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు కోర్టుకు వివరణ ఇచ్చారు. అమృత్‌పాల్ పంజాబ్ సరిహద్దులు దాటి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నవేళ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు అమృత్‌పాల్‌సింగ్ ఆచూకీ కోసం పోలీసులు చేపట్టిన ఆపరేషన్‌పై పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తొలిసారి స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు, దేశ పురోగతే తన ప్రాధాన్యాలని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు



తీసుకుం టామని హెచ్చ రిం చారు. దేశ వ్యతిరేక శక్తులను వదిలి పెట్టబో మన్నారు.ఈ ఆపరేషన్ విషయంలో మూడుకోట్లమంది పంజాబ్ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నారు. వారందరికీ ధన్యవాదాలు. తాజా పరిణామాల మధ్య రాష్ట్రంలో అవాంఛనీయ ఘటనలు జరిగినట్లు ఒక్క నివేదిక కూడా రాలేదు. ప్రజలు శాంతి, అభివృద్ధిని కోరు కుంటున్నారనేందుకు ఇదే నిదర్శన్నం అని మాన్ మంగళవారం ఓ వీడియో సందేశం విడుదల చేశారు.

# సొసైటీ ఎన్నికల్లోను యుపిలో బిజెపి హవా!



**లక్నో, మార్చి 21:** ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక సహకార పరపతి సొసైటీలకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ హవా కొనసాగింది. సుమారు 80శాతం సొసైటీలలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లను బిజెపి కైవసం చేసుకుంది. రాష్ట్రంలో సొసైటీలపై 2020 సంవత్సరంవరకూ సమాజ్‌వాదిపార్టీకి మంచి పట్టు ఉండేది. మొత్తం 46,773 విభిన్న సహకార సొసైటీలకు ఎన్నికల ప్రక్రియ రానున్న కొన్ని నెలల్లో పూర్తికానుంది. ఛైర్మన్,వైస్‌ఛైర్మన్ పదవులకు ఆదివారం కీలక ఎన్నికలు జరిగాయి. మొత్తం 7148 సొసైటీలకు ఎన్నికలకు జరిగితే బిజెపి 6450 సొసైటీల్లో విజయం సాధించింది. సమాజ్‌వాదిపార్టీ 500 సొసైటీల్లో విజయం సాధిస్తే మిగిలిన సొసైటీల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలిచారు. రాష్ట్రంలో ఎక్కువమంది రైతులు గ్రామీణ సొసైటీల్లో సభ్యత్వం పొంది ఉన్నారు. వీరికి ఎరువులు, విత్తనాలు, రుణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మరింత చేదోడు వాదోడుగా నిలుస్తున్నాయి. బిజెపి హవా సాగించిన కొన్ని జిల్లాల్లో నిరసనలు కూడా వ్యక్తం అయ్యాయి. జలౌన్, బరేలి జిల్లాల్లో ఎన్నికల నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తాయి, మధ్యయుపిలో సమాజ్‌వాదిపార్టీకి పట్టుగా ఉన్న ప్రాంతాల్లోకూడా బిజెపి చొచ్చుకునిపోయింది. రెండు కీలకపదవుల్లో 80శాతం బిజెపి అబ్యర్థులే విజయం సాధించారు. కాన్పూర్ డివిజన్, ఎతావా, కన్నౌజ్, ఔరైయా, ఫరుక్కాబాద్ జిల్లాల్లో యాదవ్ ఓట్ల బ్యాంకు అధికంగా ఉన్నప్పటికీ అక్కడ బిజెపి హవాచాటింది. బదౌన్‌జిల్లాలో బిజెపి మద్దతున్న అభ్యర్థులు నూరుశాతం గెలిచారు. మొత్తం 132 సొసైటీల్లో వారిదే హవా కొనసాగింది. సహకారమంత్రి జెపిఎస్ రాథోర్ సొంత జిల్లా అయిన షాజహాన్‌పూర్‌లో పార్టీ మద్దతున్న అభ్యర్థులు మొత్తం 115 సొసైటీల్లో 111 గెలిచారు. జూన్‌మధ్యస్తం వరకూ కూడా ఈ సహకార ఎన్నికలు కొనసాగుతాయి. లక్నోలోని 81 ప్రాథమిక సహకార సొసైటీల్లో బజిపి 61సొసైటీల్లో గెలుపుసాధించడం విశేషం.

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన విదేశీ పార్టీ బిజెపి

## వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రత్యేక కథనం

**న్యూఢిల్లీ, మార్చి 21:** బిజెపి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన విదేశీ రాజకీయ పార్టీ అని అమెరికా వాల్‌స్ట్రీట్‌జర్నల్ కథనం ప్రచురించింది. వాల్టర్ రస్సెల్‌మీడ్ రాసిన ఈ కథనంలో భారత్‌లో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ అత్యంత శక్తివంతమైన విదేశీ రాజకీయ పార్టీగా కొనసాగుతోందని ప్రస్తావించారు. 2014లో ఉన్న విజయాలతర్వాత 2019లో కూడా అదే విక్టరీని నమోదుచేసింది. 2024 ఎన్నికలకు ఇపుడు అదేస్థాయి విజయావకాశాలకోసం ఇప్పటినుంచే వ్యూహాలు అమలుచేస్తోందని రస్సెల్ తెలిపారు. అంతేకాకుండా ఆర్థికపరంగాశక్తివంతంగాను, జపాన్ తర్వాత ఇండోపసిఫిక్‌ప్రాంతంలో అంతేస్థాయి ప్రభావవంతమైన దేశంగా మారుతోందని వివరించారు. చైనాశక్తియుక్తులను కట్టడిచేయడంలో అమెరికా సహాయం లేకుండానే భారత్ నెట్టుకొస్తోందని, భవిష్యత్తు మొత్తంకూడా బిజెపిదే అవుతుందని రస్సెల్ తన కథనంలో ప్రస్తావించారు. ఎక్కువశాతం



భారతీయులకు ఒంటబట్టని రాజకీయ వ్యూహంనుంచి ఆవిర్భవించిందని, హిందూత్వ నాగరికతతో ఆధునీకరణ దిశగా భారత్‌లో ముందుకు పోతోందన్నారు. ముస్లిం సాంప్రదాయాల ప్రకారమే బిజెపి కూడా పాశ్చాత్య సరళీకృత విధానాలను కొంతవరకూ వ్యతిరేకిస్తోంది. చైనా తరహాలోనే ఇపుడు భారత్ ప్రపంచంలో గ్లోబల్ సూపర్‌పవర్‌గా అవతరించే వ్యూహంతో ముందుకుపోతోందన్నారు. ఇజ్రాయిల్‌లో లీకుడ్‌పార్టీ తరహాలో బిజెపి మార్కెట్ సానుకూల ఆర్థికవిధానాలను అనుసరిస్తోందని, సామ్యవాద సిద్ధాంతాలను పక్కనపెట్టి సరళీకృత విధానాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అయితే కొంతమేర జనాభా ఆర్‌ఎస్‌ఎస్ ప్రభావం బిజెపిపై ఎక్కువ ఉందని, జాతీయ స్థాయిలో హిందూ జాతీయ సంస్థగా పనిచేస్తూ బిజెపి నాయకత్వానికి దగ్గరగా కొనసాగుతోందని, ఈ విధానం కొంత మేర జనాభాకు ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈశాన్యంలోని క్రిస్టియన్ ప్రభావవంతమైన రాష్ట్రాల్లోకూడా ఇటీవల బిజెపి తన సత్తాచూపించిందని ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి షియా ముస్లింల మద్దతును రాబట్టుకోగలిగిందని వాల్‌స్ట్రీట్ జర్నల్‌కథనంలో వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు కుల వివక్షకు వ్యతిరేకంగాపనిచేసి కొంతమేర పార్టీని పటిష్టంచేసుకోగలిగారనిరచయిత అభిప్రాయం. ఇపుడున్న పరిస్థితులను బట్టిచూస్తే ఆర్‌ఎస్‌ఎస్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పౌరసమాజంగా మారుతోందని, గ్రామీణ, పట్టణ ప్రాంత అభివ1ద్ధిపథకాల్లోను, ఆధ్యాత్మిక మతపరమైన విద్యల్లోను, పౌరులను ఎక్కువ భాగస్వాములను చేసుకోగలుగుతోందని వేలాదిగా ఉన్న సంస్థ వలంటీర్లు జీవితంలోని అన్ని కోణాల్లోను ప్రజలను ప్రభావితంచేయగలుగుతున్నట్లు రచయిత ఉటంకించారు.

# పార్లమెంటు ఉభయసభల్లో వాయిదాల పర్వం

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఆదాని, రాహుల్‌గాంధీలపై కొనసాగుతున్న వివాదంతో పార్లమెంటు సమావేశాలు మళ్లీ వాయిదాపడ్డాయి. లండన్‌లో కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ భారత ప్రజాస్వామ్యంపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అధికార బిజెపి, ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై జెపిసి దర్యాప్తుజరిపించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇరుపక్షాల వాదనల మధ్య పార్లమెంటు ఉభయసభల సమావేశాలు రెండో విడత ఏమాత్రం సజావుగా సాగలేదనే చెప్పాలి. సమావేశాలు ప్రారంభంనుంచి ఇరుపక్షాలు వాదనలతో లేవడంతో పార్లమెంటు మధ్యాహ్నం రెండు గంటలవరకూ వాయిదాపడింది. బిజెపి సభ్యులు ఎగువసభలో మరింత నిరసన ప్రకటించడంతో సభా కార్యక్రమాలు పూర్తిగా స్తంభించిపోయాయి. లోక్‌సభ కూడా విపక్ష పార్టీలప్రతినిధులు చేపట్టిన నిరసనలతో దిగుబసభకూడా వాయిదాపడింది. ఆదానిగ్రూప్ షేర్ల అవకతవకలపై సమగ్ర దర్యాప్తుజరిపించాల్సిందేనని,మోడీ ఆదాని కుంభకోణంపై నోరువిప్పాలంటూ పట్టుబట్టాయి. మాకు జెపిసి కావాలి అంటూ విపక్షాల ఎంపిలు పట్టుబట్టారు. స్పీకర్ ఓంబిర్లా నిరసన తెలుపుతున్న ఎంపిలకు పదేపదే విజ్ఞప్తిచేస్తూ శాంతించాలని తమతమ స్థానాల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రశ్నోత్తరాల సమయంలోనే వీటిని చేపడతామని, అప్పటికీ అవకాశం ఇవ్వనిపక్షంలో వెల్‌లోకి వచ్చినా సహేతుకంగా ఉంటుందని, ముందు సభా కార్యకలాపాలను సాగనీయాలని ఓంబిర్లాకోరారు.

# పార్లమెంట్ స్తంభించడానికి కేంద్ర ప్రభుత్వమే కారణం

## ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది

### ప్రతిపక్షాలు అన్యాయాన్ని ప్రశ్నిస్తే సిబిఐ, ఇన్‌కంటాక్స్, ఇడి దాడులు

### జివో నెంబర్ 1 ను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

### విలేకర్ల సమావేశంలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి.రాఘవులు

**కదిరి, మార్చి 21 ప్రభాతవార్త:** దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్‌లో చర్చించ కుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ సమయాన్ని వృథా చేస్తున్నారని పార్లమెంట్ స్తంభించడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వమే కారణమని కేంద్ర సిపిఎం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆరోపించారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు చర్చింకుండాన ఇరంతరం పార్లమెంట్‌ను వాయిదా వేస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రశ్నిస్తే సిబిఐ, ఇన్‌కం ట్యాక్స్, ఈడీ దాడులు జరిపిస్తున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం విడ్డూరంగా అభ్యంతర కరంగా ఉందని విమర్శించారు.



పార్లమెంట్‌ను సజావుగా నడిపించాల్సిన బిజెపి పార్టీనే పక్కదోవ పట్టిస్తోందని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత ప్రధానమంత్రి నరేంద్రమోదీ వహించాలన్నారు. ప్రజల సొమ్మును కాజేసిన అదాని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాయింట్ పార్లమెంట్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేంద్ర ప్రభుత్వం నిఘా సంస్థలను వాడు కుంటోందని ఆరోపణలు గుప్పిం చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సి న బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో పూర్తి స్థాయిలో వైఫల్యం చెందారని ఆరోపణలు గుప్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశ్యారు. జీఓ నెంబర్ 1ను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సి న బాద్యత రాజకీయ పార్టీలపై ఉందని గుర్తు చేశారు. ఇష్టాను సారంగా వైకాపా సర్కారు వ్యవహరిస్తోందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. అకాల వర్షంతో ఆరు గాలం పండించిన పంటలు పూర్తిగా నీటి పాలు అయ్యాయని దీంతో పెట్టుబడి రాక అప్పులపాలై రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంట నష్ట పరిహారం రైతులకు అందజేసి ఆదుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఆయన అకాల వర్షంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యంచెప్పారు. ప్రభుత్వంపై పోరాడి పరిహారం అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు జివిఎల్.నరసింహులు, బడా సుబ్బిరెడ్డి, సాంబశివ, బాబ్‌జాన్, జగన్‌మోహన్, ముస్తక్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శుభములను అందించే శోభకృత్ నామ సంవత్సరం

# నేడు తెలుగు సంవత్సరాది



**జగ్గయ్యపేట, మార్చి 21, ప్రభాతవార్త :** ఆదిత్యుని (సూర్యుని) ముప్పయి ఏడవ నామం శోభకృతు. ఈశ్వరుని నిత్యం ఆరాధించటం, ధర్మాన్ని ఆచరించేందుకు ప్రతినబూనటం శుభకృతు నామ సంవత్సరంలో ఆచరించాల్సి న కర్తవ్యంగా ప్రాచీన శాస్త్రాలు ప్రవచిస్తున్నాయి. తెలుగు సంవత్సరంలో ప్రధమ మాసమైన చైత్రంలో మొదటి శుక్ల పక్షమున మొదటి తిథి పాడ్యమినాడే ఉగాదిని పెద్ద పండుగగా జరుపుకోవటం తెలుగువారి విశిష్ట సంప్రదాయం. ఈనెల 22వ తేదీ ఉగాది పర్వదినం. సూక్ష్మ ప్రపంచంలోని దైవిశక్తుల స్పందనలను అందుకునేందుకు ఈపండుగ రోజు అనుకూలమైన సమయం. చాంద్రమానాన్ని పాటించే తెలుగువారికి ఉగాదితో నూతన సంవత్సరం ప్రారంభం అవుతుంది. దుష్టశిక్షణ-శిష్టరక్షణ కోసం ఈఉగాదిని జరుపుకోవటం యుగయుగాలుగా కొనసాగుతోన్నట్లు శాస్త్రాలు చెబుతున్నాయి. ఋతువుల్లో మొదటిదైన వసంత ఋతువు ప్రారంభం రోజున ఉగాది రావటం విశేషం. వేప పువ్వు, మామిడికాయ ముక్కలు, కొత్త చింతపండు, బెల్లం, ఉప్పు, కారం షడ్రుచుల కలయికతో తయారయ్యే ఉగాది పచ్చడిని ప్రసాదంగా దైవానికి సమర్పించి స్వీకరించటం ద్వారా దీని ప్రభావం తిరిగి ఉగాది వచ్చేవరకు ఆవ్యక్తి శరీరంపై ఉంటుందనేది ప్రగాఢ నమ్మకం. ఉగాది సందర్భంగా గృహాలంకరణలు, గడపలకు మామిడి తోరణాలు అలంకరించటం ద్వారా గృహశోభను ఇనుమడింపజేస్తారు. ఉగాది నాడు పంచాంగ శ్రవణమే ఆరాధన. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలనేవి పంచాగాలు. ఒక శుభకార్యంగాని, ధర్మ కార్యంగాని చేయాలంటే తిథి, వార నక్షత్రాదుల ఉనికి గమనించి అది మనకు యోగమైనప్పుడే నిర్వహించటం ఆచారంగా కొనసాగుతోంది. తిథి, వారాదులను నిత్యం స్మరించటం తిథి : శ్రేయస్సును, వారం : ఆయుర్వృద్ధిని, నక్షత్రం : పాప పరిహారం, యోగం : రోగ నివారణను, కరణము : కార్యసిద్ధిని కలిగించం ద్వారా పంచాంగ ఫలం ఉత్తమమైనదని శాస్త్రోక్తి. బ్రహ్మ సృష్టిని ఉగాది నుండి ప్రారంభించినట్లు ప్రతీతి. వసంత శోభను కళ్ళకు కట్టినట్లు చూపించిన మహాకవి కాళిదాసు తాను రచించిన ఋతుసంహారంలో ఈవసంత శోభచే అంతటా బాగా ప్రకాశించే అగ్నితో సమానమైనదని, వాయువుతో కదులుతున్న కుసుమస్తబకములచే వంగినవి అయిన పలాశ (మోదుగ) వనాలతో వ్యాప్తమైన ఈభూమి ఎర్రని చీరను ధరించినట్లు శోభిల్లుతుందని ఆయన మనోహరంగా వర్ణించారు. ఉగాది నాడు రామాయణ పఠనం విశేష ఫలం అందిస్తుందని విజ్ఞులు చెప్తున్నారు. పురాణాల్లో శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చిన రోజు, శ్రీరామచంద్రుడు రావణుని సంహరించి పట్టాభిక్తుడైన రోజు, ఇంద్రుడిచ్చిన జయమాల విజయుడై వసురాజు తిరిగి వచ్చిన రోజు. వరాహమిహిరుడు పూర్వనామధేయం ఆర్యభట్టు తొలిపంచాంగం ఆవిష్కరించిన రోజు చైత్ర శుద్ధ పాడ్యమి ఈరోజు ఉదాది. ఈహేవలంబి ఉగాది నాటికి కలియుగం ఆరంభమైన తర్వాత 5,124 ఏండ్లు పూర్తికాగా నేటి ఉగాది నుండి 5,125వ సంవత్సరం ఆరంభం అవుతోందని శాస్త్రాలు చెప్తున్నాయి. 1904 తర్వాత 1963 ఆతర్వాత 2023 నేడు శోభకృతు నామసంవత్సరం వచ్చింది. ఉత్తరాయణ, దక్షిణాయనములుగా వ్యవహరించే ఆయన ద్వయ సంయుతం యుగం (సంవత్సరం) కాగా ఈ యుగానికి ఆది యుగాది అయ్యింది. సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా ఉగాదిని ఉదహరిస్తుంటారు. అదే సంవత్సరాది. సంస్కృతి-ఆచారాలను భావి తరాలకు అందించే వారధులుగా సంవత్సరాదిని భారతీయ సంస్కృతి పునర్జీవ ఉగాదిగా జరుపుకోవటం అందరి కర్తవ్యం కావాలి మరి !

బలుసుపాడు శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులకు కలకత్తాకు చెందిన డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కారాన్ని ఈనెల 22వ తేదీన నేపాల్ తొలి ఉపాధ్యక్షులు పరమానంద్ ఝా బలుసుపాడు శ్రీగురుధామ్‌కు స్వయంగా విచ్చేసి అవార్డును ప్రధానం చేయనున్నారు. ఫౌండేషన్ ప్రతినిధి ప్రదీప్ కన్నల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో విశిష్ట వ్యక్తులుగావున్న మందేష్ భగవత్, శ్రీకల్కిభగవాన్, శ్రీవికాస్ డి పాండ్‌లతోపాటు పలువురు మాతాజీలు కూడా ఈవేడుకకు హాజరుకానున్నారు. రెండున్నర దశాబ్దాలకు పైగా శ్రీగురుధామ్ ధర్మక్షేత్రం వేదికగా శ్రీశివానందగురు ట్రస్టు ఆధ్వర్యంలో విశేషమైన ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక సేవలు అందిస్తున్న వెంకటరమణ-వసంతలక్ష్మి దంపతుల ఔన్నత్యాన్ని గుర్తించిన సంస్థ అవార్డును ప్రకటించింది. ఉగాది పర్వదినాన ఉదయం గం.9లకు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలోగల కైలాసగిరి మండపంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లుచేశారు. ఈసందర్భంగా విశిష్ట అతిధుల రాకతో పోలీసులు ప్రొటోకాల్ అమలుచేస్తూ ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో ఈనెల 22వ తేదీ ఉదయం ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లు శివానందగురు కల్చరల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ప్రతినిధులు తెలిపారు.

ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు శ్రీగెంటేల వెంకటరమణ- వసంతలక్ష్మి గురు దంపతుల ఆధ్వర్యంలో ఉదయం గం.6.30లకు సద్గురు సన్నిధానంలో రుద్రాభిషేకం, హోమం, ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి, గం.8.30లకు ఆత్మీయ విశిష్ట అతిధులకు పూర్ణకుంభంతో స్వాగతం గం.9లకు ఉగాది ఉత్సవ పురస్కార సభ, గురుదేవుల అనుగ్రహభాషణ, అనంతరం ప్రసాద వితరణ జరుగుతాయని ట్రస్టు ప్రతినిధులు వివరించారు.

# మహారాష్ట్రలో రైలు మార్గం పనులు

## రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్లకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, మార్చి 21 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా న్యూఢిల్లీ, షిర్డిలకు వెళ్లే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మహారాష్ట్రంలోని, సెంట్రల్ రైల్వే షోలాపూర్ డివిజన్ దోన్డ్-మన్మాడ్ సెక్షన్‌లోని బేలాపూర్-చితాలీ-పుస్టంభ రైల్వేస్టేషన్ల మధ్య జరుగుతున్న రైలు మార్గం సాంకేతిక (నాన్ ఇంటర్లాకింగ్) పనుల కారణంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా షిర్డి, న్యూఢిల్లీలకు వెళ్లే రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. ఈ నెల 27న సోమవారం మైసూర్ నుంచి సాయినగర్ షిర్డికు బయలుదేరే నెంబర్ 16217 షిర్డి ఎక్స్‌ప్రెస్, ఈ నెల 28న మంగళవారం సాయినగర్ షిర్డి నుంచి మైసూరుకు బయల్దేరే నెంబర్ 16218 మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. అలాగే ఈ నెల 26, 27 తేదీల్లో బెంగుళూరు నుంచి న్యూఢిల్లీ వెళ్లే నెంబర్ 12627 కర్ణాటక సూపర్ పాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, న్యూఢిల్లీ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 12628 కర్నాటక సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు పూణే, లోనవాల, వసాయిరోడ్, బరోడా, రత్లాం, బైరాఘడ్‌ల మీదుగా మళ్లించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్లలో అదనపు బోగీల ఏర్పాటు

**గుంతకల్లు రైల్వే, మార్చి 21 ప్రభాతవార్త:** ప్రస్తుతం వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్లకు అదనంగా మరో ఎసి బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 23న గురువారం హైదరాబాద్, కాచిగూడ నుంచి బెంగుళూరు, యలహంకకు బయల్దేరే నెంబర్ 17603 ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23న గురువారం నుంచి, బెంగుళూరు యలహంక నుంచి హైదరాబాద్, కాచిగూడ వెళ్లే నెంబర్ 17604 ప్రశాంతి నిలయం ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈ నెల 24 నుంచి ఒక ఎసి రెండో తరగతి బోగీలను ఏర్పాటు చేశారు. అలాగే తిరుపతి నుంచి వాస్కోడిగామాకు ఈ నెల 23న గురువారం బయల్దేరే నెంబర్ 17419 ఎక్స్‌ప్రెస్‌కు, ఈ నెల 24న వాస్కోడిగామాకు బయల్దేరే నెంబర్ 17420 వాస్కో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు 3-ఎసి బోగీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కాణిపాకం దేవస్థానం అభివృద్ధిపై మంత్రి సమీక్ష

## - మే 1 నుండి 10 వేల మందికి అన్నప్రసాద వితరణ

## - పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రీన్ సిగ్నల్

**కాణిపాకం, మార్చి 21 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అభివృద్ధిపై రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మంగళవారం అమరావతిలో సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో రాష్ట్ర దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి, కమీషనర్ హరి జవహర్‌లాల్, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు, దేవస్థానం ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఈఈ వెంకట నారాయణ, దేవాదాయశాఖ అధికారులతో కలసి ఆలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. దినదినాభివృద్ధి చెందుతున్న కాణిపాకం ఆలయ దర్శనార్థం తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేస్తోంది. ఈమేరకు మాస్లర్ ప్లాన్ ద్వారా కోట్లాది రూపాయల వ్యయ అంచనాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో మరో మారు మాస్లర్ ప్లాన్ అమలుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆలయ ఛైర్మన్, ఈఓలు మంత్రికి వివరించారు. అలాగే ప్రస్తుతం మాస్లర్ ప్లాన్ అమలులో భాగంగా దేవస్థానంలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదనలను వీరు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఆలయ దర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య రోజుకు రోజుకు పెరుగుతుండడంతో ప్రతి రోజూ 10 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేసేందుకు అనుమతి వంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకురావడంతో ప్రస్తుతం నూతన అన్నదాన భవన్ నిర్మాణంలో వున్నందున దేవస్థానం సామూహిక కళ్యాణ మండపంలో మరమ్మతులు చేపట్టి మే నెల 1 నుండి 7 వేల మంది భక్తులకు అన్నదానం చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. అలాగే



కాణిపాకం ఆలయ మాస్టర్‌ప్లాన్‌పై చర్చిస్తున్న మంత్రి కొట్లు సత్యనారాయణ.

ప్రస్లుతం గణేష్‌సదన్(100 గదుల సత్రం) ను పడగొట్టి భక్తులు వేచి వుండేందుకు క్యూకాంప్లెక్స్‌ను సుమారు 15 కోట్లుతో నిర్మించేందుకు మంత్రి అంగీకరించినట్లు తెలుస్తోంది. దీనితో పాటు శ్రీశైలం సత్రం వద్ద విఐపీ కాటేజీల నిర్మాణం, బస్టాండు, కమ్మర్షియల్ కాంపెక్స్ నిర్మాణ ప్రతిపాదనలకు మంత్రి అమోదం తెలిపినట్లు తెలిసింది. అదేవిధంగా చిల్డ్రన్స్ పార్క్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను మాస్టర్‌ప్లాన్ ద్వారా అమలు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లు అవసమైనా మంజూరు చేస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ హామీ ఇచ్చినట్లు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి ప్రభాతవార్తకు వివరించారు. ఈసమావేశంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా సాగిన లోకేష్ పాదయాత్ర

## వెంట నడిచిన టిడిపి నాయకులు, కార్యకర్తలు

## పాదయాత్రతో టిడిపిలో నూతనోత్సాహం

**నల్లమాడ మార్చి 21 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా కదిరి నుంచి ప్రారంభమై నట్టమాడ మండలం పులగంపల్లి మీదుగా ఓడీసీ మండలం వనుకువారిపలి వరకు 14కిలోమీటర్ల పొడవునా కొనసాగింది. ఉదయం 10-45గంటలకు కదిరి వద్ద పాదయాత్ర ప్రారంభించిన నారా లోకేష్ ముత్యాలచెరువు గ్రామ సమీపాన ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి మద్యాహ్నం చేరుకున్నారు. ముత్యాలచెరువు వద్ద పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలంలోకి చేరుకోగానే అక్కడే వేచి ఉన్న మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నారాలోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. అక్కడికి సమీపంలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రంలో మధ్యాహ్నం 3గంటల వరకు లోకేష్ విశ్రాంతి తీసుకున్నారు. మధ్యాహ్నం 3గంటలకు తిరిగి పాదయాత్ర ప్రారంభించిన లోకేష్ పులగంపల్లి క్రాస్‌కు చేరుకోగానే మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి ఆధ్వర్యంలో క్రేన్ యంత్రం సాయంతో గజమాలతో లోకేష్‌కు సత్కరించారు. పులగంపల్లిలో ముస్లీం మహిళలతో సంభాషించిన లోకేష్ స్వయంగా వారితో సెల్ఫీలు తీసుకున్నారు. అక్కడి నుంచి మిట్టపల్లికి చేరుకొని అక్కడ వికలాంగులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వికలాంగుల సమస్యలు అన్నీ పరిష్కరిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అక్కడినుంచి పాదయాత్రగా వనుకువారిపల్లి సమీపాన ఏర్పాటు చేసిన బస కేంద్రానికి లోకేష్ చేరుకున్నారు. లోకేష్ వెంట మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపి నిమ్మలకిష్టప్ప, ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరాం, సామకోటి ఆదినారాయణ, పెదరాసు సుబ్రమణ్యం, వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, సంగా సుధాకర్,యువ నాయకుడు జగిలేటి మహేష్, సలాం, బుట్టినాగభూషణం నాయకుడు, పుట్లరవి, మైలేశంకర్ తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు. దారి పొడవునా లోకేష్‌ను చూసేందుకు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు యువత ఆసక్తి చూపారు. యువత కేరింతలు, డప్పు వాయిద్యాలు, కార్యకర్తల నినాదాల నడుమ పాదయాత్ర ఆద్యాంతం ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగింది. లోకేష్ పాదయాత్ర విజవంతం కావడంతో టీడీపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# అంతుచిక్కని వ్యాధితో అల్లాడుతున్న ఇరువురు చిన్నారులకు సిఎం జగన్మోహనరెడ్డి భరోసా

## - తక్షణ సాయంగా రూ.1 లక్ష మంజూరు



తక్షణ సహాయం కింద సిఎం మంజూరు చేసిన లక్ష రూపాయల చెక్కును అందజేస్తున్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను.

**జగ్గయ్యపేట, మార్చి 21, ప్రభాతవార్త :** అంతుచిక్కని వ్యాధితో వైద్యసహాయం కోసం నిరీక్షిస్తున్న ఇరువురు చిన్నారులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి భరోసా కల్పిస్తూ తక్షణ సాయం కింద రూ.1 లక్ష మంజూరుచేశారని పేర్కొంటూ ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను-విమలాభాను దంపతులు చిన్నారుల తలిదండ్రులకు మంగళవారం తమ నివాసంలో చెక్కు అందజేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన రంగుల పనిచేసుకుంటే జీవించే గాదే సురేష్-గాయత్రి దంపతుల ఇరువురు చిన్నారులు వేదశ్రీ దుర్గ లాస్య ప్రియ, పుట్టుకతోనే అంతుచిక్కని (కంజెనిటికల్ మైస్తేనియా సిండ్రోమ్) వ్యాధితో బాధపడుతున్న వైనం గురించి పాఠకులకు తెలిసిందే. వైద్య సహాయం, ఆర్థిక సహాయం కూడా అందించేందుకు సిఎం భరోసా ఇచ్చారని యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా బాలికల తలిదండ్రులు సురేష్-గాయత్రి సిఎం జగన్మోహనరెడ్డికి, ఉదయభాను-విమలాభాను దంప తులకు, యువనేత వెంకటకృష్ణప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నారా దేవాన్ష్ పేరున అన్నప్రసాదం వడ్డింపు

**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనవడు నారాదేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తిరుమలలోని అన్నప్రసాద భవనంలో ఒకరోజుభక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఇందుకు 33లక్షల రూపాయలు విరాళాలను నారాదేవాన్ష్ పేరున టిటిడికి అందించారు. ప్రతి ఏటా మార్చి 21న చంద్రబాబునాయుడు మనవడు పేరున ఈ అన్నప్రసాదం వడ్డింపు జరుగుతుంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం,రాత్రి అన్నప్రసాదాల వితరణ టిటిడి చేపడుతుంది.

# జి-20 సదస్సు ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్న నగర మేయర్ గొలగాని



**విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త** నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టిత్మకంగా చేపడుతున్న జి-20 సదస్సు ఏర్పాట్ల వివరాలను నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, అదనపు కమిషనర్స్ వర్మ, డాక్టర్ బి సన్యాసిరావుల డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ దామోదర్ నుండి జి-20 పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ జి-20 సదస్సుకు దేశ విదేశాల నుంచి సుమారు 200మంది అతిథులు వస్తున్నందున వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

నగరంలో ఇప్పటికే సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని అవి దాదాపు పూర్తయ్యాయిని మిగిలిన పనులను ముద్ధ ప్రాతిపదికన చేపట్టి రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అతిథులు ప్రయాణించే మార్గాలలో విద్యుత్ అలంకరణ, గ్రీనరీ, ఆకర్షణీయమైన పెయింటింగ్ తో తీర్చిదిద్దాలని పారిశ్రుధ్యం ప్రాంతాలను తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేయలని వినియోగించలేని కేబుల్ వైర్లను ఎలక్ట్రికల్ పోల్స్‌ను తొలగించి మిగిలిన కేబుల్ వైర్‌లు వేలాడకుండా క్రమబద్ధీకరరించాలని భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్డు మార్జన్లో వేయకుండా నిఘా ఉంచాలన్నారు. వివాఖ తీర ప్రాంతం మరింత ఆకర్షణంగా ఉండే విధంగా చూడాలనాన్నరు. అతిథులు జీవీఎంసీకి సంబంధించిన ప్రాజెక్టులను తిలకించేందుకు చర్యలు చేపట్టి నగర కీర్తిని పెంచాలని అధికారులను ఆదేశించారు.

# శోభకృత్ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలి

## - గుంటూరు ఎంపి గల్లా జయదేవ్

**గుంటూరు, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజానీకానికి శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ పేర్కొన్నారు.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో అన్నివర్గాలకు చెందిన ప్రజలందరూ బాగుండాలని ఆ భగవంతుడ్ని కోరుకుంటున్నానని అన్నారు. శ్రీ శోభకృత్ నామ ఉగాది శాంతి, శ్రేయస్సు,సామరస్యం, సంతోషాన్ని కల్గించాలని, ఉగాది పచ్చడి జీవితంలోని 6 వైవిధ్యమైన అభిరుచులు తీపి, చేదు,కారం, పులుపు, వగరు వంటి అభిరుచులతోపాటు ఏడాది పొడవునా జీవితంలో ఆనందభరితంగా ఉండాలని, నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి వ్యవసాయ వృద్ధి జరగాలని, షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది తెలుగు లోగిళ్లలోనూతన సంవత్సర శోభను తెస్తూ కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్‌కు నాందిపలకాలని కోరుకుంటూ, ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రంలో స్వల్ప భూకంపం

## ఇళ్ల నుండి పరుగులు తీసిన స్థానికులు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** తెలంగాణలో భూకంపం సంభవించింది. రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లాలో మంగళవారం భూ ప్రకంపనాలు ఏర్పడ్డాయి. జిల్లాలోని కౌటాల, బెజ్జూరు, చింతలమానేపల్లి మండలాల్లోని పలు ప్రాంతాల్లో మంగళవారం కొన్ని సెకన్ల పాటు స్వల్పంగా భూమి కంపించింది. దీంతో స్థానికులు భయాందోళనలకు గుర య్యారు. ఇళ్లలో నుండి ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. కొద్దిసేపు భూ ప్రకం పనలు సంభవించినట్లు స్థానికులు తెలిపారు. కాగా ఆసిఫాబాద్ జిల్లా లో కౌటాల, బెజ్జూరు, చింతల మానేపల్లి మండలాలు గోదావరికి ఉపనది అయిన ప్రాణహిత నది ఒడ్డున మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్నాయి. మరోవైపు తెలంగాణ సరిహద్దు పంచుకున్న మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా పరిధిలో కొన్ని ప్రాంతాలోలన కూడా ఒక సెకను పాటు భూమి కంపించినట్లు సంబంధిత గ్రామాల ప్రజలు చెబుతున్నారు. గతంలో కూడా బెజ్జూర్, కౌటాల, చింతలమానేపల్లి మండలాల్లో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. తరచూ ఇలా భూ ప్రకంపనలు చోటు చేసుకుంటుండటంతో స్థానికులు భయాందోళనలకు గురవు తున్నారు.

# విశాఖ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మేయర్, జివిఎంసి కమిషనర్

**విశాఖపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:** శ్రీ శుభోకృత నామ సంవత్సరంలో నగర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ పి రాజాబాబు, ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ శ్రీ శోభాకృత్ నామసంవత్సరములో ప్రజలకు మంచి చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఉగాది అనగా నక్షత్ర గమనం అని చైత్ర శుద్ధ పాండ్యమినాడు ఉగాది వస్తుందని నూతన సంవత్సరంగా రాశిఫలాలు, గ్రహస్థితులు తెలుసుకోవడం అని అంతేకాకుండా విధాత జగత్‌ను సృష్టించాడని తెలిపారు. మంచి చెడు తెలిపే ఉగాది పచ్చడి తెలుగింట ప్రతిఒక్కరూ తింటారని పేర్కొన్నారు.

## 1,540 ఆశా పోస్టుల భర్తీ

### మేడ్చల్‌లో అత్యధికంగా 974 పోస్టులకు అనుమతి

### డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య శాఖను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో పెద్ద సంఖ్యలో ఆశా పోస్లును భర్తీ చేయనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 1,540 ఆశా పోస్టుల భర్తీకి అనుమతిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ ఎస్ఏఎం రిజ్వీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, నేషనల్ హెల్త్ మిషన్ మిషన్ డైరక్టర్ నివేదిక ఆధారంగా జీహెచ్ఎంసీ పరిధిలో 1540 ఆశా పోస్టులను భర్తీ చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లాలో 323, మేడ్చల్ జిల్లాలో 974, రంగారెడ్డి జిల్లాలో 243 ఆశా పోస్టులను భర్తీ చేయనున్నట్టు తెలిపారు. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను డిస్ట్రిక్టన సెలక్షన్ కమిటీ ద్వారా చేపట్టనున్నట్టు ఉత్తర్వులో స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆశా పోస్టుల భర్తీ ప్రక్రియను కొనసాగించనున్నారు.

### వేల కోట్లు ఎగవేతదారులను వదిలేసి..

# మహిళపై బిజెపి నేతల ప్రతాపం

- వాడిన సెల్‌ఫోన్లను ఎమ్మెల్సీ కవిత ఇడికి అప్పగించారు: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 21:** ఎమ్మెల్సీ కవిత తాను ఏ ఫోన్లను ధ్వంసం చేయలేదని గతంలోనే చెప్పారని.. తాను వాడిన సెల్‌ఫోన్లను ఇడికి అప్పగించారని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. కవిత ఫోన్లు ధ్వంసం చేశారని ఆరోపించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహా బిజెపి నేతలు ఇప్పుడు ఏం చెబుతారని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పిన కిషన్‌రెడ్డి సహా ఆ పార్టీ నేతలంతా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తాను ఏ తప్పుచేయలేదు కాబట్టి కవిత భయపడటం లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే బిఆర్ఎస్, కెసిఆర్‌ను ఎదుర్కోలేక తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బిజెపి నేతలు ఒక మహిళపై వారి ప్రతాపం చూపిస్తున్నారని మండిపడ్డారు. వేల కోట్లు ఎగవేసిన నీరవ్ మోడీ, లలిత్ మోడీలను కేంద్రం ఎందుకు వదిలేసిందని ప్రశ్నించారు. నీరవ్ మోడీ, లలిత్ మోడీ, విజయ్ మాల్యా ఎక్కడు న్నారన్న ఆయన.. దేశ సంపదను దోచుకుని లండన్ పారి పోయిన వారిని ఎందుకు రప్పించట్లేదని నిలదీశారు. లక్షల కోట్లు కొల్లగట్టిన కేసులను వదిలేసి రూ.100 కోట్ల స్కామ్ అంటూ మహిళపై కేసులు పెడుతు న్నారని దుయ్య బట్టారు. ఒక మహిళ అని కూడా చూడకుండా గంటల కొద్దీ కూర్చోబెట్టి వేధిస్తున్నారని మంత్రి ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే స్కామ్ అని ఎలా అంటారని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దేశంలో పరిష్కారం కాని ఎన్నో సమస్యలు ఉన్నాయని, అలాంటి వాటిపై దృష్టి సారించాలని హితవు పలికారు. బిజెపిని ప్రశ్నించిన వారిపైనే ఐదారు వేల కేసులు పెట్టారన్న శ్రీని వాస్‌గౌడ్... ఆ పార్టీలో చేరగానే వదిలేశారని తెలిపారు. కమలం పార్టీలో చేరగానే అవినీతి పరులు శుద్ధి అయ్యారా అని మంత్రి నిలదీశారు. బిఆర్ఎస్, కెసిఆర్‌ను ఎదుర్కోలేక తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని, అయినా భయపడేది లేదన్నారు.




మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ఇ-కుబేర్ పెండింగ్ బిల్స్ వెంటనే చెల్లించాలి

### లేదా 24న ట్రెజరీ ఆఫీసుల ముందు హెల్త్ ఎంప్లాయిస్ ధర్నా

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్స్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, పీఆర్సీ ఎరియర్స్ బిల్లులు, ప్రావిడెంట్ ఫండ్ లోన్లు, పార్ట్‌ఫైనల్స్, సరెండరల్ లీవులు, ఫిక్స్ టూర్ అలవెన్సులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఇ-కుబేర్‌లో నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం వలన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట సోర్సిర్ ఉద్యోగులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యాదనాయక్ తెలిపారు. ఇ- కుబేర్‌లో పెండింగ్ బిల్లులను ఈ నెల 23లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదా 24న జిల్లా ట్రెజరీ కార్యాలయాల ముందు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అధ్వర్యంలో ధర్నా చేస్తున్న నేపథ్యంలో వారితోపాటు తమ యూనియన్ 24న జరిగే ట్రెజరీ కార్యాలయాల ముందు ధర్నాలో పాల్గొనబోతున్నట్టు స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 21:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 23పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,287 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5122 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,87,681 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,986 మంది కోలుకోగా (99.49శాతం) మంగళవారం 52 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 190కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 10 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## కన్నతల్లికి సపర్యలు చేయలేక చంపి సంపులో పడేసిన కసాయి కొడుకు

**వనపర్తి ప్రతినిధి, మార్చి 21, ప్రభాతవార్త:** కన్న తల్లిని చంపి సంపులో పడేసిన ఘటన మండలంలోని అమడబాకుల గ్రామంలో జరిగింది. శంకరమ్మ(64) అనే వృద్ధురాలును తన కొడుకు రాములు, కోడలు శివమణి హత్యచేసి ఇంటి ముందు ఉన్న సంపులో పడేశారు. గ్రామస్తుల సమాచారం మేరకు.. శంకరమ్మ కొన్ని రోజులుగా నడవలేని స్థితిలో ఉండడంతో దీన్ని భరించలేని కుమారుడు రాములు సోమవారం రాత్రి హత్యచేసి సంపులో పడే శాడు. ఉదయం గ్రామస్తులు, చుట్టుపక్కల వారు శంకరమ్మ కనిపించక పోవడంతో ఇంటి ముందు ఉన్న సంపులో గమనించారు. సంపులో పడిన శంకరమ్మ మృతదేహాన్ని బయటికి తీసారు. శంకరమ్మను హత్య చేయడంతో ఆగ్రహానికి గురైన గ్రామస్తులు కొడుకు రాములు, కోడలును దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కూతురు బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు.



శంకరమ్మ (ఫైల్)

## కూతురి ప్రేమవివాహం నచ్చక తల్లి ఆత్మహత్య

**హైదరాబాద్ (మూసాపేట), మార్చి 21, ప్రభాతవార్త:** కుమార్తె ప్రేమ వివాహం చేసుకుందని తట్టుకోలేక ఓ తల్లి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గోనుగుంట శ్రీనివాసరావు భార్య నిర్మల, కొడుకు సాయితేజ, కూతురు నిహారికతో కలిసి జయానగర్ కాలనీ, కూకట్‌పల్లిలో 10 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. సోమవారం ఉదయం 8 గంటలకు ఎప్పటిలాగే శ్రీనివాసరావు ఆఫీస్‌కు వెళ్లాడు. సాయితేజ సాయంత్రం 6 గంటలకు తండ్రికి ఫోన్‌చేసి బెడ్‌రూం తెరవడం లేదని, తాళంవేసి ఉందని చెప్పాడు. ఇంట్లో మరో తాళంతో తలుపు తెరిచి చూడగా నిర్మల (45) చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతున్నదని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. నిహారిక తన కాలేజ్ మెట్ అయిన రాజ్‌కుమార్‌ని ప్రేమించి తమకు ఇష్టం లేకపోయిన వివాహం చేసుకుం దని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్‌రూమ్‌కు సెంట్రల్‌లాక్ చేసుకుని ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకుందని, ఈ విషయంలో తమకు ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

## పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన 8 మందిని తక్షణమే విడుదల చేయాలి

**హైదరాబాద్(సైఫాబాద్), మార్చి 21, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని దమ్మాయిగూడ బాలాజీ నగర్‌లో నివాసం ఉంటున్న ఘనపురం చంద్రమౌళి, అతని కుమారుడు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో ఆరుగురిని అరెస్టుచేసిన పోలీసులు వారిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. పోలీసులు అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని, ఉపాను రద్దు చేయాలని సంఘం కోరింది. మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు పి.ఎం.రాజు తదితరులు మాట్లాడుతూ ఈ నెల 19, 20 తేదీల్లో పోలీసులు ప్రజల ఇళ్లమీదపడి అరెస్టుల పరంపర కొనసాగించడాన్ని తీవ్రంగా ఖండించారు. దీంతో కుటుంబసభ్యులు భయభ్రాంతులకు గురవుతన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20వ తేదీ ఉదయం 11 గంటలకు చంద్రమౌళి ఇంటికి మఫ్టీలో ఇద్దరూ పోలీసులు, మరో ఇద్దరూ పోలీస్ డ్రస్‌లో ఇంట్లో చొరబడ్డారని ఆరోపించారు. అతన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళుతుండగా మార్గమధ్యంలో అతని కుమారుడు ఘనపురం పృధ్వీరాజ్‌ను కూడా పోలీసులు అరెస్టుచేసి తీసుకువెళ్లారని వారు ఆరోపించారు. వారికి మావోయిస్టులతో ఎలాంటి సంబంధం లేదని అయినప్పటికీ పోలీసులు బలవంతంగా అరెస్టుచేసి తీసుకువెళ్లారని చెప్పారు. వారికి మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని పోలీసులు రుజువు చేయగలిగితే వెంటనే రుజువు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారిని కోర్టులో హాజరుపరచాలని డిమాండ్ చేశారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అకాల వర్షం, వడగండ్లతో నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు మంగళవారం లేఖ రాసినట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, నాయకులు అరిబండిప్రసాదరావు, మూడ్ శోభన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షం, వడగండ్ల వానతో 5 లక్షల ఎకరాల్లో రూ. 1250 కోట్ల పంటనష్టపోయిందని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసిందని తెలిపారు. కానీ వాస్తవానికి పంటనష్టం ఇంతకన్నా రెట్టింపుగా ఉంటుందని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20వేల పరిహారం ఇవ్వాలని లేఖలో కోరారు. ఈ నెల 16 నుంచి 20 వరకు కురిసిన వర్షాల మూలంగా 25 జిల్లాల్లో దాదాపు 7 లక్షల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని వారు పేర్కొన్నారు. వరి, మొక్కజొన్న, పుసుపు, మిరప, జొన్న, నువ్వులు, పొద్దుతిరుగుడు, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని లేఖలో గుర్తు చేశారు. పుచ్చ, కర్బూజా, మామిడి పంట తోటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. పిడుగులు పడటంతో ఎద్దులు, గొర్రెలు, మేకలు చనిపోయాయని .. అలాగే పిడుడుపాటుతో కొత్తగూడెం మండలంలో ధరంసోత్ శంకర్ మరణించాడని సీఎంకు రాసిన లేఖలో తెలంగాణ రైతు సంఘం నేతలు గుర్తు చేశారు. రాష్ట్రంలో పంటనష్టం రూ. 2000 కోట్లుగా ఉంటుందని సంఘం నేతలు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. వాస్తవ గణాంకాలను సేకరించి పంటనష్టం జరిగిన రైతులకు పరిహారం అందించాలని సీఎంకు రాసిన లేఖలో తెలంగాణ రైతు సంఘం నేతలు కోరారు.

**ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తెలంగాణ రైతు సంఘం లేఖ**

## పేపర్ లీకేజీపై సిఎం కెసిఆర్ స్పందించాలి

### ప్రగతిభవన్ ముట్టడికి ఎబివిపి యత్నం.. అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై సిఎం కెసిఆర్ స్పందించాలని ఏబివిపి మంగళవారం ప్రగతిభవన్ ముట్టడికి ఎబివిపి కార్యకర్తలు యత్నించింది. దీంతో పదులసంఖ్యలో ప్రగతిభవన్‌కు చేరుకున్న ఎబివిపి కార్యకర్తకార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కార్యకర్తలు పోలీసులమధ్య తీవ్రమైన వాగ్వాదం జరిగింది. ఈనేపథ్యంలో పలువురు ఎబివిపి కార్యకర్తలను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈసందర్భంగా ఎబివిపి నేతలు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై సిఎం కెసిఆర్ స్పందించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం అడుతుందని టిఎస్‌పిఎస్సీ చైర్మన్, కార్యదర్శులను వెంటనే బర్తరఫ్ చేసి సిఎం కెసిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లీకేజీఘటపై సిట్టింగ్ జడ్జితో విచారణ, సిబిఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.



## ప్రజల ఆరోగ్య ప్రమాణాల్లో గణనీయ మెరుగుదల

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రమాణాల్లో గణనీయమైన మెరుగుదల సాధించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. సిఎం కెసిఆర్ వైద్య రంగంలో చేపట్టిన విప్లవాత్మకమైన పథకాల వల్లే ఇది సాధ్యమైందన్నారు. మంగళవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో వైద్య, ఆరోగ్య శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతమహంతి, ఆరోగ్యశాఖ డైరక్టర్ శ్రీనివాస్, ఓఎస్‌డి గంగాధర్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు, కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్, మహిళా జర్నలిస్టులకు కాంప్రహెన్సీవ్ హెల్త్ చెకప్‌లతో నఎన్నో విప్లవాత్మక పథకాలతో రాష్ట్ర ప్రజల ఆరోగ్య, జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 13,28,808 మందికి కెసిఆర్ కిట్‌లను అందజేశామన్నారు. దీని ద్వారా 29.10లక్షల మంది లబ్ది పొందారని తెలిపారు.

ఈ కెసిఆర్ కిట్‌లను ప్రారంభించినప్పటికీ రాష్ట్రంలో సంస్థాగత ప్రసవాలు అధికం అయ్యాయని అన్నారు. ప్రస్తుతం 95 శాతం ప్రసవాలు సంస్థాగతంగా జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు 30 శాతం నుంచి 61 శాతానికి పెరిగాయన్నారు. ప్రాథమిక వైద్య కేంద్రాల్లో ప్రసవాలను జరిపితే ప్రోత్సాహక పురస్కారాలను కూడా సిబ్బందికి అందిస్తున్నామన్నార.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేసేందుకు రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన కెసిఆర్ న్యూట్రిషన్ కిటల్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని, ఈ కిట్‌ల వల్ల మాతా శిశుమరణాల సంఖ్య తగ్గిందని అన్నారు. మరికొద్ది రోజుల్లో ఈ కెసిఆర్ న్యూట్రిషన్ ఫుడ్ కిట్‌లను అన్ని జిల్లాల్లో ప్రారంభించనున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 5214 మంది మహిళలకు ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు.



ప్రతి మంగళవారం ప్రత్యేకంగా నిర్వహించే ఈ ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని రాష్ట్రంలోని మహిళలను సిఎస్ శాంతికుమారి సూచించారు.

రాష్ట్రంలోని హైదరాబాద్‌తో పాటు 22 జిల్లాల్లో ప్రారంభించిన తెలం గాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఇప్పటి వరకు 49 లక్షల మందికి 8.90కోట్ల మంది పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. దాదాపు రెండు కోట్ల మంది ప్రజలకు తక్షణ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రవేశపెట్టిన 352 బస్తీ దవాఖానాలు ద్వారా ఇప్పటి వరకు కోటి 14 లక్షల మందికి ఓపి ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కెటిఆర్ ఇచ్చిన హామి మేరకు రాష్ట్రంలోని మహిళా జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్‌లను నిర్వహించనున్నట్లు సిఎస్ తెలిపారు.

## చిన్నారులు రేబిస్ వ్యాధితో చనిపోవడం బాధాకరం

### ప్రముఖ సినీనటుడు శరత్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ఎక్కువమంది చిన్నారులు రేబిస్ వ్యాధికారణంగా చనిపోవడం బాధాకరమని ప్రముఖ సినీనటుడు శరత్‌కుమార్ అన్నారు. దేశంలో 17శాతం మంది ఈవ్యాధి వల్లనే మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు తప్పనిసరిగా వాక్సిన్ వేయించాలని సూచించారు. ఈమేరకు మంగళవారం బేగంపేట్ ప్లాజా హోటల్‌లో హెర్మియోన్ డంకన్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ప్రముఖ వైద్యులు శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించినున్న సెవెన్ ఓక్స్ పెట్ వైద్యశాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల సంరక్షణకు ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా వాటి పోషణ, సంరక్షణ సంబంధించి ఉచిత సేవలు అందించడం హర్షణీయమన్నారు. డా.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 24న నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో శునకాలకు ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యూట్యూబ్ ఛానళ్లపై చర్యలు తీసుకోండి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన నటి హేమ

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** టాలీవుడ్ నటి హేమ యూట్యూబ్ ఛానళ్లపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన భర్తతో ఉన్న ఫొటోలకు..ఫేక్ తంబ్ నైల్స్ పెట్టి.. అసత్యప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో స్పష్టం చేశారు. మంగళవారం ఈ మేరకు పోలీసులను స్వయంగా కలిసి ఫిర్యాదు చేశారు. సెలెబ్రిటీలను టార్గెట్ చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానెల్స్, వెబ్‌సైట్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటు ఈ మధ్య కొంతమంది సెలబ్రిటీలు చనిపోయారని యూట్యూబ్ ఛానళ్లు దుష్ప్రచారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో తరచుగా తనపై, తన కుటుంబంపై తప్పుడు వార్తలు రాస్తున్నారని, కావాలనే తనను టార్గెట్ చేస్తున్నారంటూ నటి హేమ మండిపడ్డారు. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్, వెబ్‌సైట్లు ఇష్టమొచ్చినట్లు రాస్తూ..మానసిక వేదనకు గురిచేస్తున్నారని..అలాటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలోనూ తనపై తప్పుడు కథనాలు రాశారని, ఏమీ లేకుండా వార్తలు రాసేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఆత్మహత్య

**హైదరాబాద్ (మలక్‌పేట), మార్చి 21, ప్రభాతవార్త:** భర్త వేధింపులు తట్టుకోలేక భార్య సూసైడ్ నోట్ వ్రాసి ఆత్మహత్యేసుకున్న సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్, తిరుమలగిరి, ఎస్‌బీహెచ్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ ప్రైవేట్ ఉద్యోగి. భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కుమార్తె పవిత్ర(27) తిరుమలగిరిలో కానిస్టేబుల్‌గా ని చేస్తున్న అవినాష్ జూన్ 6 2016లో ప్రేమ వివాహం చేసుకున్నారు. మలక్‌పేటలోని బి-బ్లాక్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి ఆడబిడ్డ (అవిక్షిత-5) పుట్టింది. కూతురు ప్రేమ పెళ్లి చేసుకున్నప్పటికి తల్లిదండ్రులు కూతురుకు కావాల్సినవన్ని కొనిచ్చారు. బిడ్డ పుట్టినప్పటి నుండి అదినాష్ ప్రవర్తనలో మార్పువచ్చింది. అప్పటినుండి తాగుడుకు బానిసై అదనపు కట న్నం కోసం భార్యను వేధింపులకు గురి చేస్తున్నాడు, తాగొచ్చి పవిత్రను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడు. ఈ విషయమై మహిళా పోలీసుల వద్ద అతనికి కౌన్సిలింగ్ ఇప్పించినా భార్యభర్తల మధ్య గొడవలు నడుస్తున్నాయి. ప్రవర్తన మార్చుకుంటానని, భార్యను మంచిగా చూసుకుంటానని, తాగుడు మానేస్తానని రెండు నెలల క్రీతం అతని మామ శ్రీనివాస్‌కు చెప్పాడు. కారు కోసం రూ.2 లక్షలు డౌన్ పేమెంట్ ఇచ్చాడు. ఇది ఇలా ఉండగా... సోమవారం ఉదయం అవినాష్ డ్యూటీకి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. సాయంత్రం 4.20 గంటలకు అత్త రేణుకకు ఫోన్‌చేసి అరగంట నంచి తనతో పవిత్ర గొడవ పడుతుందని చెప్పాడు. సాయంత్రం 5.20 మామకు ఫోన్ చేసి పవిత్ర చీరతో ఉరేసుకుని చనిపోయిందని చెప్పాడు. అల్లుడు అవినాష్ అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయడంతోనే తన కూతురు చనిపోయిందని మృతురాలు తండ్రి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు అవినాష్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత ముఖ్యమంత్రిదే

### నిరుద్యోగులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

### తెలంగాణ విద్యార్థి జనసమితి రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీకి సిఎం కెసిఆర్ బాధ్యత వహించాలని ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం ఇద్దరు వ్యక్తుల సమస్య కాదని పాలకులకు సంబంధం ఉందని పలువురు వక్తలు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో టిజేఎస్ విద్యార్థి యువజన విభాగాల ఆధ్వర్యంలో "టిఎస్‌పిఎస్సీ పేపర్ల లీకేజీ ప్రభుత్వం వైఫల్యం -నిరుద్యోగుల గోస"అనేఅంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి టిజెస్ అధ్యక్షులు కోదండరాం, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్‌ప్రవీణ్‌కుమార్, మాజీ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి, విద్యావేత్త ప్రొఫెసర్ హరగోపాల్, కాంగ్రెస్ నేత మల్లురవి ,సామాజిక వేత్త పిఎల్ విశ్వేశ్వర్‌రావుతోపాటు వివిధ పార్టీలు, సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రొఫెసట్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 30లక్షల మంది నిరుద్యోగులతో చెలగాటం అడుతుందని ప్రశ్నాపత్రం లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. ప్రభుత్వ ఆరాచాకాలపై అన్నిపార్టీలు, సంఘాలను ఏకం చేసి ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తెలంగాణలో పోరాట స్పూర్తి పోయిందని ఏం చేసినా నడుస్తుంది అనుకుంటున్నాడని పేపర్ లీక్‌కు ఎవరు బాధ్యులో కెసిఆర్ చెప్పాలన్నారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పేపర్ లీకేజీ విషయం పెద్దదైతే ప్రభుత్వం అధి చిన్నవ్యవహారంగా చూపే ప్రయత్నం చేస్తుందన్నారు. పేపర్ లీకులకు సంబంధించిన మూలాలు సిఎం కార్యాలయంలోనే ఉన్నాయని ఆరోపించారు. అఅలాగే లిక్కర్ కేసు విషయంలో కవిత దగ్గరికి అడిషినల్ అడ్వకేట్ జనరల్ ఎలా పోతారని ఆర్ఎస్‌పి ప్రశ్నించారు. మాజీ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ చైర్మన్‌గా రాజకీయాలకు సంబంధం లేని మాజీ ఐఏఎస్‌నుగానీ, రిటైర్డ్ జడ్జినిగానీ నియమించి.. సీనియర్ ప్రొఫెసర్లను సభ్యులుగా నియమించాలన్నారు. అలాం టప్పుడే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నమ్మకం కలుగుతుందని లేని పక్షంలో ప్రభుత్వంపై అనుమానించాల్సి వస్తుందన్నారు. కాంగ్రేస్ నేత మల్లురవి మాట్లా డుతూ నోటిఫికేషన్ల పేరుతో ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఇద్దరు వ్యక్తులమీద నెట్టేసి ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. సమావేశంలో విద్యావంతుల వేదిక అధ్యక్షులు అంబటి నాగన్న, టిజెఎస్ నాయకులు బైరి రమేష్, కిరణ్‌రెడ్డి, భూపతి, న్యూడెమక్రసీ నాయకులు గోవర్ధన్, ఝాన్సీ, ప్రవీణ్‌తదితరులు పాల్గొన్నారు.



## 'పొన్నియిన్ సెల్వన్-2' నుంచి

# 'ఆగనందే.. ఆగనందే'

ప్రియుడి ప్రేమలో చోళ రాజ్యపు యువరాణి మైమరచిపోతుంది... అతన్నిచూసినా, తలుచుకున్నా ముఖంలో చిరునవ్వు విచ్చుకుంటుందని ఆమె తన మనసులోప్రేమను 'ఆగనందే ఆగనందే' అంటూ అందమైన పాట రూపంలో పాడుకుంటుంది.. ఆ చోళ రాజ్యపు యువరాణి ఎవరో కాదు.. కుందవై, ఆమెప్రియుడు వల్లవరాయుడు, కుందవిగా త్రిష, నల్లవరాయుడిగా కార్తి సిల్వర్ స్క్రీన్‌పై మెప్పించనున్నారు.అసలు వారి మధ్య ప్రేమకు కారణమేంటో తెలుసుకోవాలంటే



పొన్నియిన్ సెల్వన్2 సినిమాచూడాల్సిందేనని మేకర్స్ అంటున్నారు. ఇండియన్‌ఏస్ డైరెక్టర్ మణిరత్నం ఆవిష్కరిస్తున్న విజువల్ వండర్ పొన్నియిన్‌సెల్వన్2.. లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం ఈసినిమాను భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్నారు. గత ఏడాది సెన్సేషనల్ హిట్ అయిన హిస్టారికల్ మూవీ పొన్నియిన్ సెల్వన 1కి కొనసాగింపుగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. రెండో భాగంపై అంచనాలు నెలకొన్నాయి. ఏప్రిల్28న ప్రపంచ వ్యాప్తంగా పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిల, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్‌కానుంది.. తాజాగా చిత్రం నుంచి ఆగనందే...ఆగనందే అనే పాటను యూనిట్ విడుదల చేసింది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేశారు.. ఆనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను శక్తిశ్రీ గోపాలన్ శ్రావ్యంగా ఆలపించారు. అద్భుతమైన కోటలు, అంతకు మించినకథ, కథనం అందులో రాజ తంత్రం, ఒకరికి ముగ్గురు హీరోలు, స్క్రీన్ నిండుగా హీరోయిన్లు అంటూ వేరే లెవల్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కుతోంది.. విక్రమ్, జయం రవి, కార్తి, ఐశ్వర్యరాయ్, త్రిష, జయరామ్ తదితరులు నటిస్తున్నారు. ఏప్రిల్28న ఈ చిత్రం విడుదల కానుంది.

# జక్కన్న ఆసక్తికర కామెంట్స్



ప్రముఖ దర్శకుడు ఎస్‌ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ ప్రపంచ వ్యాప్తంగా సూపర్ క్రేజ్‌ను సొంతం చేసుకున్న సంగతి విదితమే.. ఈచిత్రంలోని నాటు నాటు. పాటకు ఆస్కార్ పురస్కారం రావటంతో భారతీయులు చాలా సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈ మేరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్ఆర్ఆర్ ఫ్యాన్స్ కూడ అభిమానాన్ని చాటుకుంటున్నారు. న్యూజెర్సీలో నాటు నాటు పాటకు ట్రిబ్యూట్ అందించారు. కార్లతో లైట్ పెర్ఫామెన్స్‌తో సాగిన ఈ ట్రిబ్యూట్ చూడటానికి సూపర్‌గా ఉంది.. దర్శక దిగ్గజం రాజమౌళి దీనిపై ఆసక్తికరమైన కామెంట్ చేశారు. ఈ ట్రిబ్యూట్‌కి పొంగిపోయాను.. ఈ షో నిర్వహించిన వారికి థాంక్స్ అన్నారు.. అంతేకాదు ఇది అద్భుతమైన ప్రదర్శన అని పేర్కొన్నారు. రాజమౌళి చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఐరా క్రియేషన్స్ కొత్త చిత్రం

సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ త్రినాధరావు నక్కిన అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా సినిమాలు చేయటంలో ప్రత్యేకత ఉంది.. ఆయన గత చిత్రం ధమాకా 2022లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్లలో ఒకటిగా నిలిచిందనే సంగతి తెలిసిందే.. ప్రముఖ నిర్మాణ సంస్థ ఐరా క్రియేషన్స్‌తో త్రినాధరావునక్కిన చేతులు



కలిపారు.. త్రినాధరావు , ప్రొడక్షన్ బ్యానర్‌కి ఇది నెక్ట్స్ ప్రాజెక్టు.. భారీ బడ్జెట్‌తో ఉషా ముల్పూరి శంకర్‌ప్రసాద్ ముల్పూరి ఈచిత్రాన్ని నిర్మించనున్నారు. ఐరా క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 5 దర్శక,నిర్మాతలకు అత్యంత భారీ బడ్జెట్ చిత్రం కానుంది. ఉగాది సందర్భంగా ఈచిత్రాన్ని అధికారికంగా అనౌన్స్ చేశారు. హీరో, ఇతర వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 3డిలో విక్రమ్ భారీ చిత్రం



స్టార్ హీరోల్లో ఒకరు విక్రమ్.. కెరీర్‌లో ఎన్నో విలక్షణమైన పాత్రలు చేశారు.. ఇపుడు వెర్సటైల్ దర్శకుడు పారంజిత్‌తో తంగళాన్.. అనే భారీ పాన్‌ఇండియామూవీ చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈచిత్రం పోస్టర్లు, టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. కాగా దీనిపై మరో ఆసక్తికరమైన అప్‌డేట్ ఒకటి తెలియవచ్చింది.. ఈభారీ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా 3డి రిలీజ్ ఉంటుందని కన్ఫర్మ్ అయ్యింది.. దీంతో ఈ భారీ సినిమా 3డిలో రిలీజ్ కానుంది.. షూటింగ్‌ను శర వేగంగా పూర్తిచేసుకుంటున్న ఈచిత్రాన్ని నీలం ప్రొడక్షన్స్ , గ్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



న్యూ ఫొటో షూట్ హన్సిక మోత్వాని

# 'కథ వెనుక కథ' పెద్దహిట్ అవుతుంది'

కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడి బాక్సాఫీసు.. ఈ బ్యానర్‌పై రూపొందిన తొలి చిత్ర కథ వెనుక కథ.. విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ ప్రధాన తారాగణంగా నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని అవనింద్రకుమార్ నిర్మించారు.. సస్పెన్స్ థ్రిల్లర్‌లో రూపొందింది.. ఈచిత్రాన్ని ఏప్రిల్‌లో విడుదల చేయనున్నారు. తాజాగా ప్రీరిలీజ్‌ఈవెంట్‌ను నిర్వహించారు.. దేశంలో మహిళలపై జరుగుతున్న నిర్భయ తరహా ఘటనలను ఖండిస్తూ మేకర్స్ ఓ స్పెషల్ వీడియోను విడుదల చేశారు. కార్యక్రమంలో నిర్మాత అవనీంద్రకుమార్ మాట్లాడారు.. మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూ



సర్ సాయి వచ్చి, కృష్ణచైతన్య గురించి చెప్పి కథ వినమన్నారని, వినగానే వెంటనే నాకు సునీల్ గుర్తుకొచ్చారాన్నరు. అంతే సునీల్‌కు ఫోన్‌చేస్తే ఆయన కూడ రెడీ అన్నారని అన్నారు.. అక్కడ నుంచి సాయి అన్నీ నడిపించారన్నారు.. లాభనష్టాల గురించి ఆలోచించకుండా ఉంటే మంచి సినిమాలు చేయగలుగుతామన్నారు.. సినిమా చాలా మంచి సక్సెస్ కావాలని, భవిష్యత్తులో న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో హీరో విశ్వంత్ దుద్దుంపూడి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి, చిత్ర దర్శకుడు కృష్ణ చైతన్య, నటుడు ఆలీ, నటుడు సునీల్, సంగీత దర్శకుడు శ్రవణ్ భరద్వాజ్, ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, లిరిక్ రైటర్ పూర్ణాచారి, నటుడు మధునందన్, హీరోయిన్ శ్రీజిత గౌస్, హీరోయిన్ శుభశ్రీ మాట్లాడారు.

**మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్ వర్మ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది..అభిషేక్‌పిక్చర్స్, ఆర్టీటీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో భారీ అంచనాలను పెంచింది.. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా రావణాసుర గ్రాండ్ రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో ఈచిత్రంలోని హీరోయిన్లలో ఒకరైన ఫరియా అబ్దుల్లా మీడియాతో మాట్లాడారు**



## ప్రయోగాలు చేయటం ఇష్టం.

**ఈచిత్రంలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

రావణాసురలో నా పాత్ర పేరు కనకమహాలక్ష్మీ, తను లాయర్, అయితే జాతిరత్నాలు లాంటి లాయర్ కాదు (నవ్వుతూ), చాలా సీరియస్ లాయర్.. రవితేజ గారు సీనియర్ లాయర్.. క్యారెక్టర్‌లో చాలా వెరైటీ కలర్స్ ఉంటాయి. కథతోపాటు మారే పాత్ర.

**లాయర్ పాత్రలు మీ సెంటిమెంటా?**

లేదండీ.. ఈ కథకు లాయర్ అవసరం

**అయిదుగురు హీరోయిన్లు ఉన్నారు కదా.. వాళ్లతో మీ కాంబినేషన్ సీన్స్ ఎలా ఉంటాయి?**

ఇందులో మేఘా ఆకాష్‌తో మాత్రమే కాంబినేషన్ సీన్స్ ఉంటాయి.. అయిదుగురు హీరోయిన్లు ఉన్నప్పటికీ అందరికీ భిన్నమైన పాత్రలు, కథలో కీలకమైన పాత్ర చేశాను. నటించటానికి ఆస్కారం ఉండే పాత్ర.

**లాయర్ పాత్ర కోసం ఎలాంటి ప్రిపరేషన్ చేశారు?**

కోర్టులో తక్కువ సీన్స్ ఉంటాయి. లాయర్ నేపథ్యం కీలకంగా ఉంటుంది.. మ్యారీడ్ విమన్, బాడీ లాంగ్వేజ్‌లో కూడ కొంచెం పరిణితి ఉండాలి.. మైండ్ సెట్ కొంచెం భిన్నంగా ఉండాలి

**రవితేజతో పనిచేయటం ఎలా అన్పించింది?**

రవితేజగారితో పనిచేయటం నెక్ట్స్‌లెవల్ ఎక్స్‌పీరియన్స్.. నటుడిగానే కాదు. వ్యక్తిగా కూడ ఆయన చాలా స్ఫూర్తిదాయకం.. బ్రేక్‌లో కాసేపు ఆయనతో మాట్లాడితే ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు..

**రావణాసుర..లో సీత ఎవరు?**

అది మీరు సినిమా చూసి తెరపై తెసుకోవాలి.. అప్పటి వరకు సస్పెన్స్ (నవ్వుతూ)

**చాలా సెలక్టివ్‌గా సినిమాలు చేస్తున్నారు. ఎందుకు?**

త్వరగా ఎక్కువ సినిమాలు చేసేయాలనే ఆలోచన లేదు. నా ప్రయాణంపై నాకు స్పష్టత ఉంది. మరో అయిదేళ్లలో ఎక్కడ ఉంటానో ఒక అంచనా ఉంది.. అందుకే సినిమాల ఎంపికలో తొందర పడను.. ఎలాంటి రిగ్రేట్స్ లేవు.. అవకాశాలు వస్తాయా రావా? అనేభయం కూడ లేదు.

**ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**

ప్రయోగాలు చేయటం ఇష్టం.. నెగిటివ్, యాక్షన్, పీరియాడిక్ భిన్నమైన పాత్రలు చేయటం ఇష్టం.

**దర్శకత్వం చేసే ఆలోచన ఉందా?**

దర్శకత్వం ఆలోచన ఉంది.. అలాగే ప్రొడక్షన్ చేయాలనే ఆలోచన కూడ ఉంది. అయితే దానికి ఇంకా సమయం పడుతుంది

**కొత్త ప్రాజెక్టులు?**

ప్రస్తుతం తెలుగు, హిందీ, తమిళ్‌లో చెరో సినిమా చేస్తున్నా.. ఇంకొన్ని చర్చల దశలో ఉన్నాయి.

# అల్లు అర్హ యోగా సాధన.. బన్నీ సంతోషం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన ఫ్యామిలీతో ఎలా హుషారుగా స్పెండ్ చేస్తారో తెలియందికాదు.. తన పిల్లలతో ఎక్కువ సమయం గడపటానికి ఆయన ఇష్టపడుతారు.. కాగా ఆయన కుమార్తె



అల్లు అర్హ యోగా ప్రాక్టీసు చేస్తుండగా, అల్లు అర్జున్‌అలా చూస్తూ మురిసిపోతున్నారు.. అందుకు సంబంధించిన ఒక ఫొటో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన కూతురు బన్నీ సరదాగా ఉండే క్షణాలను సోషల్ మీడియాలో చాలానే పోస్ట్ చేశారాయన.. అయితే ప్రస్తుతం ఈ ఫొటో మరింత ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా బన్నీ ఇపుడు పుష్ప 2 షూటింగ్‌లో బిజీగా ఉంటూనే తన ఫ్యామిలీతో ఆనందంగా గడుపుతున్నారు.

# చాలా రిస్కు తీసుకున్నా : విశ్వక్‌సేన్

విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా మూవీ 'దాస్ కా ధమీ క'.. ఈచిత్రానికి ఆయనే హీరో, దర్శకుడు ,నిర్మాత.. ఈచిత్రంలో నివేదా పేతురాజ్ నటిస్తోంది.. పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి.. ఈ చిత్రం ఈనెల 22న ఉగాది కానుకగా విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఇది నాకు చాలా స్పెషల్‌మూవీ అన్నారు. నటనతోపాటు నిర్మాత, దర్శకత్వంలో చాలా నిజాయితీగతా పనిచేశానని అన్నారు. డబ్బులు సంపాదించటానికి ఎపుడూ సినిమా లేదు కానీ, ఈసినిమా కోసం చాలా డబ్బులు పెట్టేశానని అన్నారు.



ఈ ప్రయాణంలో నన్ను ఎంతగానో సపోర్ట్‌చేసిన మీడియాకు ధన్యవాదాలు అన్నారు. ప్రసన్న కథ చెప్పినపుడే అద్భుతం అన్పించిందన్నారు.. డెవలప్ చేసి వెళ్తుంటే టాని స్కేల్ పెరుగుతూ వచ్చిందన్నారు. నివేదా కూడ చాలా మంచి సూచన ఇచ్చిందన్నారు.దీంతో సినిమా నెక్ట్స్‌లెవల్‌కు వెళ్లిందన్నారు. ఆ సూచన ఏంటంటే.. విడుదల తర్వాత చెబుతానని అన్నారు. మహేష్, హైపర్ ఆదితోపనిచేస్తుంటే చాలా సరదాగా గడిచిందన్నారు. లియోన్ మంచి సంగీతం అందించారని అన్నారు.. వన్మయి క్రియేషన్స్ ఇప్పడితో ఆగిపోదని, ఇంతకు మంచి సినిమాలు వస్తాయన్నారు.. ఈనెల 22న విడుదల అవుతుందన్నారు. ఈచిత్రానికి ప్రేక్షకుల లభిసు ఒదని అన్నారు. కార్యక్రమం లో నివేదా పేతురాజ్, ప్రసన్న కుమార్ బెజవాడ, నిర్మాత కరాటే రాజు, లియోన్ జేమ్స్ మాట్లాడారు.

# 'మీటర్' సెకండ్ సింగిల్ ..ఓ బేబీ..

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మీటర్.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్నిక్లాస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది... మైత్రీ మూవీ మేకర్స్ సపోర్ట్‌తో సినిమాకు





సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.. మీటర్ టీజర్‌కు అదరిపోయే స్పందన వచ్చింది. సాయికార్తీక్ అందిస్తున్న ఈచిత్రం సింగిల్ చమ్మక్ చమ్మక్ పోరి సూపర్‌హిట్‌గా నిలిచింది.. కాగా తాజాగా బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి చేతులమీదుగా సెకండ్ సింగిల్ ఓ బేబీ. .లిరికల్ వీడియోను లాంచ్ చేశారు.. ఈ పాట కిరణ్ అబ్బవరం అతుల్య రవిపై ప్రేమను వర్ణిస్తుంది.. అయితే ఆమెకు మొదట్లో అలాంటి ఫీలింగ్స్ లేవు.. అతని ప్రయత్నాలు ప్రేమని అంగీకరించేలా చేస్తాయి. కిరణ్ అబ్బవరం పాటలోజాయ్‌ఫుల్‌గా కన్పించారు. పాటలో ఆయన డాన్స్ మూమెంట్స్ ఆకట్టుకుంటున్నాయి.. అతుల్య చాలా అందంగా కన్పించింది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్‌యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణల చిరంజీవి , హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్ 7న సినిమా గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# ఉగాది స్పెషల్‌గా ఫస్ట్‌సింగిల్



టాలీవుడ్ లేడీ సూపర్ స్టార్‌హీరోయిన్ అనుష్క చేస్తున్న అవైటెడ్ సినిమా మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి... యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి హీరోగా నటిస్తున్నారు. ఈసినిమాపై ఆడియెన్స్‌లో ప్రత్యేక అంచనాలు ఏర్పడ్డాయి.. ఈసినిమా నుంచి మేకర్స్ ఒక్కో అప్‌డేట్‌ను అందిస్తూ ఆసక్తి రేపుతున్నారు. తాజాగా ఈసినిమా నుంచి ఫస్ట్‌సింగ్‌పై ఆసక్తికర ప్రకటన చేశారు.. ఫస్ట్‌సింగిల్‌గా...నోనోనో.. ను ఉగాది రోజున విడుదలకు సిద్ధం చేశారు.. ఈమేరకు అనౌన్స్‌చేశారు.. మరి వాట్సాప్ చాట్ లాం టి ఇంట్రెస్టింగ్ వీడియో చేసి నట్టు తెలిపారు. అయితే టైం ఇంకా ఫిక్స్‌చేయలేదు.. ఈచిత్రానికి రాధన్ సంగీతం అందిస్తున్నారు.. యూవీ క్రియేషన్స్ నిర్మాణం వహిస్తోంది.. అతి త్వరలో థియేటర్ల ద్వారా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'పఠాన్' స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్



బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్ హీరోగా దీపికా పదుకొనే హీరోయిన్‌గా నటించిన తాజా చిత్రం పఠాన్.. జాన్ అబ్రహం సాలిడ్ విలన్ రోల్‌లో నటించారు.. ఇటీవల విడుదలైన ఈచిత్రం సెన్సేషనల్ హిట్ అందుకుంది.. సిద్ధార్ద్ ఆనంద్ దర్శకత్వం వహించారు. యాక్షన్ మూవీగా ప్రేక్షకుల అదరణ అందు కుంది.. అంతేకాదు వసూళ్లు కూడ బారీగా రాబట్టుకుంది.. కాగా ఈచిత్రం స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది.. ఈసినిమా మార్చి 22న స్ట్రీమింగ్‌లోకి అందుబాటులోకి రానున్నట్టు కన్ఫర్మ్‌చేశారు.. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈసినిమా స్ట్రీమింగ్‌కు రానున్నట్టు తెలిసింది.. ఈచిత్రంలో స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ కీలకపాత్రలో కన్పించారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

# ఆర్వో ప్లాంట్లకు ప్రమాణాలు ఏవి?

- అనుమతులు ఎవరిస్తారు.. ఎవరి తనిఖీ చేస్తారు
- అంబాజీపేట మండల సర్వసభ్య సమావేశంలో అధికారిని నిలదీసిన సభ్యుడు
- అధికారులను ఏకవచన పదజాలంతో ప్రశ్నించిన మరో సభ్యుడు

10 లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## విద్యతో పాటు పౌష్టికాహారం

- మంత్రి విశ్వరూప్

**అమలాపురం, మార్చి21,ప్రభాతవార్త :** అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద లో చేరిన మరో పౌష్టిక ఆహారం రాగి జావ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పాల్గొన్నారు.ఈపదకం ని సమర్థవంతంగా అమలుచేయాలని,విద్యతో పాటు పౌష్టికాహారం బాలలకు అందించాలనే సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆశయం మేరకు ఈపథకాన్ని రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు.అనంతరం విధ్యార్థులకు రాగి జావను మంత్రి అందజేశారు. అలాగే పాఠశాలలో పిల్లల మధ్యహన భోజనాల తయారీని కూడా మంత్రి విశ్వరూప్ పరిశీలించారు.అదేవిధంగా మంత్రి విశ్వరూప్ స్మశాన వాటిక రోడ్డు నిర్మాణ పనులను, 10 వార్డు నందు చేపట్టిన 500కెఎల్ వాటర్ ట్యాంకరు

- తరువాయి 10లో..

## అమలాపురం అర్బన్ డెవల్మెంట్‌కు

# గెజిట్ జారీ

- ఛైర్మన్‌గా గొల్లపల్లి డేవిడ్‌రాజ్
- అడా సభ్యులుగా ఏడుగురు అధికారులు..
- అమలాపురంలో కార్యాలయ ఏర్పాటుకు సన్నాహాలు






**కోనసీమ బ్యూరో, మార్చి 21, ప్రభాతవార్త:** అమలాపురం అర్బన్ డెవల్ప్మెంట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అర్బన్ డెవల్ప్మెంట్ అధారిటీ చట్టం 2016 ప్రకారం ఇది ఏర్పడుతుంది. అమలాపురం, ముమ్మిడివరం మున్సిపాలిటీతోపాటు పదకొండు మండలాల్లోని 120 గ్రామాలు ఈ అడా పరిధిలోకి వస్తాయి.. ఈనెల 20వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆనాటి నుంచి నిభంధనలు అమల్లోకి వస్తాయి. 896,16 చదరపు గజాల విస్తీర్ణంలో అడా ఏర్పాటయ్యింది. ప్రధాన కార్యాలయాన్ని అమలాపురంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు ప్రారంభించారు. కార్యాలయానికి అయ్యే ఖర్చులు అర్బన్ డెవల్ప్మెంట్ అధారిటీ భరిస్తుంది. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పోస్టులను మంజూరు చేయకూడదు. ముఖ్యంగా భూముల అభివృద్ధి, మాస్టర్ ప్లాన్, జోనల్ డెవలప్‌మెంట్, భూముల స్వాదీనం, తనిఖీ, జరిమానాలు ఈ అడా ముఖ్యమైన విధి..

- తరువాయి 10లో..



## పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం సహించేది లేదు

- మండిపడ్డ అదనపు కమిషనర్
- శానిటరీ సెక్రటరీకి షోకాజ్ మరొకరిపై చర్యకు ఆదేశం

**కాకినాడ సిటీ, మార్చి 21,( ప్రభాతవార్త) :** పారిశుధ్య నిర్వహణలో అలసత్వంపై నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన 38వ డివిజన్ గొల్లపేట, 43వ డివిజన్ వాటర్ ట్యాంక్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆ సమయంలో కొన్ని చోట్ల తొలగించిన చెత్తను తరలించకపోవడాన్ని గమనించారు. మరికొన్ని చోట్ల సిబ్బంది నిర్లక్ష్యాన్ని గుర్తించారు. దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఏడీసీ నాగనరసింహారావు 43వ డివిజన్ శానిటరీ సెక్రటరీ గౌరీకి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.

తరువాయి 10లో..

## అసెంబ్లీలో ప్రోటోకాల్ సమస్యను లేవనెత్తిన

# ఎమ్మెల్యే గొల్లపల్లి



**యానం మార్చి 21,ప్రభాత వార్త:** యానం నియోజకవర్గం యానాం అసెంబ్లీ లో ప్రొటోకాల్ సమస్యపై ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రశ్న లేవనెత్తారు. యానం లో కొంత మంది అధికారులు కావాలనే ప్రభుత్వ ఉత్తర్వులు పరిగణ లోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నరని ఇలాంటి దోరణి వల్ల యానంలో లా అండ్ ఆర్డర్ సమస్య తరచూ వస్తున్నదని దీనిపై సభాపతి (స్పీకర్) తక్షణం చర్యలు తీసుకోవాలి అని కోరారు. ఇదే సమస్య పుదుచ్చేరిలో కూడా ఎదురవుతుందని మిగిలిన ఎమ్మెల్యేలు నాజీం, భాస్కర్, నాగ త్యాగరాజన్, శివ శంకర్, కళ్యాణ సుందరం మరియు నామినేటెడ్ ఎమ్మెల్యే అశోక్ బాబు గారు మద్దతు తెలిపారు. యానం లో అయుష్మన్ భారత్ స్కీమ్ లో ప్రజలకు వైద్యం అందడం లేదు అని దాని వల్ల ఎంతో మంది పేద ప్రజలు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఉందని, అయుష్మాన్ భారత్ స్కీమ్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.అదే విధంగా యానం లో ఎంతో మంది పేద ప్రజలకి డయాలసిస్ చేసుకునే స్తోమత లేని స్థితిలో ఉన్నారుఅని కొంత మంది ప్రాణాలు కూడా కోల్పోయారు, ప్రభుత్వం తక్షణమే స్పందించి యానం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో డయాలసిస్ ట్రీట్మెంట్ కోసం ప్రత్యేక యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. **టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ :** యానం లో టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్‌లో



## నేరవేర్చిన సిఎం హామీ

- దుర్గా దేవి కి డేటా ఎంట్రీ ఆపరేటర్ గా నియామకం
- నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్ మాధవీలత

10 లో..

## వాకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# జగనన్న గోరుముద్ద పంపిణీ

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు




**కాకినాడ రూరల్ , మార్చి 21 (ప్రభాతవార్త):** రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో రాగి జావాను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందనీ తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడమే లక్ష్యంగా గోరుముద్ద లో భాగంగా ఉదయం పూట వారానికి మూడు రోజులు రాగి జావను మిగిలిన రోజులు , వేరు శనగ చెక్కి ఇచ్చి పోషక ఆహారం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఆహార మెనూ లోనూ పౌష్టికాహారం అందించేలా కృషి చేస్తున్నారన్నారు.ఈ పథకం వల్ల ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా44, 392 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలకు37, 63,698 విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. **సర్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ చేతుల మీదుగా రాగిజావ పంపిణీ :** సర్పవరం గ్రామంలో

తరువాయి 10లో..

## రాష్ట్ర స్థాయి ఉగాది నాటకోత్సవాలకు

# ముస్తాబైన సియార్సి ప్రాంగణం

- నేటినుండి సి.ఆర్.సి 23వ ఉగాది నాటకోత్సవాలు
- తొలిసారి జాతీయ స్థాయిలో తెలుగు నాటిక పోటీలు
- భారీ స్థాయిలో రూ.3 లక్షలు, రూ.2లక్షలు, రూ.లక్ష నగదు బహుమతులు



**రావులపాలెం, మార్చి 21, (ప్రభాతవార్త) :** ఉగాది పండుగ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో సి.ఆర్.సి. కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుంచి 23వ ఉగాది నాటకోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు.

తరువాయి 10లో..

## అక్రమ ఎర్ర గ్రావెల్ క్వారీ

# తవ్వకాలను ఆపేయాలి



**రాజానగరం మార్చి 21 (ప్రభాత వార్త)** జి.ఎర్రంపాలెం,కొత్త తుంగపాడు గ్రామలలో ఎర్ర గ్రావెల్ మాఫియాను అరికట్టాలి కోరుతూ రాజానగరం మండలం జి ఎర్రంపాలెంలో రైతుల భూముల్లో వారికి తెలియకుండా అక్రమంగా తవ్వుతున్న ఎర్ర గ్రావెల్ క్వారీలను వెంటనే ఆపాలని గ్రావెల్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ ని కలిసి వినతిపత్రం ఇచ్చి నెల రోజులు అయిన కాని స్పందన లేదనీ ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా

తరువాయి 10లో..

## అంగన్వాడీలపై ప్రభుత్వచర్యను ఖండించండి..

### ఎఐకెఎంఎస్ నాయకులు రమణ



**రాజవొమ్మంగి, మార్చి 21, ప్రభాతవార్త :** అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలంటూ చలో చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో నిర్బంధం,అరెస్టులు, గృహనిర్బంధాలు వంటి చర్యలను చేపట్టిందనదని వాటిని ప్రజాస్వామిక వాదులు,ప్రజా సంఘాలు ఖండించాలని అఖిలభారత రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ఉపాధ్యక్షుడు ఐవీ రమణ అన్నారు. అల్లూరిజిల్లా రంపచోడవరం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మంగళవారం ఐవీ రమణ మాట్లాడుతూ 20న విజయవాడలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మహా ధర్నాను విచ్ఛిన్నం చేసేందుకు,రాష్ట్ర ప్రభుత్వం వ్యవహ రించిన తీరు దారుణమన్నారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా మూడు ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానాలను కోల్పోవడంతో ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లింగారెడ్డి, అచ్చయ్యదొర, లక్ష్మీనారాయణ, రమణ, పొట్టమ్మ, సత్యవతి, చంద్రమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రత్యేక అధికారికి వినతి పత్రం సమర్పించిన జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ ఖాదర్



**అమలాపురం, మార్చి21,ప్రభాతవార్త :** జిల్లా లోని వక్ఫ్ బోర్డ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారి షిరీన్ బేగం, ఎస్ఈఆర్పి సీఈఓ ఇంతియాజ్ అహ్మద్ లకు డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ ఖాదర్ కోరారు.ఈమేరకు విజయవాడ లో నూతనంగా ఏర్పాటైన జిల్లాలో వక్ఫ్ బోర్డ్ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి సహకరించాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ప్రత్యేక అధికారి కి జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ వినతి పత్రాన్ని అందజేశారు. వక్ఫ్ బోర్డు రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక అదికారి ని కలిసి పలు అంశాలపై చర్చించి సమస్యలు పరిష్కారం కి సహకరించాలని కోరారు.దినిపై ప్రత్యేకాదోకారి స్పందిస్తూ అన్యాక్రాంతమైన వక్ఫ్ ఆస్తులను జిల్లా సిబ్బంది సహకారం తో గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు ప్రతిపాదించాలని సూచించారు.వాటిని పరిశీలించి వక్ఫ్ బోర్డ్ ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఎస్ఈఆర్పి సీఈవో, ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ ను కలిసి ముస్లింల సర్వతో ముఖాభివృద్ధి కోసం గతంలోని ఏ ముఖ్యమంత్రి చేయనంతగా తమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్ని రంగాల్లోనూ ముస్లింలను అగ్రగామిగా నిలిపేందుకు మరిన్ని ప్రణాళికలు రూపొందించాలని ఖాధర్ కోరారు.అనంతరం పలు ముస్లింల సమస్యలపై సిఇఓ కి వినతి పత్రాన్ని అందజేశారు.

## గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాగి జావ



**గొల్లప్రోలు,మార్చి21 (ప్రభాతవార్త) :** జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ఈరోజు మెనులో విద్యార్థులందరికీ పౌష్టికాహారం అందించాలి అనే తపనతో ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు బెల్లంతో కలిపిన రాగిజావను విద్యార్థులకు అందించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో భాగంగా పిఠాపురం శాసనసభ్యులు శ్రీ పెండెం దొరబాబు ఆదేశాల మేరకు గొల్లప్రోలు లో గల బాలుర ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేసిన తొమ్మిదో వార్డ్ సచివాలయ కన్వీనర్ నాగేంద్రబాబు పాఠశాల వైస్ చైర్మన్ ధనలక్ష్మి ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్లు.ఈ సందర్భంగా తెడ్లపు నాగేంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి విద్యార్థుల చదువు పట్లే కాకుండా వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకుని పౌష్టికాహారం అందజేస్తున్నారని తెలిపారు.విద్యా వ్యవస్థలో ఎన్నడూ లేని సంస్కరణలను సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్నారని ఆయన తెలిపారు.

## వాకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పంపిణీ...

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు , వైసీపీ నాయకులు పుల్ల చందుచేతుల మీదుగా విద్యార్థులకు రాగిజావను అందజేశారు. సందర్భంగా సర్పంచ్ చిన్న మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పౌష్టికాహారం అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, ఎంపిపి గోపిసెట్టి బాబ్జి, డి ఎల్ డి ఓ పి.నారాయణమూర్తి, మండల విద్యాశాఖ అధికారి గణేష్ బాబు, విద్యా కమిటీ చైర్మన్ కొల్లు బోయిన భవానీ, వైసిపి నాయకులు సారధి, గొల్లపల్లి జగన్,కర్రి చక్రధర్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అసెంబ్లీలో ప్రోటోకాల్ సమస్యను లేవనెత్తిన ఎమ్మెల్యే గొల్లపల్లి

మాస్టర్ ప్లాన్ ని త్వరగా పూర్తి చేయకపోవడం వల్ల ల్యాండ్ కన్వర్షన్ చేసుకోవాలి అని ఎదురు చూస్తున్న వారు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. యానాంలో ప్రస్తుతం పని చేస్తున్నా మున్సిపల్ కమిషనర్ ఏకపక్ష ధోరణిలో వ్యవహరిస్తున్నారని కేవలం యానం లో ఉన్న ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం హెచ్ ఆర్ సంస్థ పైన అలాగే రోడ్లపై ఫ్లెక్సీలు కట్టే విధానం పైన దృష్టి సారిస్తున్నారు తప్ప మరీ ఏ ఇతర సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే ఫండ్ లోని కొన్ని అభివృద్ధి పనులుకు అడ్డుపడుతూ కేవలం తనను ప్రజల్లో ఆదరణ లేకుండా చేయాలి అని ఆరాటం తప్ప మరేమీ కాదు అని యానంలో హెచ్ ఆర్ సంస్థ ద్వారా చేస్తున్న కొన్ని పారిశుధ్య పనులకు కొత్త కొత్త ఆంక్షలు పెడుతూ పనులు ముందుకు సాగకుండా అడ్డుపడుతున్నారు.అతను కేవలం మాజీ ఎమ్మెల్యే చెప్పు చేతల్లోనే పని చేస్తున్నాడని తన ధోరణి మార్చికోక పోతే ప్రజలు తిరుగుబాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. యానాం కి ఒక పిసిఎస్ అధికారిని యానం మున్సిపల్ కమిషనర్ గా నియమించాలని అసెంబ్లీ సభాముఖంగా స్పీకర్ ని కోరారు.

# ఆర్వో ప్లాంట్లకు ప్రమాణాలు ఏవి?

- అనుమతులు ఎవరిస్తారు..ఎవరి తనిఖీ చేస్తారు
- అంబాజీపేట మండల సర్వసభ్య సమావేశంలో అధికారిని నిలదీసిన సభ్యుడు
- అధికారులను ఏకవచన పదజాలంతో ప్రశ్నించిన మరో సభ్యుడు



**అంబాజీపేట, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా వెలుస్తున్న ఆర్వో ప్లాంట్లకు ప్రమాణాలేవని, ప్లాంట్లు నెలకొల్పేందుకు ఎవరు అనుమతులిస్తారు... వాటిని ఎవరు తనిఖీ చేస్తారని ఆర్డబ్ల్యూఎస్ అధికారి చలమయ్యను ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్ ప్రశ్నించారు. అంబాజీపేట మండల సర్వసభ్య సాధారణ సమావేశం ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుతో పాటు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో త్రాగునీరు అందించేందుకు వసతులు లేకపోవడంతో పాటు, కొన్ని గ్రామాల్లో వాటర్ ట్యాంక్లు నిర్మించినా పైపులైన్లు సక్రమంగాలేకపోవడంతో ప్రజలు త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాఖ్య అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. దీనిని ఆసరాగా తీసుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ ఆర్వో ప్లాంట్లు వెలిచాయన్నారు. ప్రభుత్వం వాటర్ ట్యాంక్ల ద్వారా అందించే తాగునీరు మంచిదా?, ఆర్వో ప్లాంట్ల ద్వారా అందించే తాగునీరు మంచిదా ? అంటూ అధికారిని ప్రశ్నించారు. ఏది ప్రమాణాలు కలిగి ఉన్నదో తెలపాలని నిలదీచారు. అలాగే ఇసుకపూడి, పుల్లేటికుర్రు గ్రామాల్లో ఉన్న పలు రహదారులు ఏ శాఖకు చెందినవో తెలిపి అభివృద్ధి చేయాలని ప్రశాంత్ తో పాటు పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు ఆర్అండ్ బి జేఈ రాజేంద్రను కోరారు. పుల్లేటికుర్రు పంచాయతీ నిధులు రూ. 45 లక్షలు, మరో రూ.5 లక్షలను విద్యుత్ బిల్లుల రూపంలో విద్యుత్ శాఖాధికారులు తీసుకున్నారని, అలాగే పలు గ్రామ పంచాయతీల నిధులు నుండి లక్షలాది రూపాయలు విద్యుత్ బిల్లులకు తీసుకున్నారని, ఎప్పటినుండి ఎప్పటివరకు విద్యుత్ చార్జీలు చెల్లించుకున్నారో తెలపాలంటూ గత సర్వసభ్య సమావేశంలో విద్యుత్ అధికారి దృష్టికి తీసుకువచ్చినా ఇప్పటివరకు ఎందుకు సమాదానం చెప్పలేదో చెప్పాలని విద్యుత్ ఏఈని సర్పంచి బాలరాజు నిలదీసారు. అయినవిల్లి మండలంలో ఏఈగా పని చేస్తున్న తాను అంబాజీపేట ఇన్చార్జి ఏఈగా సుమారు రెండు నెలల నుండి పని చేస్తున్నానని, మీ సమస్యను 10 రోజుల్లో పరిష్కరిస్తానని హామీనిచ్చారు. మహిళా స్వయం శక్తి సంఘాలను మోసం చేసి లక్షలాది రూపాయలు దోచుకున్నారని, దానికి సంబంధించిన లెక్కలు తెలపాలంటూ ఏపీవోను ఏకవచన పదజాలంతో నువ్వు నువ్వు అంటూ మరో ఎంపీటీసీ సభ్యుడు మాట్లాడడంతో సమావేశంలో సభ్యులు విస్మయ వ్యక్తం చేశారు. నదీ పరివాహక ప్రాంతాలైన వాకలగరువు తొండవరం గ్రామాలకు రానున్న వ్యాసకాలం దృశ్యా త్రాగునీరు అందించేందుకు ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేశారని సర్పంచి మద్దింశెట్టి దొరబాబు, ఎంపీటీసీ సభ్యుడు వాకపల్లి దొరబాబులు ప్రశ్నించారు. శివారు ప్రాంతాల భూములకు సాగునీరు అందడం లేదని, దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దీనిని పరిష్కరించాలని సర్పంచి దొంగ నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారికి సూచించారు. మా గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ మద్యం బెల్టు షాపులు వెలుస్తున్నాయని వాటిని అరికట్టాలని పలువురు సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు ఎక్సైజ్ అధికారిని కోరారు. ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ సభ్యులు వెలుబుచ్చిన అంశాలను పరిగణలోకి తీసుకుని త్వరతిగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో ఐ.రత్నరాజు, తహసిల్దార్ టి. మంగతాయారు,ఎస్సై ఎ. చైతన్యకుమార్, జడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపీపీలు నేతల నాగరాజు, సూదాబత్తుల లక్ష్మి భార్గవి, ఏఎంసి చైర్మన్ దంతులూరి వెంకటరాజు, సర్పంచిలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆరోగ్యానికి రాగిజావ

### ఎమ్మెల్యే పర్వత



**శంకవరం మార్చి 21 ప్రభాతవార్త :** రాగిజావతో ఆరోగ్యం పరంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, జగనన్న గోరుముద్ద-రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రమైన శంకవరంలో గల ప్రాథమిక పాఠశాల లో ఎమ్మెల్యే పర్వత విద్యాశాఖ అధికారులతో కలిసి విద్యార్థులకు రాగిజావ అందించారు. ఈ సందర్భంగా పర్వత మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రతి మంగళ, గురు, శనివారాల్లో విద్యార్థులకు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఈ రాగిజావతో పిల్లలకు ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు అందుతాయని.. తద్వారా విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు, రక్తహీనతను నివారించేందుకు ఈ జావ ఉపయోగపడు తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు పోషకాహారం తోడ్పడుతుందన్నారు. ఎంపీపీ రాజబాబు మాట్లాడుతూ విద్యార్థులకు మరిన్ని పోషక విలువలతో కూడిన ఆహారం అందించే లక్ష్యంతో జగనన్న గోరుముద్దలో భాగంగా రుచికరమైన, ఆరోగ్యకరమైన రాగిజావను అందించడం జరుగుతుందని తెలిపారు. ఓ మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లేశ్వరి ఎంపీడీవో రాంబాబు మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ యుటిఎఫ్ అధ్యక్షులు సీతారామయ్య ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# నేరవేర్చిన సిఎం హామీ

**రాజమహేంద్రవరం మార్చి 21, ప్రభాత వార్త బ్యూరో :** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బొమ్మూరు కి చెందిన దుర్గా దేవి తానేటి కి ప్రభుత్వ ఆసుపత్రిలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత తెలియచేశారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దుర్గా దేవిని నియామక పత్రాన్ని కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత చక్కని పనితీరు తో అధికారుల మన్ననలను పొందాలని అభినందనలు తెలిపారు. సిఎం మార్చి ఒకటవ తేదీన నిడదవోలు పర్యటన సందర్భంగా బొమ్మూరు కి చెందిన దుర్గా దేవి సిఎం కి అర్జి ఇవ్వడం జరిగిందని, ఆమేరకు నేడు నియామక ఉత్తర్వులు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్జీ దారు తానేటి దుర్గా దేవి వివరాలు తెలుపుతూ, మార్చి ఒకటిన నిడదవోలు వొచ్చిన ముఖ్యమంత్రి ని కలిసి అర్జీ అందజేసినట్లు తెలిపారు. తన భర్త ఏడిద సబ్ స్టేషన్ లో 14 సంవత్సరాలు పని చేసి ఎయిడ్స్ వలన బ్రెయిన్ డెడ్ వలన 2017 జూన్ 21 న మరణించడం జరిగిందన్నారు.

ఆరోజు నుంచి తిరగని అధికారి లేరు. విద్యుత్ అధికారుల చుట్టూ తిరిగి నా భర్త ఉద్యోగం కోసం ప్రయత్నం చేసినా ఎవ్వరూ కూడా కనీసం నా పరిస్థితి వినలేదన్నరు. విద్యుత్ సంస్థ లో మహిళలకు అవకాశం లేదని తెలియ చేశారు. నాకు ఒక బాబు ఉన్నారు, మేము ఎటువంటి ఆదరణ లేకుండా ఎన్నో ఇబ్బందులు పడుతున్నా అన్నారు. జగనన్న ని కలిస్తే తప్పకుండా సహాయం చేస్తారని కొందరు సలహా ఇవ్వడం తో మార్చి ఒకవటవ తేదీన నిడదవోలు లో సిఎం ని కలువగా, జిల్లా కలెక్టర్ మాధవీలత ని కలవాలని జగనన్న చెప్పడం జరిగిందన్నారు. నా అర్జీని చూసిన కలెక్టర్ వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా కలెక్టర్ కు దుర్గా దేవి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస్ జిల్లా అధికారి లచ్చా రావు, జిల్లా రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అమలాపురం అర్బన్ డెవల్మెంట్‌కు గెజిట్ జారీ

ఈ అడా పరిధిలోకి 2011 జనాభా లెక్కల ప్రకారం 709,149 మంది వస్తారు. ముఖ్యంగా ఏడుగురు సభ్యులు ఈ అడా పర్యవేక్షణను ఛైర్మన్‌తోపాటు చూస్తారు. వైస్ ఛైర్మన్‌గా ప్రభుత్వ అధికారిని నియమిస్తారు. ఈయన సీఈవోగా వ్యవహరించగా మిగిలిన ఆరుగురు సభ్యులు కూడా ఆయాశాఖల నుంచి నియమిస్తారు. అమలాపురం రూరల్ మండలం ఈ అడా పరిధిలోకి రాకపోగా అమలాపురం మాస్టర్ ప్లాన్‌లో రూరల్ మండలం ఉండడంతో అవే నిభందనలు వీటికీ వర్తించనున్నాయి. దీనికి సంబందించిన ఉత్తర్వులను స్పెషల్ చీప్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి జారీ చేశారు. ముఖ్యంగా నాన్ అప్రూవల్ లే అవుట్స్‌కు కాలం చెల్లిందనే చెప్పవచ్చు. కోనసీమ న్యైసర్గిక స్వరూపాన్ని బట్టి గతంలో గోదావరి అర్బన్ డెవల్మెంట్‌లో కోనసీమ ప్రాంతాన్ని చేర్చారు. దానిపై అమలాపురం రియల్ ఎస్టేట్ అండర్ బిల్డర్స్ అసోసియేషన్ కోర్టును ఆశ్రయించడంతో స్టే మంజూరయ్యింది. దాంతో ప్రభుత్వం గుడా నుంచి వెనక్కు తెచ్చి అడాను తెరమీదకు తెచ్చింది. ఈ పరిధిలో ఉన్న ఏ గ్రామంలోన్కైనా అడా నిభందనలకు అనుగుణంగానే జరగాలి. గతంలో 20 అడుగులు, 30 అడుగులు, 33 అడుగులతో లే అవుట్లు వేసుకుని వ్యాపారులు అమ్మకాలు సాగించేవారు. ఈ విధానంలో తప్పనిసరిగా 40 అడుగులు ఉండి తీరాలి. 11 శాతం సామాజిక స్థలాన్ని కేటాయించాలి. అభివృద్ధి చెందిన ప్లాట్లలో 15 శాతం అడాకు తనఖా పెట్టాలి. రియల్ ఎస్టేటర్ బ్రోచర్లో పొందుపరిచిన యావత్ సదుపాయాలను కల్పించిన తరువాత అడా అధికారులు తనిఖీలు చేసి మార్టిగేస్ చేస్తారు. అదేవిధంగా బఫర్ జోన్ విషయంలో నిభందనలు మరింత కఠినతరం కానున్నాయి. ముఖ్యంగా కాలువలు, మేజర్ డ్రైన్లు, ఓఎన్జీసీ పైప్‌లైన్లు, హెచ్‌టీ లైన్లు, ప్రభుత్వ చెరువులు, ప్రయివేటు చెరువుల చెంతనే లేఅవుట్లు వేస్తే తప్పనిసరిగా భూ యజమాని ఆయా నిర్దేశించిన ప్రాంతాలనుంచి 33 అడుగులు స్థలాన్ని వదులుకుని లే అవుట్ వేసుకోవాలి. ఇలా పలు నిభందనలను ఇందులో పొందుపరుస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇబ్బందులు మరీ అధికంగా ఉంటాయి. రెవిన్యూ అధికారులు తప్పుడు ధృవీకరణను జారీచేస్తే వారిపై కూటా కఠినమైన చర్యలు ఉండే అవకాశాలున్నాయి. ఇప్పటికే అడా ఛైర్మన్‌గా కొత్తపేటమాజీ జడ్పీటీసీ గొల్లపల్లి డేవిడ్‌రాజు ను నియమించింది.

## విధ్యతో పాటు పౌష్టికాహారం

### ...మంత్రి విశ్వరూప్

పనులను పరిశీలించారు.వాటిని త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ, వైస్ చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ వొమ్మిలు అయ్యప్ప నాయుడు,పట్టణ వైసీపీ అధ్యక్షుడు సంసాని బులినాని,వైసీపీ పట్టణ మహిళాధ్యక్షురాలు కొల్లాటి దుర్గాభాయి,చెల్లుబోయిన శ్రీనివాస్,కౌన్సిలర్స్, నాయకులు దొంగ చిన్న, గోపి రమేష్, కముజు రమణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం సహించేది లేదు

అలాగే 38వ డివిజన్ శానిటరీ సెక్రటరీ తీరుపై కూడా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరుచుకోకపోతే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించినా ఉపేక్షించేదిలేదని స్పష్టం చేశారు. ప్రజలు పారిశుద్ధ్య విభాగం మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ప్రజలుకూడా సహకరించినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవివర్మ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## అక్రమ ఎర్ర గ్రావెల్ క్వారీ తవ్వకాలను ఆపేయాలి

కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ యాళ్ళ మాచరయ్య మాట్లాడుతూ కొత్త తుంగపాడు, జి. యర్రంపాలెం గ్రామాల్లో ఎర్రగ్రావెల్ మాఫియా పెట్రేగిపోతుందని వారికి అడ్డు అదుపు లేకుండా పోతుందని వారన్నారు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తి గా విఫలం చెందారన్నారు దీనిపై ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయగా ఎమ్మార్వో వెంటనే లారీ మిషన్లను చీజ్ చేస్తామని హామీ ఇస్తున్నారు కాని నెరవేరడం లేదు ఈ సమస్య పరిష్కారం కాకపోతే త్వరలో కలెక్టర్ కి కూడా తెలియపరుస్తామని ఆయన అన్నారు రైతులు మా భూముల్లో చెప్పా చేయకుండా ఎర్రగావిల్ తవ్వుతున్న వారిని ప్రశ్నించగా మాపై దౌర్జన్యకి దిగుతున్నారని మాకు రక్షణ కల్పించి మా భూమికి రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నరని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆళ్లపాటి గోవిందు, చింతలపూడి శ్రీను, వై.సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి ఉగాది నాటకోత్సవాలకు ముస్తాబైన సియార్సి ప్రాంగణం

మంగళవారం రావులపాలెం అక్షర థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్.సి అధ్యక్షుడు తాడి నాగ మోహనరెడ్డి, ఉపాధ్యక్షుడు చిన్నం తేజారెడ్డి వివరాలు వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి జాతీయ తెలుగు నాటికల పోటీ 2023 పేరుతో భారీ నగదు బహుమతులతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రావులపాలెం సి.ఆర్.సి ప్రాంగణంలోని కళావేదిక ఆడిటోరియంలో మార్చి 22,23,24 తేదీల్లో జరిగే ఈ పోటీల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ కళా పరిషత్తుల కళాకారులు ఏడు నాటికలు ప్రదర్శిస్తారన్నారు. గతంలో ఎక్కడా ప్రదర్శించని కొత్త నాటికలు ఈ పోటీల్లో ప్రేక్షకులకు పరిచయం కానున్నాయని, దీని కోసం ప్రత్యేక నిపుణుల బృందం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వివిధ పరిషత్ సభ్యులు రచించిన నాటికలను స్క్రూటినీ చేసి ఏడు నాటికలను ప్రదర్శనకు ఎంపిక చేసారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన నాటికలకు దేశంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా ప్రధమ ఉత్తమ ప్రదర్శనకు రూ.3 లక్షలు, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.2 లక్షలు, తృతీయ ఉత్తమ ప్రదర్శనకు రూ.1లక్ష నగదు బహుమతులు అందజేయనున్నామని చెప్పారు. సి.ఆర్.సి కాటన్ కళా పరిషత్ గౌరవ అధ్యక్షుడు, సినీ నటుడు తనికెళ్ల భరణి, సి.ఆర్.సి రూపశిల్పి డాక్టర్ గొలుగూరి వెంకటరెడ్డిల సూచనలతో పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. బహుమతుల కోసం పోటీపడుతున్న నాటికలు: మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో ఈనెల 22 ఉగాది రోజు బుధవారం కళలకాణాచి - తెనాలి వారి అంధస్వరం, రసఝరి- పొన్నూరు వారి కాపలా నాటికలు ప్రదర్శిస్తారు. 23వ తేదీ గురువారం రాత్రి **ఓరుగల్లు శారదా నాట్య మండలి - వరంగల్ వారి** ఫ్రీడమ్ ఫైటర్ ( నీరా ఆర్య ), కళాంజలి హైదరాబాద్ వారి రైతే రాజు, శ్రీసాయి కార్తీక్ క్రియేషన్స్ - కాకినాడ వారి ఎడారిలో వాన చినుకు నాటికలు, ఈనెల 24వ తేదీ శుక్రవారం రాత్రి యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ - విజయవాడ వారి అతడు అడవిని జయించాడు, తెలుగు కళాసమితి - విశాఖపట్నం వారి నిశ్శబ్దమా నీ ఖరీదెంత నాటికలు ప్రదర్శిస్తారు. చివరిగా సి.ఆర్.సి కళాసమితి సభ్యుల ప్రత్యేక ప్రదర్శన ఉంటుంది. మొదటి రోజు రాత్రి 8.30కి, మిగిలిన రెండు రోజులు సాయంత్రం 6.30 గంటలకు ప్రదర్శనలు ప్రారంభమవుతాయి. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డితో పాటు సినీ ప్రముఖులు ఇంద్రగంటి మోహనకృష్ణ, ఝాన్సీ, కోట శంకరరావు, కృష్ణ భగవాన్, శుభలేఖ సుధాకర్, గౌతంరాజు, పూజిత , నైనా, మేక సురేష్ బాబు తదితరులు హాజరవుతారని చెప్పారు. ఈ పోటీలు తిలకించేందుకు అందరికీ ప్రవేశం ఉచితం అని అధిక సంఖ్యలో ప్రేక్షకులు వచ్చి నాటిక ప్రదర్శనలు తిలకించాలని కోరారు. మరుగున పడుతున్న నాటక రంగానికి జీవం పోసేందుకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి 23 సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ప్రేక్షకులు అధిక సంఖ్యలో వచ్చి తిలకించడమే నాటక రంగానికి ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో సి.ఆర్.సి కళా పరిషత్ డైరెక్టర్ సూర్య, డైరెక్టర్లు మల్లిడి ఆంజనేయరెడ్డి, వెలగల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్షత్రియ పరిషత్ అధ్యక్షుడుగా
# అడ్డూరి భాస్కర్ రాజు ఏకగ్రీవం



కాకినాడ రూరల్, మార్చి 21 (ప్రభాతవార్త): కాకినాడ క్షత్రియ పరిషత్ అధ్యక్షులుగా రూరల్ మండలం తూరంగి గ్రామానికి చెందిన అడ్డూరి రామకృష్ణ భాస్కర్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్షత్రియ పరిషత్తు అభివృద్ధి కోసం సుమారు 20 సంవత్సరాలు నుండి ఎనలేని సేవలు అందించిన తూరంగి బుజ్జి ని పరిషత్ అధ్యక్షులుగా సభ్యులు అందరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో తూరంగి గ్రామ వార్డు సభ్యులుగా పని చేశారు. 1998లో కాకినాడ పార్లమెంట్ నుండి యు. వి కృష్ణంరాజు బిజెపి నుండి పోటీ చేయగా రూరల్ మండలంలో భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేశారు. కృష్ణంరాజు అభిమాన సంఘానికి అధ్యక్షులుగా పనిచేసి పలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించేవారు. ఈ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలుపుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈనెల 30 నుంచి ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి కళ్యాణోత్సవాలు

**గోడ పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి**



రావులపాలెం, మార్చి 21, (ప్రభాతవార్త) : ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్మోహినీ కేశవ స్వామి వారి దేవస్థానంలో మార్చి 30 నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు జరగనున్న వార్షిక కళ్యాణమహోత్సవాల గోడ గోడపత్రికలను మంగళవారం ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. రావులపాలెం మండలం గోపాలపురంలో ఎమ్మెల్యే స్వగృహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేసారు. అనంతరం జగన్మోహినీ కేశవ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు పైగా ఆర్థిక సహకారం అందజేసిన గుంటూరుకు చెందిన డి.సత్యనారాయణమూర్తిని దుశ్శాలువాతో సత్కరించారు.

## ఓరల్ హెల్త్ డే సందర్భంగా దంత సంరక్షణపై విద్యార్థులకు అవగాహన



అడ్డతీగల,మార్చి121, ప్రభాత వార్త: ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అడ్డతీగల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లలో అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటిండెంట్ డాక్టర్ అనూష ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ దంత సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పొగాకు వాడడం వలన వచ్చే నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ అనూష,పాఠశాల ఉపాధ్యాయులు , ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**- జడ్పిటిసి చిన దివానం**



రౌతులపూడి, మార్చి 21( ప్రభాతవార్త): ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పౌష్టికాహారమందించడమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పిటిసి గొల్ల చిన దివానం అన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో విద్యార్థులకు వారంలో మూడు రోజులు రాగిజావ పంపిణీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం లాంఛనం చేశారు. ఈ మేరకు రౌతులపూడి జడ్పీ హైస్కూల్లో జడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచ్, స్కూల్ చైర్మన్ తో కలిసి ఎంఈఓ ఎస్వీ నాయుడు ప్రారంభింపచేశారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు రాగిజావఅందించారు. ముందుగాసీఎం, విద్యా శాఖ మంత్రి వీడియో సందేశాన్ని ఆలకించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గొల్ల చిన దివానం, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, సర్పంచ్ కటారి అర్జమ్మ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాసిరెడ్డి భాస్కర బాబు, పాఠశాల చైర్మన్ జిగిరెడ్డి మాతాజీ, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను, రౌతులపూడిగ్రామ సచివాలయ2 కన్వీనర్ అల్లు సత్యనారాయణ, హెచ్ఎం గాడి కొండబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి 133 జాతర తీర్థ మహోత్సవం

అనపర్తి మార్చి 21 ప్రభాతవార్త : కొప్పవరం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 133 జాతర తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి . ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) , పడాల సాయిరామారెడ్డి , కొప్పవరం గ్రామ సర్పంచ్ కర్రి బుల్లిమోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ మల్లిడి వీర్రాఘవరెడ్డి , మాజీ సర్పంచ్ తాడి సూరారెడ్డి , కాకినాడ లెక్కల పెట్రోల్ బంక్ అధినేత కర్రి సత్యనారాయణరెడ్డి (చినబాబు) , కర్రి సూర్యఆంజనేయరెడ్డి , సత్తి శ్రీనివాస్ రెడ్డి , సత్తి దుర్గారెడ్డి అనపర్తి మండల సోషల్ మీడియా కన్వీనర్ గొలుగూరి దుర్గారెడ్డి, కమిటీ సభ్యులు తాడి శ్రీనివాస్ రెడ్డి , మల్లిడి శ్రీనివాస్ రెడ్డి , కర్రి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిఘా వ్యవస్థను నిర్వీర్యం చేసి అక్రమాలకు
# పాల్పడుతున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

**మాజీ ఎంఎల్యే వనమాడి కొండబాబు**



కాకినాడ సిటీ,మార్చి 21,(ప్రభాతవార్త) : నిఘా వ్యవస్థను నిర్వీర్యం చేసి అసాంఘిక, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పాల్పడుతున్నాడని, స్మార్ట్ సిటీ కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ మూతపడడానికి కారణం ఎమ్మెల్యే అని, రౌడీలు, గుండాల, దోపిడీల నగరంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మార్చేసాడని సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. మంగళవారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్ను ఆయన సందర్శించి నిలిచి పోయిన సీసీ కెమెరాల నిర్వహణ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 98 కోట్ల రూపాయలతో ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల వ్యవస్థ ప్రస్తుత ఎమ్మెల్యే ద్వారంపూడి నిర్వీర్యం చేసి రౌడీలు, గూండాలతో బాటుగా దొంగలను ప్రోత్సహించి తన చీకటి సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారని, గతంలో నగరంలో ఏ మూలన నేరాలు జరిగినా దొంగలను సిసి కెమెరా ఫుటేజ్ సహకారంతో ఆ కేసులను ఛేదించి ప్రజలకు మేలు జరిగేదని, ప్రస్తుతం నగరంలో ఆ పరిస్థితి లేదన్నారు. నేరాలు, రౌడీయిజం, గూండా గిరి చేసే వాళ్ళు ఎమ్మెల్యే ద్వారంపూడి మనుషులే కావడం విశేషమన్నారు. కేవలం 6 కోట్ల రూపాయల నిధులు స్టేర్ లైట్ కంపెనీకి చెల్లించకుండా ఎమ్మెల్యే ఆదేశించిండంతో నగర పాలక సంస్థ నిధులు చెల్లించకపోవడంతో వల్ల నిఘా వ్యవస్థ నిర్వహణ నిర్వీర్యం అయిందని, దీని కారణంగా కాకినాడ నగరంలో దోపిడీలు, చైన్ స్నాచింగ్, ట్రాఫిక్ సమస్యలు అధికమయ్యాయని, తన అక్రమ వ్యాపారాలు వెలుగులోకి వస్తాయనే కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ ను వినియోగములోకి తీసుకురాకు%శీ%డా నిధులు సాకు చూపుతున్నాడని, కార్పొరేషన్ నిధులను ఇష్టారాజ్యంగా దోచుకుతింటున్న ఎమ్మెల్యేకు కమ్యూనికేషన్ సెంటర్ కు నిధులు కొరత వచ్చిందా అని ప్రశ్నించారు. నగరంలో రౌడీలను, గూండాలను ఎమ్మెల్యే తన స్వార్ధ ప్రయోజనాల కోసం పెంచి పోషిస్తున్నాడని దీని కారణంగా ప్రశాంత వాతావరణ కలిగిన కాకినాడ నగరంలో దొంగతనాలు, లూటీలు, చైన్ స్నాచింగ్లు, గంజాయి, మాదకద్రవ్యాలు, అధికమయ్యాయని, కాకినాడ నగరపాలక సంస్థ స్పెషలాఫీసర్ జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి కాకినాడ స్మార్ట్ సిటీ కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ ను వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ కార్పొరేటర్లు పలివెల రవి అనంత కుమార్, తుమ్మల సునీత రమేష్, ఒమ్మి బాల కామేశ్వరరావు, అంబటి చిన్న, బంగారు సూర్యావతీ సత్యనారాయణ, గుజ్జు దుర్గ బాబు, గదుల సాయిబాబా, కొల్లాభక్తుల అప్పారావు, ఎంఏ ఖాన్, ఎం.డి అన్సర్, ఎస్కే రహీమ్, ఎవిడి మెంటారావు, గాది శివరామకృష్ణ, చింతలపూడి రవి, బొచ్చా దాసు, జొన్నాడ వెంకటరమణ, మూగు రాజు, చీకట్ల బుజ్జి, పెదపూడి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన శివాలయం ప్రారంభానికి భారీ ఏర్పాట్లు

**ఈ నెల 23 నుండి 27 వరకు మహాక్రతువు**



రాజమహేంద్రవరం , మార్చి21(ప్రభాతవార్త): తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం మాధవరాయుడు పాలెం గ్రామంలో దాతల సహకారంతో నిర్మించిన నూతన శివాలయం ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆగ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి తెలిపారు.పశ్చిమగోదావరి జిల్లా శ్రీ బాలాత్రిపురసుందరి పీఠం నిర్వాహకులు, ప్రముఖ వాస్తు సిద్ధాంతి గరిమెళ్ళ వెంకట రమణ శాస్త్రి ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 27 వ తేదీవరకు మహాక్రతువు జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. 23 న పాత రామాలయం నుండి మహిళలు,భక్తులు ఊరేగింపుగా బయలుదేరి యాగశాల ప్రవేశం,కలశ స్థాపనతో మొదలు ప్రతిష్ఠామూర్తులకు కాశీ గంగతో జలాధివాసం ,గణపతి ,శివ, విష్ణు, అంబి ,సూర్య ,సుబ్రహ్మణ్యేశ్వర పంచాయతన దేవతాహోమాలు, బలిహరణ ,లక్ష్మీ గణపతి యంత్ర పూజ 24న యంత్రములకు క్షీరాధివాసం ,దుర్గా సోలిని యంత్ర పూజ 25న గ్రామ దేవతలకు సారెమణులచే కుంబాన్న నివేదన సేవ, 26న సర్వ దేవత హోమాలు ,27న శ్రీ చంద్రమౌళీశ్వర, భువనేశ్వరి, అంబి, విశాలాక్షి ,అన్నపూర్ణ ,మహా గణపతి, లక్ష్మీనారాయణ, నవగ్రహ సుబ్రమణ్యేశ్వర, నందీశ్వర, చండీశ్వర ధ్వజస్తంభములకు ఏకకాల స్థాపన, విగ్రహ ప్రతిష్ఠ జరుగుతాయి. మధ్యాహ్నం అన్నసమారాధన ఆదే రోజు సాయంత్రం శివపార్వతుల దివ్య శాంతి కల్యాణం నిర్వహిస్తారు .నృత్యగీత మంగళ వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు అంగరంగా వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ చంటి వెల్లడించారు.


## సీఎం రిలీఫ్ చెక్కు అందజేత



ముమ్మిడివరం మార్చి 21 ప్రభాతవార్త : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన 13వ వార్డు కౌన్సిలర్ కోటం సంపద రావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన ఐదు లక్షల చెక్కును ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ మంగళవారం కుటుంబ సభ్యులకి అందజేశారు 13వ వార్డు కౌన్సిలర్ కోటం జయలక్ష్మి భర్త సంపద రావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు వారి కుటుంబానికి సీఎం రిలీఫ్ నుండి విడుదలైన ఐదు లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ చిట్టి రాజు కోలా బాబ్జి వేటుకూరి బోసురాజు రెడ్డి శివన్నారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగాలకు
# దరఖాస్తు చేసుకోండి

**సిడిపిఓ పద్మావతి**



శంఖవరం మార్చి 21 ప్రభాతవార్త : శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు అర్హులైన వివాహిత మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు మండల కేంద్రమైన శంఖవరంలో గల ప్రాజెక్టు కార్యాలయం నుండి మంగళవారం పత్రికా ప్రకటన విడుదలచేశారు ఆమె తెలిపిన వివరాల ప్రకారం శంఖవరం ప్రాజెక్టు పరిధిలో శంఖవరం మండలం కత్తిపూడిలో అంగన్వాడీ కేంద్రం 1లో సహాయకులు పోస్టుకు ఓసి ఎక్స్ సర్వీస్ మెన్ కేటగిరి వి వెంకటాపురం కేంద్రంలో సహాయకులు పోస్టుకు ఓసి క్యాటగిరి ప్రతిపాడు మండలం యూకో పేట కేంద్రంలో సహాయకులు పోస్టుకు ఓసి కేటగిరి బాపన్న దొర అంగన్వాడి కేంద్రంలో సహాయకులు పోస్టుకు బీసీ డి కేటగిరి రౌతులపూడి మండలం ఎం చమవరం కేంద్రంలో సహాయకులు పోస్టుకు బీసీఇ కేటగిరి అల్లూరు గిన్నెల హారం కేంద్రంలో మినీ కార్యకర్త పోస్టుకు ఎస్సీ రిజర్వుడు ఏలేశ్వరం మండలం లోని ఏదో నెంబర్ కేంద్రంలో సహాయకులు పోస్టుకు బిసి బి కేటగిరీ ఏలేశ్వరం 13 నెంబరు అంగన్వాడీ కేంద్రంలో సహాయకులు పోస్టుకు ఓసి రిజర్వు పోస్టులు పోస్టు ఖాళీగా ఉన్నాయని తెలిపారు అభ్యర్థులు స్థానిక వివాహిత మహిళా అయి ఉండాలని పదో తరగతి ఉత్తీర్ణత 2022 జూలై ఒకటో తేదీ నాటికి 21 నుండి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని సెలక్షన్ కమిటీ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు దరఖాస్తుతో సమర్పించే అర్హత పత్రాల జిరాక్సులు గెజిటెడ్ అధికారి చే ధ్రువీకరించబడి ఉండాలని దరఖాస్తులు నేటినుండి కార్యాలయంలో అందించడం జరుగుతుందని ఈ నెల 31 వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు ఖాళీలు వివరాలు ఆయా గ్రామ కార్యదర్శులు గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని కోరడం జరిగిందని ఇతర వివరాలకు కార్యాలయం పనివేళల్లో కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణశ్రీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఉమా ఎడ్యుకేషన్ టెక్నికల్ సొసైటీలో వరల్డ్ డౌన్ సిండ్రోమ్ డే

యానం మార్చి 21,ప్రభాతవార్త: యానం నియోజకవర్గం యానం ఉమా ఎడ్యుకేషన్%ఉ% టెక్నికల్ సొసైటీలో వరల్డ్ డౌన్ సిండ్రోమ్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. యానం ఫెర్రీ రోడ్ లో ఉన్న ఉమా ఎడ్యుకేషన్ ,టెక్నికల్ సొసైటీలో పిల్లలు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ఉపాధ్యాయులు సుశీల ,లావణ్య, మహేశ్వరి ,వీరవేణీలు మాట్లాడుతూ వరల్డ్ డౌన్ సిండ్రోమ్ పిల్లలు యొక్క లక్షణాలను వివరిస్తూ జన్యు లోపం వలన ఇలాంటి పిల్లలు జన్మిస్తారని ఇలాంటి పిల్లలందరికీ ముఖ రూపం ఒకేలా కలిగివుండటం ,చెవులు ,ముక్కు పెద్దదిగా ఉండటం ,అరచేతులలో ఒక రేఖ కలిగిఉండటం, వంటివి వీరి లక్షణాలు వీరికి డాన్స్ పట్ల,మ్యూజిక్ పట్ల ఆసక్తి కలిగివుంటాయని వీరిని సమాజంలో భాగస్వామ్యం చేయాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కో.ఆర్డినటర్ కె.శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు..



అంబాజీపేట, మార్చి 21, ప్రభాతవార్త : ఈనెల 27న జరిగే గ్లోబల్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ పుట్టినరోజును పురస్కరించుకొని 21 నుండి 27 వరకు జన్మదిన వారోత్సవాలుగా జరుపుకోవాలని నిర్ణయించామని రామ్ చరణ్ యువశక్తి కోనసీమ ఇంఛార్జి మంచాల నోకేష్ తెలిపారు. మొదటి రోజు కార్యక్రమంలో బాగా లోకేష్ ఆధ్వర్యంలో స్థానిక పశువులు మార్కెట్ ఆవరణలో ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయి కృష్ణ, పత్తి దత్తుడు,అంబాజీపేట మండల రామ్ చరణ్ ఫాన్స్ అసోసియేషన్ బోనగిరి భూషణ్ నాయుడు, తోట బాబీ, యర్రంశెట్టి నాగేంద్ర, కొప్పినీడి సాయి సూర్య, కొండవీటి రాము, మేడిది నాగు, రంకిరెడ్డి శీను, యర్రంశెట్టి జగదీష్, కేసరి నాయుడు పాల్గొన్నారు.

## సహకార సంఘ మాజీ అధ్యక్షుడు నారాయణమూర్తి మృతి



అంబాజీపేట, మార్చి 21, ప్రభాతవార్త : చిరతపూడి సొసైటీ మాజీ అధ్యక్షులు లూటుకుర్తి నారాయణమూర్తి (82) సోమవారం మృతి చెందారు.సొసైటీ అధ్యక్షుడిగా 1966 నుండి 84 వరకు 18 సంవత్సరాలు,1991 నుండి 94 వరకు మూడు సంవత్సరాలు, మొత్తం 21 సంవత్సరాలు ఏకగ్రీవంగా పదవీ బాధ్యతలు నిర్వహించారన్నారు.సొసైటీ అభివృద్ధితో పాటు, రైతులకు వెన్నుదన్నుగా నిలిచే వారని స్థానికులు, బంధువులు తెలిపారు. మృతునికి ఐదుగురు కుమార్తెలు, ఇరువురు కుమారులు ఉన్నారు. నారాయణమూర్తి మృతి పట్ల సర్పంచ్ కోట బేబీరాణి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు మట్టపర్తి ఏడుకొండలు, మాజీ అధ్యక్షుడు కడలి సత్యనారాయణ, గ్రామస్తులు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు ఐరన్, కాల్షియం ఉన్న ఆహారం

**విద్యార్థులకు రాగి జావ అందించిన జడ్పీటీసీ, ఎంపీపీ**



గోకవరం, మార్చి 21 ప్రభాత వార్త : విద్యార్థులకు ఐరన్, కాల్షియం ఉన్న మంచి ఆహారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ అన్నారు. బాల బాలికలకు సీఎం జగన్మోహన్ రెడ్డి గోరుముద్ద పథకంలో మూడు రోజులుగా రాగి జావ అందించాలని భాగంగా మంగళవారం జిల్లా ఉన్నత పాఠశాల పిల్లలకు జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబులు రాగిజావ అందించి ప్రారంభించారు. మంగళవారం జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు పాఠశాలల్లోని విద్యార్థులకు గ్రామంలోని జగనన్న గోరుముద్ద లో మరో పోషకాహారం లో భాగంగా ఉదయం పూట రాగి జావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ మాట్లాడుతూ ఐరన్, కాల్షియం వంటి పోషకాలు అందించి విద్యార్థుల్లో రక్తహీనత పోషకాల లోపాన్ని నివారించేందుకు వారానికి మూడు రోజులు(మంగళ, గురు, శని) బెల్లం తో కూడిన రాగిజావను విద్యార్థులకు అందిస్తారు అన్నారు. విద్యార్థులకు బలమైన ఆహారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ డైరెక్టర్ గా బొంకు దొరబాబు నియామకం

అడ్డతీగల,మార్చి21, ప్రభాత వార్త : నూతన కౌన్సిల్ ఎన్నికలు రాష్ట్ర కోశాధికారి గోపి మూర్తి ,జిల్లా ప్రధాన కార్యదర్శి విల్సన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఎన్నికల్లో అడ్డతీగల మండల యుటిఎఫ్ శాఖ నుండి జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ గా బొంకు దొరబాబు, జిల్లా మహిళా సబ్ కమిటీ మెంబర్ గా కమలరత్నం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇరువురికి అడ్డతీగల మండల యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు నాగప్రసాద్ ,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎస్ డైరెక్టర్ జిల్లా కౌన్సిలర్ శేషారావు, ప్రధాన కార్యదర్శి లోతా మధు రెడ్డి, కోశాధికారి కె.వి.రావులు, పప్పుల రాంబాబు ,చింతాజి నాగేశ్వరరావు అన్నం చిన్నారెడ్డి కుంజం శ్రీనివాస్, మండల ఉపాధ్యాయులందరూ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## నగదు రహిత వైద్యం రోగులకు అందాలి

### - కలెక్టర్ హిమాన్షు శుక్లా




**అమలాపురం కలెక్టరేట్, మార్చి 21, ప్రభాతవార్త :** ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకం పటిష్టంగా అమలు పరచాలని దీనిలో భాగంగా నగదు రహిత వైద్యం రోగులకు అందించాలని, లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హిమాన్షు శుక్లా హెచ్చరించారు. మంగళవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ డిసిప్లినరీ కమిటీ మీటింగ్ లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 67 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులుగా ఆమోదం పొంది ఉన్నాయని, ఈ ఆసుపత్రులలో 48 మంది ఆరోగ్య మిత్రలు పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రతీ నెల డా. వై.ఎస్.ఆర్. డిస్ట్రిక్ డిసిప్లినరీ కమిటీ సభ్యులతో మీటింగ్ నిర్వహించాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి డా. ఎమ్. దుర్గారావు దొర, డిసిహెచ్ డా. ఎన్. పి. పద్మశ్రీ రాణి, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. పి. రాధాకృష్ణ, జిల్లా ఆరోగ్య శ్రీ మేనేజర్ . నవీన్, ఆరోగ్యశ్రీ టీం లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కొండాలమ్మ జాతర మహోత్సవాలు

**ముమ్మిడివరం మార్చి 21 ప్రభాతవార్త :** ముమ్మిడివరంలోని కొండాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రతి సంవత్సరం ఉగాది రోజున ప్రారంభించి వారం రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి ఈ నెల 28న అమ్మవారిని గరగ నృత్యాలు మేళ తాళాలు భాజా భజంత్రీలు బాణాసంచా కాల్పులతో ఊరేగింపు నిర్వహిస్తారు జాతర మహోత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద చలువ పందిళ్ళు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు 31వ తేదీన అమ్మవారి అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ పెట్టా శివప్రసాద్ తెలిపారు.

## విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి



**ముమ్మిడివరం 21 ప్రభాతవార్త :** కేబుల్ వైర్ ను విద్యుత్ స్తంభానికి కడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగిలి ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు ముమ్మిడివరం నగర పంచాయతీ పేయ్యలవారి పేటలో మంగళవారం ఈ ప్రమాదం జరిగింది పేయ్యల వారి పేటకు చెందిన సవరపు గోపికృష్ణ 45 కేబుల్ వైరు విద్యుత్ స్తంభానికి కడుతుండగా 11 కెవి విద్యుత్ తీగ తగిలి తీవ్రంగా గాయపడి అక్కడక్కడ మృతి చెందాడు గోపికృష్ణకు భార్య వెంకటరమణ ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు గోపికృష్ణ దింపు కార్మికుడిగా పనిచేస్తూ ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటారు.

## ఆల్ ఇండియా నీట్ ఎంట్రన్స్ లో విద్యార్థికి రాంక్

**ముమ్మిడివరం మార్చి 21 ప్రభాతవార్త :** ఆల్ ఇండియా నీట్ ఎంట్రన్స్ లో ముమ్మిడివరం చెందిన వేచ్చ మేఘన సత్య ప్రణతి 1471 వ ర్యాంకును సాధించింది ముమ్మిడివరం చెందిన వ్యాపారవేత్త నాగేశ్వరరావు రుక్మిణి కాంతి దంపతుల కుమార్తె మేఘన సత్య ప్రణతి ర్యాంకు సాధించడంతో కుటుంబ సభ్యులు స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రణతి మాట్లాడుతూ చిన్ననాటి నుండి తన తల్లిదండ్రులు డాక్టర్ అవ్వాలని కోరిక నెరవేరపోతుందన్నారు నిరుపేదలకు వైద్య సేవలు అందించాలని తమ కుటుంబం కోరిక అన్నారు తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో కానీ ర్యాంకు సాధించాలన్నారు నాగేశ్వరరావు మాట్లాడుతూ తన ఇద్దరి కుమార్తెల్లో ఒకరిని ఇంజనీరు మరొకరిని డాక్టర్ చేయాలని తన కోరిక నెరవేరబోతుందన్నారు ర్యాంకు సాధించిన ప్రణతి ని పలువురు అభినందించార.

## జిల్లాస్థాయి కబడ్డీలో వాకతిప్ప కబడ్డీ క్లబ్ ప్రతిభ



**పెద్దాపురం, మార్చి 21, ప్రభాతవార్త :** ఈనెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పెద్దాపురం మండలం దివిలి జిల్లా పరిషత్ పాఠశాలలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ ఎం జిలాని స్మారక కబడ్డీ పోటీలలో వాకతిప్ప చైతన్య కబడ్డీ క్లబ్ తృతీయ స్థానం సాధించిందని వాకతిప్ప జిల్లా పరిషత్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కనపర్తి నూకరాజు మంగళవారం తెలిపారు. రూ. 8వేలు నగదు బహుమతి సాధించింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్, వాకతిప్ప సర్పంచి పాలాని దొరబాబు తదితరులు కబడ్డీ క్లబ్ జట్టును అభినందించారు.

## విద్యార్థులకు బలం కోసం రాగిజావ పంపిణి

**యు.కొత్తపల్లి, మార్చి 21 (ప్రభాతవార్త) :** ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని నిజం చేస్తూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాఠశాలలలోని విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారంతో పాటు పోషకాలు కలిగిన రాగిజావని కూడా అందివ్వడం హర్షనీయమని జడ్పీటిసి గుబ్బల తులసి కుమార్ అన్నారు. మండలంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూలపేటలో నిర్వహించిన రాగిజావ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమములో సర్పంచ్ కంబాల మౌనిక, ఎంపీడీవో భాస్కరరావు, ఎంపీటీసీలు అడ్డా పాప, గోగు లోవకుమారి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వాకతిప్ప జిల్లా పరిషత్ పాఠశాల లో రాగి జావా పంపిణీ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, సర్పంచి పాలాని దొరబాబు, ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు

### - మాజీమంత్రి గొల్లపల్లి



**మల్కిపురం మార్చి 21 ప్రభాత వార్త :** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. టిడిపి దళిత శాసన సభ్యులు డోల వీరంజనేయస్వామి పై దాడి చేసినందుకు నిరసనగా మల్కిపురం చొప్పల వారి గ్రూపు నందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పూలదండలు వేసి నిరసన తెలియజేసినారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ అసెంబ్లీ చరిత్రలో ఇది చీకటి రోజు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న నిరసన ను ప్రక్క దారి పట్టించటానికి దళిత శాసన సభ్యుడి పై దాడి చేశారని, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఇచ్చిన జి ఓ నంబర్ ఒకటికి రద్దు చెయ్యాలని న్యాయబద్ధంగా నిరసన తెలియజేస్తున్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల పై వైస్సార్సీపీ శాసన సభ్యులు దాడి చెయ్యడం ఆ దాడిలో దళిత శాసన సభ్యుడు డోల వీరాంజనేయస్వామి పై అతి దారుణంగా దాడి చేసి గాయపరచడం జరిగిందని, తిరిగి దళిత శాసన సభ్యుడు వీరంజనేయస్వామి పై తుళ్లూరు పోలీసు స్టేషన్ లో కేసు పెట్టడాన్ని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు తీవ్రంగా ఖండించారు. వైస్సార్సీపీ దౌర్జన్యాలకు కాలం చెల్లె రోజు దగ్గరలోనే ఉందని మాజీమంత్రి గొల్లపల్లి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్, అడబాల సాయిబాబు, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, జంపన సత్యనారాయణ, సర్పంచ్ ముప్పర్తి అలివేలు గంగా త్రివేణి, మోకా పార్వతి, పిండి సత్యనారాయణ, చాగంటి స్వామి, పోతురాజు కృష్ణ, బళ్ల లక్ష్మణ్, అల్లూరి శరతరాజు, తాడి రాము, గుత్తుల ఉమ, ముదునూరి శ్రీనివాసరాజు, రుద్రరాజు బంగార్రాజు, చెల్లింగి జగన్, అనిశెట్టి సత్యనారాయణ, చెల్లుబోయిన నర్సింహామూర్తి, కడలి వెంకటరత్నం, చిటికెల వెంకన్న, అడబాల శేషారావు, అడబాల నాని, ఒగ్గు నాని, ఓగూరి సూరిబాబు, కొల్లబత్తుల గోపాలకృష్ణ, వాతాడి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాణాలను నిలబెట్టే రక్తదానం చేసే ప్రతిఒక్కరూ

# సూపర్ హీరోలు : హరీష్ మాధూర్



**అయినవిల్లి, మార్చి 21 ( ప్రభాత వార్త ) :** ప్రాణాలను నిలబెట్టే రక్తదానం చేసే ప్రతిఒక్కరూ సూపర్ హీరోలు అని అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ టిడిపి ఇంఛార్జ్ , పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హరీష్ మాధుర్ అన్నారు.హరీష్ మాధర్ జన్మదిన వేడుకలను ఒక్కరోజు ముందుగానే అయినవిల్లి మండలం అయినవిల్లి లంక టిడిపి కార్యాలయంలో ఆపార్టీ అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ మాధూర్ మాట్లాడుతూ రక్తం కొరత వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి వారందరికీ రక్తదాతలు ఇచ్చే రక్తం సంజీవని అని పేర్కొన్నారు. అత్యవసర స్థితిలో ఉన్న రోగికి రక్తం అవసరం ఉంటుందని, రోడ్డు ప్రమాద ఘటనల్లో గాయపడి సకాలంలో రక్తం అందక చనిపోయినవారు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉంటుందని తెలిపారు. 50 మంది యువత రక్తదానం చేశారు. అంతకుముందు హరీష్ మాధుర్ చే బర్త్ డే కేక్ కట్ చేయించి పూలమాలాంకరణ చేసి దుస్సాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు,కళ్ళేపల్లి సుబ్బరాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు,వర్రే శ్రీను,సయ్యపరాజు సత్తిబాబు రాజు,మద్దాల రాజా,సలాది పుల్లయ్యానాయుడు,మట్టపర్తి రాజేశ్వరరావు,సలాది బాబురావు,కుడుపూడి బుజ్జి,వస్కా శ్యామ్,దంగేట వెంకట రమణ,,మేడిశెట్టి అంజిబాబు,బడుగు భాస్కర జోగేష్,మోర్త సత్తిబాబు,కాకర శ్రీనివాస్,కుమ్మరి మాధవీలలిత రమణ, నక్కా సోమశేఖర్, మద్దా శ్రీనివాస్,పొల్నాటి వెంకట్,గంటి బాలయోగి,బొంతు జస్టిబాబు,బొంతు రవికుమార్,కొరుమళ్ల అరుణ్ కుమార్,మిండగుదిటి విష్ణు,గాలిద్దేవర రాము,గెద్దం రమేష్,పినమాల ప్రసాద్,పిల్లి శ్రీను,మత్సా శ్రీనివాస్,రేలంగి మురళీ,చెరుకూరి సంతోష్,యడ్లపల్లి తుక్కియ్య,నక్కా దుర్గాప్రసాద్, కోడూరి రాము,విళ్ల వెంకట సుబ్బారావు,దాకారపు రవితేజ,పోతాబత్తు వర్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత



**అమలాపురం రూరల్, మార్చి 21, (ప్రభాతవార్త):** విద్యార్థుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పాలగుమ్మి ఎంపీటీసీ పాలగుమ్మి విజయ వాసు పేర్కొన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీటీసీ విజయ వాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతో సీఎం జగన్ నాడునేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంతో మెలగాలన్న ఉద్దేశ్యంతో గోరుముద్ద పథకాన్ని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి రాగి జావను విద్యార్థులకు అందించేందుకు శ్రీకారం చుట్టడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ కుడుపూడి యోగీశ్వరి, వైస్ చైర్మన్ ఎం ఏడుకొండలు, ఎక్స్ అఫీసియో సభ్యులు ముదునూరి చంటి రాజు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బండారులంక హైస్కూల్లో రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు ప్రారంభించారు. పేరూరు హైస్కూల్లో ఆ గ్రామ సర్పంచ్ దాసరి అరుణాడేవిడ్ ప్రారంభించారు. వన్నె చింతలపూడి హైస్కూల్లో మండల కో ఆప్షన్ సభ్యులు మొసలి స్పర్జన్ రాజు, ఎంపీటీసీ రామకృష్ణలు ప్రారంభించారు.

## విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం ముఖ్యం - మంత్రి విశ్వరూప్

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 21, ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం ముఖ్యమని అందుకే వారికి అందిస్తున్న గోరుముద్దలో క్రొత్తగా రాగి జావ అందించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్న గోరుముద్ద లో చేరిన మరో పౌష్టిక ఆహారం రాగి జావ పంపిణీ కార్యక్రమంలో వీడియో కాన్ఫిరెన్సు లో కలెక్టర్ హిమాన్షు శుక్లా తో పాటు మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించడం తో పాటు మంచి ఆరోగ్యకరమైన భోజనం అందించాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని మంత్రి విశ్వరూప్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు రాగి జావను అందించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

## విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు: ప్రభుత్వ విప్ చిర్ల



**కొత్తపేట టౌన్ మార్చి 21, ప్రభాత వార్త :** విద్యావ్యవస్థలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వారంలో మూడు రోజులు జగనన్న గోరుముద్ద మెనూలో రాగిజావ అందించడం జరుగుతుంది అని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట బాలికొన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో రాగిజావ కార్యక్రమాన్ని చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన బడి నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు సమూలంగా మార్చివేశారని, గడిచిన 3 సంవత్సరాలలో అమ్మఒడి పథకం ద్వారా పిల్లల చదువులకు వారి తల్లులకు ఆర్థిక సహాయంగా కొత్తపేట నియోజకవర్గంలో 80781 మంది లబ్ధిదారులకు 121 కోట్ల 17 లక్షల 15 వేల రూపాయలు అందించారని, జగనన్న విద్యా కానుక పథకం ద్వారా నియోజకవర్గంలో 67,282 విద్యార్థులకు బ్యాగులు, బెల్టులు, సాక్సులు, యూనిఫార్మ్ లు, బూట్లు తదితరాలు అందించారన్నారు. నియోజకవర్గంలో 2868 మంది విద్యార్థులకు టాబ్లు అందించారని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ విద్య అందుబాటులోకి రావాలని మారుతున్న ప్రపంచంతో సర్కారు బడుల విద్యార్థులు పోటీపడాలని ఇంగ్లీష్ మధ్యమాన్ని అమలు చేసారని, ప్రజలకు అందుతున్న ఈ సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేని తెలుగుదేశం మరియు ఇతర పార్టీల నాయకులు ఇష్టం వచ్చినట్టు తప్పుడు ఆరోపణలు, తప్పుడు రాజకీయాలు, నిత్యం నిందలతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులకు రాగిజావ అందచేశారు.

### కల్వర్టులప్రతిపాదనలకు

## హౌసింగ్ స్థలాలు పరిశీలన



**రౌతులపూడి, మార్చి 21 ( ప్రభాతవార్త):** నవరత్నాల పథకాల్లో జగనన్న ఇండ్లు పథకానికి లబ్ధిదారులకు ప్రభుత్వ ఇంటి స్థలాలను పంపిణీ చేసింది. పేజ్ టు మండలంలో ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి లే అవుట్ లలో లారీలు, ట్రాక్టర్లు తిరగడానికి అవసరమైనస్లాబ్, పైపు కల్వర్టులు నిర్మాణాలు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపమని వీడియో కాన్ఫరెన్స్ లో జేసీ ఇలాకీయా ఆదేశించారని ఎండిఓ ఎం గోవిందు తెలిపారు. ఈ మేరకు మండలంలో హౌసింగ్ స్థలాలను హౌసింగ్ ఏఈ అత్తిలి ప్రసాద్, సిబ్బందితో కలిసి పరిశీలించామన్నారు. ఏ మల్లవరం, బలరామపురం లో స్లాబ్ కల్వర్టులు, గుమ్మరేగుల, రౌతులపూడి, ఎస్ అగ్రహారంలో రెండు చోట్ల, బీబీ పట్నంలో పంట కాలువకు కొండ నుండి వచ్చే వాగు కాలువకు పైపు కల్వర్టులు అవసరమని గుర్తించి అంచనాలు వేసి ప్రతిపాదనలు జెసికు నివేదించమన్నారు. ఈ పరిశీలనలో సర్పంచులు సర్నం శ్రీనివాస్, వడల్లా సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ పై అవగాహన సదస్సు



**రాజానగరం మార్చి 21 ( ప్రభాత వార్త) :** గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం ముందస్తు వేడుకలు నిర్వహించారు జడ్.పి.పి.హై స్కూల్ రాజానగరంలో నీటి సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ షేక్ మీరా మాట్లాడుతూ నీటి సంరక్షణ మనందరి బాధ్యతని ప్రభుత్వాలు జల శక్తి అభ్యాన్, జల జయవాన్ జవాన్ అభియాన్ వంటి కార్యక్రమంలో ప్రజలను చైతన్య పరుస్తున్నాయి అని జలజీవన్ మిషన్ ద్వారా 2024 నాటికి ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు యు ఎన్ ఒ సంస్థ 1992 సంవత్సరం నుండి నీటి సంరక్షణ కొరకు కృషి చేస్తుందని ఈ సంవత్సరం నీరు మరియు పారిశుధ్యం సంక్షోభాన్ని వ్యక్తిగతశ్రద్ధలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు నీటి పొదుపు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు,డి.సీతారామకృష్ణ, సి.శ్రీనివాస్,కె.పార్వతి దేవి,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మనువాద దాడులు అరికట్టాలంటూ ఆందోళన




**అమలాపురం, మార్చి21,ప్రభాతవార్త :** దళితులపై మనువాద మతోన్మాద బిజెపి దాడులను అరికట్టాలని,రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గడియార స్తంభం సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది.కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరశనలో తమ డిమాండ్ లపై నినాదాలు చేస్తూ,ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పచ్చి మాల వసంత కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపైన రాజ్యాంగం పైన దాడి మొదలైందని ఆరోపించారు. మతోన్మాద బిజెపి విధానాలను ప్రజాస్వామ్య వాదులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై వుందని, మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శెట్టి బత్తుల తులసీరామ్,అయితా బత్తుల ఈశ్వర్,వాకపల్లి హరీష్ కుమార్ మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాము బాలయ్య,నాయకులు నిమ్మకాయల వెంకటేష్, ఉండ్రాజవరపు ప్రసాద్, మూర్తి. కే శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### బలభద్రపురంలో నూతన

## ఆలయంకు అంకురార్పణ



**బిక్కవోలు ప్రభాత వార్త మార్చి 21.** తూర్పు గోదావరి బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గౌతమీ నది తీరం లో నవగ్రహ అధిపతి శనీశ్వరుని ఆలయం నిర్మించాలని తలపెట్టారు. ప్రస్తుత ధవిలేశ్వరం కాలువ రాక ముందు బలభద్రపురం ను ఆనుకొని నది వుండేదని దాని తీరం లో ఋశీశ్వరులు తపస్సు చేసుకొని అక్కడి తీరప్రాంతం లో స్నానాదులు, జపాలు చేసుకొని తరువాత వేరే ప్రాంతాలకు వెళ్లే వారని, తరువాత కాలం లో కాలువలు ఏర్పడ్డాక ఆ ప్రదేశం లో ఒక రేవు నిర్మాణం కూడా చేసారు. ఇప్పటికి ఋశీశ్వరులు రేవు గా ఆ రేవు ను పిలుస్తుంటారు. ఇటీవల ఒక ప్రముఖ సిద్ధాంతి గ్రామంలోకి వచ్చినప్పుడు అక్కడ ఆగి కొంతమంది గ్రామస్తులతో మాట్లాడినప్పుడు ఈ ప్రాంతం లో నవగ్రహ నిర్మాణం చేపట్టి శనీస్వరు డిని సేవిస్తే గ్రామం సుఖం సంతోషం అభివృద్ధి లో ఉంటుందని చెప్పడం తో కొంత మంది యువకులు సమావేశం అయ్యి ఆలయం నిర్మించాలని తలపెట్టారు. ప్రముఖ సిద్ధాంతుల తో సంప్రదించి ముహూర్తం నిర్ణయిస్తామని తెలిపారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps